ఆదివారం
గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 166 పేజీలు : 10+4 వెల : 8.00

దేశంలోని 50 శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్‌కేసులు
5లో

ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై దాడి

గుజరాత్ హైకోర్టు తీర్పుపై

## 'సుప్రీం'కు రాహుల్

పరువునష్టం కేసుపై రివ్యూ పిటిషన్



**న్యూఢిల్లీ, జులై 15:** క్రిమినల్‌పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడిన ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు పడిన జైలుశిక్ష తీర్పుపై స్టే ఉత్తర్వులు జారీచేసేందుకు గుజరాత్ హైకోర్టు తిరస్కరించడంతో రాహుల్ ఇపుడు సుప్రీం తలుపులు తట్టారు. అలాగే ఈ పిటిషన్‌ను సత్వరమే విచారణ చేయాలని రాహుల్ తరపు న్యాయవాదులు అభ్యర్థించారు. 2019 ఎన్నికల సందర్భంగా మోడీ ఇంటిపేరుపై చేసిన ≫2



శనివారం ఐరాస సదస్సులో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## ప్రకృతిని కాపాడుకుందాం

ఐరాస సదస్సులో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** ప్రకృతిని కాపాడుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ పరస్పర సమన్వయంతో ముందకెళ్లినప్పుడు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికే చేరుకోవచ్చునని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇందుకోసం ప్రపంచదేశాలన్ని ఏకతాటిపైకి వచ్చి పనిచేద్దామని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పర్యాటక రంగంలో ఆర్థిక ప్రగతి, సామాజిక, పర్యావరణ సుస్థిరత అంశంపై న్యూయార్క్‌లోకి ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరం వేదికగా జరిగిన సదస్సులో కేంద్ర పర్యాటకనీశాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సమావేశంలో భారతదేశం తరుపున పాల్గొనడం గర్వంగా ఉందని, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో గత దశాద్ద కాలంగా ఆర్థిక, సామాజిక, పర్యావరణ స్థిరత్వమే ప్రధాన ఎజెండాగా చేపట్టిన పాలసీలు, ప్రాధాన్యతలను భారతదేశం సాధిస్తున్న ≫2



శనివారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద ఇంకా ప్రవహిస్తున్న వరద

## ఇంకా వరద ముంపులోనే ఢిల్లీ

యమునకు తగ్గిన ఉధృతి

**న్యూఢిల్లీ, జులై15:** దేశ రాజధాని నగరం ఢిల్లీ కాస్త ఊపిరిపీల్చుకుంటోంది. ప్రమాకర స్థాయి దాటి ప్రవహిస్తోన్న యమునా నది నీటి మట్టం క్రమంగా తగ్గుముఖం పడుతుండటమే అందుకు కారణం. అయితే నగర వాసులు మాత్రం పూర్తిగా జలదిగ్బంధం నుంచి బయటపడలేదు. ఐటిఓ శాంతివాన్ ఏరియా, ఇన్‌కంటాక్స్ ఆఫీస్ సమీపంలో ఇంకా పలు కీలక ప్రాంతాల్లో మోకాళ్ల లోతు వరకు నీళ్లు నిలిచే ఉన్నాయి. శనివారం యమునా నది నీటి మట్టం 207 మీటర్ల సమీపంలో ఉంది. ఇప్పటికీ ప్రమాదస్థాయి కంటే రెండు మీటర్ల ఎగువే ఉన్నప్పటికీ, నీటి ≫2



శనివారం అబుదాబిలో యుఎఇ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జయేద్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

ఎమిరేట్స్‌తో భారత్

## కీలక ఒప్పందాలు

మైత్రీబంధం మరింత పటిష్టం

ఢిల్లీ జి-20 సదస్సుకు యుఎఇ అధ్యక్షునికి ప్రధాని మోడీ ఆహ్వానం

అధ్యక్ష భవనంలో మోడీకి అధికారవిందు ఇచ్చిన అల్ నహ్యాన్

**అబూదాబి, జులై 15:** ఫ్రాన్స్‌లో రెండురోజుల పర్యటన అనంతరం ప్రధాని నరేంద్రమోడీ గల్ఫ్‌దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చేరుకున్నారు. అబూదాబి విమానాశ్రయంలో ప్రధాని మోడీని ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్‌మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ప్రధానిమోడీకి స్వాగతం ≫2

# విద్యుత్‌పై రైతుల్లోకి..



17 నుంచి రైతు సమావేశాలు

కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే ఉచిత్ విద్యుత్ రద్దవుతుందని అందరికీ వివరిస్తాం

ప్రతి వేదిక వద్ద 1000 మందికి తగ్గకుండా రైతులు హాజరు: మంత్రి కెటిఆర్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై15:** కాంగ్రెస్‌కు మద్దతిస్తే ఉచిత విద్యుత్ రద్దవుతుందని వివరించేందుకు ఈనెల 17 నుంచి రైతు సమావేశాలు నిర్వహించాలని భారత్ రాష్ట్ర సమితి నిర్ణయించింది. ఉచిత్ విద్యుత్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఈనెల 17 నుంచి పది రోజుల పాటు రైతు సమావేశాలు నిర్వహించాలని భారత్ రాష్ట్ర సమితి నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులతో బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు,మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి రైతు వేదిక వద్ద కనీసం వెయ్యి మంది అన్నదాతలు ఉండేలా... సమావేశాలు నిర్వహించాలని కెటిఆర్ పేర్కొన్నారు. ఎకరానికి ఒక గంట విద్యుత్ సరిపోతుందంటూ... 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతాంగాన్ని అవమానించడమేనని కెటిఆర్ ధ్వజమెత్తారు. రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్ పార్టీ తన అసలు స్వరూపాన్ని బయట పెట్టుకుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న 95శాతం మంది రైతన్నలకు మూడు గంటల విద్యుత్ సరఫరా చాలు అంటూ... ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి కెటిఆర్ కోరారు. హస్తం పార్టీ వెంటనే అన్నదాతలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ... ఈ రైతు సమావేశాల్లోనూ తీర్మానం చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలను... బిఆర్ఎస్ పాలనలో విద్యుత్ సరిస్థితులను కర్షకులకు వివరించాలని పార్టీ శ్రేణులతో కెటిఆర్ కోరారు. ఈ క్రమంలోనే కటిక చీకట్ల కాంగ్రెస్ కావాలా? రైతు జీవితాల్లో విద్యుత్ వెలుగులు నింపిన బిఆర్ఎస్ కావాలా... తేల్చుకోవాలని అన్నదాతలను కోరాలన్నారు. మరోవైపు రైతు సమావేశాల నిర్వాహణ బాధ్యత ఎమ్మెల్యేలదేనని తెలిపారు. కాంగ్రెస్‌కు మద్దతిస్తే ఉచిత విద్యుత్ రద్దు చేస్తుందన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. 3పంటల భారత్‌రాష్ట్ర సమితి కావాలా... మూడు గంటల కరెంట్ హస్తం పార్టీ కావాలా అని నినాదంతో కదం ≫2

# ఎడతెగని కరెంటు రగడ

రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు

## ఎక్కడిస్తున్నారు?

మీరిచ్చిన చోట ఓట్లు అడగం

పోచారం, గుత్తాను గవర్నర్ బర్తరఫ్ చేయాలి: రేవంత్



**హైదరాబాద్, జులై 15 ప్రభాతవార్త:** రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చే గ్రామాలలో మేం ఓట్లు అడుగమని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. శనివారం గాంధీభవన్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 3500 సబ్ స్టేషన్‌లలో ఎక్కడ 24గంటల ఉచిత కరెంటు ఇచ్చినా మేం అక్కడ ఓట్లు అడుగమని రేవంత్ రెడ్డి భీష్మ ప్రతిజ్ఞ చేశారు. 24గంటల కరెంటు అంశంపై రెఫరండంకు మేం రడీ అంటూ రేవంత్ సమరోత్సాహం ప్రదర్శించారు. గ్రామసభలు పెట్టి రైతులను అడుగుదామని ఎక్కడైతే 24గంటలు సరఫరా కాదో అక్కడ టిఆర్ఎస్ ఓట్లు అడగవద్దని దానికి సిద్దమా అని ఆయన సవాల్ విసిరారు. దమ్ముంటే రచ్చబండ పెట్టండి లేదంటే ప్రభుత్వంను రద్దుచేయండి అని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వెలుగులు నింపినది కెసిఆర్ అయితే వచ్చే ఎన్నికలలో గజ్వేల్ నుంచి పోటీ చేస్తానని ప్రకటించాలని ఆయన కోరారు. విద్యుత్ కొనుగోళ్ళలో అవినీతి అక్రమాలపై త్వరలోనే విద్యుత్ ఫైల్స్ విడుదలచేస్తానని రేవంత్ హెచ్చరించారు. బొగ్గు గనుల వద్దే విద్యుత్ ఉత్పాదక కేంద్రాలు పెడుతామని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏలాంటి గనులు లేని యాదాద్రి వద్ద పవర్ ప్లాంటు పెట్టడం వారి అవినీతిని బహిరంగపరుస్తుందని చెప్పారు. ఉచిత విద్యుత్‌పై తెలంగాణ ప్రభుత్వం పదే పదే అరవడం చనిపోయే ముందు గావుకేక పెట్టడం వంటిదని ఆయన వివరించారు. 199లోనే వైఎస్ పిసిసి అధ్యక్షుడిగా మేనిఫెస్టోలో ఉచిత విద్యుత్ అంశం పెట్టారని ఆయన గుర్తుచేశారు. తెలుగు మెనిఫెస్టోలో 8వ పేజి ఇంగ్లీషు మానిఫెస్టోలో 9వపేజిలో వుందని ఆయన చెప్పారు. 1999లో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదు. విద్యుత్ ఉద్యమంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసిపోరాడినారని ఆనాటి పరిస్థితులు రేవంత్ గుర్తుచేసుకున్నారు. ఉచిత విద్యుత్‌కు పేటెంట్ కాంగ్రెస్‌కాదనే ప్రయత్నం చేయడానికి బిఆర్ఎస్ కుటిలయత్నం చేయడానికి ఈ రాద్ధాంతం చేస్తుందని ఆయన ఆరోపించారు. బషీర్‌బాగ్ కాల్పులకు ముగ్గురు రైతుల కాల్చివేతకు కారణమైన విద్యుత్‌పాలసీని చంద్రబాబుతో కలిసి టిడిపి హెచ్‌ఆర్‌డి విభాగం చైర్మన్ కెసిఆర్, ఆనాటి మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, కీలక పదువుల్లో వుండిన గుత్తాసుఖేందర్‌రెడ్డిలు రూపొందించారని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంతరెడ్డి ఆరోపించారు. బషీర్‌బాగ్ కాల్పులు జరిగిన ≫2

రైతులకు రేవంత్

## క్షమాపణ చెప్పాలి



కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24 గంటల విద్యుత్ ఇవ్వాలి

మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై15:** ఉచిత విద్యుత్‌పై జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ వైఖరేంటో చెప్పాలని మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్‌పై మాట్లాడి కాంగ్రెస్ పార్టీ సెల్ఫ్‌గోల్ చేసుకుందని విమర్శించారు. విద్యుత్ కొనుగోళ్లలోఅక్రమాలు జరిగాయంటూ ఆరోపణలుచేయడం సరికాదన్నారు. కాంగ్రెస్‌కు విద్యుత్ షాక్ తగిలిందని అందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. శనివారం వారు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి అసెంబ్లీలోని బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రైతులు సంతోషంగా ఉండటం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేనట్లు ఉందని,తెలంగాణ ఆత్మ,భావం ఆ పార్టీకి తెలియవని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి జరిగిందని మాట్లాడటం అవివేకమని,విమర్శల కోసం విపక్షాలు వేరే రంగాలను ఎంచుకోవడం మంచిదని సూచించారు. విద్యుత్ కొనుగోళ్లు అన్ని ఆన్‌లైన్‌లో జరుగుతాయని, రేవంత్‌రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని విజ్ఞత చూపాలన్నారు. వెంటనే తన వ్యాఖ్యలపై రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. రైతులకు ఇంతగా అండగా ఉన్న ప్రభుత్వం గత 70 ఏళ్లలో లేదీ లేదన్నారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ రైతులు సాగు కొనసాగిస్తున్నారన్నారు. పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం కుక్కలు చింపిన వస్తరి అవుతుందన్నారు. కొందరు సబ్ స్టేషన్ల వద్దకు వెళ్లి... గంటో.... అరగంటో కరెంట్ లేదని లెక్కలు చూపుతున్నారు. సాంకేతిక సమస్యలతో గంటో,అరగంటో అంతరాయం రాదా? అని మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో ఏ పరిణామం జరగాలన్నా ఢిల్లీలో స్విచ్ నొక్కితేనే కాంగ్రెస్‌లో నడుస్తుందని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ మాత్రమే ఒక ఆత్మ అని వెల్లడించారు. చంద్రబాబునాయుడు రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అహంకారంతో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. అప్పుడు టిడిపిలో ఉన్న కెసిఆర్.. చంద్రబాబును ఎదిరించారని తెలిపారు. అప్పుడే ≫2

మధ్యాహ్న భోజన కార్మికుల

## జీతాలు పెంపు

54,201 మంది వర్కర్లకు లబ్ధి

నిధుల లోటు రానివ్వకండి

అధికారులకు మంత్రి సబిత ఆదేశం



**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మధ్యాహ్న కార్మికులకు పెంచిన వేతనాలను ఈనెలనుంచే అందజేయనున్నట్టు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. వేతనాలను పెంచడం వల్ల ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 54,201 మంది కుక్-కమ్ హెల్పర్లకు లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు. శనివారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణగ్రామీణాభివృద్ధి సంస్థలో జరిగిన జిల్లా విద్యాశాఖాధికారుల సమావేశంలోన పాల్గొని ప్రసంగించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన నిధుల్ని ఎప్పటికప్పుడు విడుదల చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని, పర్యవేక్షణను పెంచాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో ప్రధానంగా ప్రాథమిక స్థాయిలో చోటు చేసుకున్న అభ్యసన సంక్షోభాన్ని నివారించి తరగతి వారి గా భాషా, గణితాల సామర్థ్యాలను సాధించేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని అమలు ≫2

తెలంగాణలో భారీగా

## డిఎస్పీల బదిలీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై15:** తెలంగాణలో భారీగా డిఎస్పీలు బదిలీలు అయ్యారు. 46 మంది డిఎస్పీలను బదిలీ చేయడంతో పాటు వారికి పోస్టింగ్‌లు ఇచ్చారు. ఎల్బీనగర్ ఏసీపీగా జానకిరెడ్డి, నార్సింగ్ ఏసీపీగా లక్ష్మీనారాయణ తిరుమలగరి ఏసీపీగా శ్రీధర్, పటాన్‌చెరు ఏసీపీగా పురుషోత్తంరెడ్డి, మేడ్చల్ ఏసీపీగా శ్రీధర్‌రెడ్డి,కాచిగూడ ఏసీపీగా శ్రీనివాస్ కస్తూరి నియమితులయ్యారు.

భూదాన భూములు

## ఆక్రమణ!



ఖమ్మంలో గుడిసెలను తొలగిస్తున్న దృశ్యం

62 ఎకరాల్లో గుడిసెలు వేసుకున్న నాలుగు వేలమంది

భారీగా మొహరించి ఖాళీ చేయించిన పోలీసులు

ఖమ్మంలో ఉద్రిక్తత

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల పరిధిలోని భూదాన భూములను పేదలు శనివారం ఆక్రమించుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో పోలీసులు భారీ సంఖ్యలో మోహరించి గుడిసెలను తొలగించారు. ఈ క్రమంలో పోలీసులకు, గుడిసె వాసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వేలాది మంది నిరుపేద బాధితులు భూదాన భూములపై గుడిసెలు వేశారు. దాదాపు వెయ్యి కుటుంబాలకు పైగా బాధితులు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఒక్కసారిగా వేలాది మంది ప్రజలు ఆక్రమించుకోవడంతో పెద్ద ఎత్తున పోలీస్ యంత్రాంగం అక్కడికి చేరుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే 2014లో ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల పరిధిలోని 147,148,149 సర్వే నెంబర్లలో దాదాపు 62 ఎకరాల విస్తీర్ణంలో భూదాన భూములున్నాయి. ఈ భూములు తమవి అంటూ ఆ ఏడాది కొందరు బాధితులు భూదాన కమిషన్‌కు, చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆనాడు సంబంధిత అధికారులు పూర్తి విచారణ నిర్వహించి భూదాన భూములపై పేదలకు హక్కులు కల్పించాలని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అప్పటి నుండి అనేక సార్లు సంబంధిత ప్రజలు అటు హైకోర్టును, ఇటు జిల్లా ఉన్నతాధికారులను అనేకమార్లు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో జిలాన అధికార యంత్రాంగం నుంచి సరైన స్పందన లభించక పోవడంతో 2018 డిసెంబర్ 15న 31 ఎకరాల్లో వెయ్యి కుటుంబాల వారు ఇల్లు నిర్మించుకున్నారు. అయితే ఇండ్లనిర్మాణం పూర్తయినప్పటికీ వీరికి కనీస సౌకర్యాలు ≫2

స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో మళ్లీ తెలంగాణ

## టాప్

అచీవర్స్‌లో హనుమకొండ, కొమురంభీం ఆసిఫాబాద్,

హై అచీవర్స్‌లో జనగాం, కామారెడ్డి జిల్లాలు

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** స్వచ్ఛ్ సర్వేక్షణ నెలవారి నివేదికలలో తెలంగాణ మరోసారి తన సత్తాచాటింది. గ్రామీణ భారతంలో తనకు ఎదురు లేదని తేల్చింది. కేంద్ర ప్రభుత్వ ప్రకటించిన నాలుగింటిలో రెండు కేటగిరిలలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచింది. అచీవర్స్‌లోరెండు, హై అచీవర్స్‌లో రెండు స్థానాలుకలిపి మొత్తం నాలుగు స్థానా లకు తెలంగాణాకు ≫2



శనివారం ఢిల్లీలోని పలు రహదారులపై ఇంకా ప్రవహిస్తున్న వరద నీరు

# విద్యుత్‌పై రైతుల్లోకి..

>> తొత్తులని పార్టీ శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం చేశారు. ఇప్పుడిప్పుడే బాగుపడుతున్న తెలంగాణ రైతన్న బతుకులో చీకట్లు నింపేందుకు కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంట్ చాలంటోందని కెటిఆర్ మండిపడ్డారు. ఈ విషయం ప్రతి రైతు ఇంట్లో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. కర్షకులకు ఉచిత విద్యుత్‌పై హస్తం పార్టీ తన అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు. ఒకవైపు రాష్ట్రంలోని 70లక్షల అన్నదాతల జీవితాల్లో గుణాత్మక మార్పు తెస్తేందుకు... బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. 2001లో వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు వ్యాఖ్యలను ప్రస్తావించిన కెటిఆర్ ఈ రోజు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చంద్రబాబునాయుడు శిష్యుడే అని, అందుకు చంద్రబాబు రైతు,వ్యవసాయ వ్యతిరేక ఆలోచన విధానంతో ఉచిత విద్యుత్‌పైన అర్థంలేని మాట్లాడారన్నారు. కానీ మరోవైపు కాంగ్రెస్ వ్యవసాయ రంగంపై... వ్యతిరేకతతో ఉచిత విద్యుత్ అనుచితమంటోందని కెటిఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ....చంద్రబాబు కాంగ్రెస్ అని ప్రజలకు తెలపాలని పేర్కొన్నారు. కేవలం మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు... తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు గొడ్డలి పెట్టని అన్నారు. దీనిపై అన్నదాతలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా స్పందించాలని కెటిఆర్ కోరారు.

# ప్రకృతిని కాపాడుకుందాం

>> ప్రగతిని వివరించారు. గత పదేళ్లుగా పర్యావరణ సుస్థిరత కోసం మోడి సర్కారు చేస్తున్న కృషి కారణంగా నేడు టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశాలకు ఏజెండా నిర్దేశించిందని పాటు ముందుండి విజయవంతంగా నడిపామన్నారు. జి-20 ప్రెసిడెన్సీ ద్వారా పర్యాటక వర్కింగ్ గ్రూపు సమావేశాల నిర్వహణతో పాటు గోవాలో గత నెలలో జరిగిన జి 20 సభ్యదేశాలు, అతిథ్య దేశాల పర్యాటక మంత్రుల సమావేశంలో ఏకగ్రీవంగా గోవా రోడ్ మ్యాప్‌కు ఆమోదం తెలిపిన విషయాన్ని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. ఈ గోవా రోడ్ మ్యాప్‌లో గ్రీన్ టూరిజం, డిజిటలైజేషన్, స్కిల్స్, టూరిజం ఎంఎస్ఎంఈ, డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ అనే ఐదు కీలకమైన అంశాలపై ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారు. గోవారోడ్ మ్యాప్ ద్వారా ప్రత్యక్షంగా, సానుకూలంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా అడుగులు పడ్డాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచనల మేరకు ప్రపంచానికి భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వ కేంద్రంగా పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి మౌలికవసతుల కల్పనతో ముందుకెళ్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యాటకాన్ని ప్రోత్సాహించడంతో పాటు వారసత్వాన్ని కాపాడుకునేందుకు వివిధ వేదికలతో కలిసి థీమ్ బేస్డ్, బుద్దిస్ట్ సర్క్యూట్, రామాయణ సర్క్యూట్, హిమాలయన్ సర్క్యూట్, హెరిటేజ్ సర్క్యూట్ మొదలైన వాటిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. భారత ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ పర్యాటక విధానం ముసాయిదాలో ఇలాంటి వాటికి సరైన ప్రాధాన్యత కల్పించామన్నారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన తరువాత భారత్‌తో పాటు ప్రపంచ పర్యాటకానికి ఎంతో సానుకూల ఫలితాలను అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు సాబా కోరోశీ, ఆర్థిక, సామాజిక మండలి అధ్యక్షురాలు లాషేజరా స్టోయేవాతో పాటు వివిధ దేశాల పర్యటక మంత్రులు, యుఎన్‌డబ్ల్యుటిఓ, ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ సభ్యులు, ప్రపంచ పర్యాటక రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

# ముంపులోనే ఢిల్లీ

>> ప్రవాహం తగ్గుముఖం పట్టడం కాస్త ఊరటనిస్తోంది. అయితే ఇంకా వరద నుంచి బయటపడని ఢిల్లీ నగరానికి శనివారం వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేయడం కాస్త ఆందోళన కలిగిస్తోంది. రానున్న 3,4 రోజులు ఢిల్లీ వ్యాప్తంగా మోస్తరు వర్షాలు ఉంటాయని అంచనావేసింది. ఇక ప్రస్తుత పరిస్థితులు బిజెపి, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య రాజకీయ విమర్శలకు దారితీశాయి. వరద వచ్చినప్పుడు ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానా వైపు సమానస్థాయిలో హత్నికుండ్ నుంచి నీటిని విడుదల చేయాలి. కానీ జులై 9 నుంచి 13న ఢిల్లీ వైపు మాత్రమే నీటిని విడుదల చేశారు. సమానస్థాయిలో నీటిని విడుదల చేసి ఉంటే యమున సమీప ప్రాంతాలు సురక్షితంగా ఉండేవి. దేశంలోని అయిదు రాష్ట్రాలు ఈ వర్షాలలో ప్రభావితమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ ఈజాబితాలో ఉన్నాయి. కానీ ఢిల్లీలో వర్షాలు లేవు. అయినా సరే ఎందుకు యమునలో నీటిమట్టం పెరిగి, నగరంలోని ప్రాంతాలను ముంచెత్తింది. ఇదంతా ఉద్దేశపూర్వకంగా జరుగుతోంది అని ఆప్ తీవ్ర విమర్శలు గుప్పించింది. దీనిపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ ట్విటర్ వేదికగా స్పందించింది.

# ఎక్కడిస్తున్నారు?

>> 2000సంవత్సరం ఆగస్టు 28న ఆదే సిఎం చంద్రశేఖర్‌రావు మంత్రి పదవి కోసం చంద్రబాబు చెప్పులు మోసేందుకు సిద్దమైంది నిజం కాదా అని ప్రశ్నించారు. తుమ్మలనాగేశ్వర్‌రావు, మండవ వెంకటేశ్వర్రావు,బొజ్జల, వేమూరి రాధాకృష్ణ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇందుకు ప్రత్యక్షసాక్షులు అని ఆయన చెప్పారు. బొజ్జల ఇచ్చిన డబ్బులతోనే ఆనాడు ఆంధ్రోళ్ళ సొమ్ముతో కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని పెట్టారు అని రేవంత్ రెడ్డి చరిత్రీకరణ చేశారు. బషీర్‌బాగ్ కాల్పులకు నేను కారణం అవ్వనని హరీష్‌రావు ఎలామాట్లాడుతారని రేవంత్ ప్రశ్నించారు. తెలంగాణ మేధావులపై కేసులు పెట్టి వేధించిన చరిత్ర కెసిఆర్ ది అని ఆయన అన్నారు. పోచారంను, గుత్తాను కులం నుంచి బహిష్కరించాలి అని ఆయన ఆవేశంతో అన్నారు. గౌరవంగా వుండాల్సిన గుత్తా, పోచారంలు కెసిఆర్ బూట్ల నాకుతున్నరు అని ఆయన విమర్శించారు.గుత్తా తన కొడుకు కోసం దిగజారి ప్రవర్తిస్తున్నడు. బాధ్యతాయుతమైన పదవుల్లో వుండి వారు రాజకీయాలు మాట్లాడుతున్నారు. గవర్నవర్ వెంటనే వారిని పదవులనుంచి బర్తర్ చేయాలని డిమాండ్ చేశారు.

# భూదాన భూములు ఆక్రమణ!

>> కలగలేదు. ఈ నేపథ్యంలో సంబంధిత బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. అయితే 2019 సెప్టెంబర్ నెలలో ఇక్కడ నివాసం ఏర్పరచుకున్న ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయినప్పటికీ ఇక్కడ ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించలేదు. తాజాగా శనివారం మరో 31 ఎకరాల్లో వెయ్యి కుటుంబాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ భూముల్లో గుడిసెలు వేయడం ప్రారంభించారు. ఈ భూములపై తమకు పూర్తి హక్కులు ఉన్నాయని హైకోర్టు నుంచి కూడా తమకు ఆదేశాలు ఉన్నాయని చెబుతున్నారు. తాము గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ అధికారులు రావడంటికి, పోలీసులు ఇంత పెద్ద ఎత్తున ఇక్కడికి రావడంపై ప్రశ్నిస్తున్నారు. ఈ భూములపై ప్రభుత్వం తమకు అన్ని రకాల వసతులు కల్పించేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధపడతామంటూ బాధితులు వాపోతున్నారు. ఒక్కసారిగా వేలాది మంది ప్రజలు ఈ ప్రాంతానికి రావడంతో పోలీసులు పెద్ద ఎత్తున చేరుకుని ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. జిల్లా అధికార యంత్రాంగం మాత్రం ఈ భూములపై పూర్తి స్థాయి వివరణ మాత్రం ఇవ్వడం లేదు. ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల పరిధిలోని భూదాన భూములపై పేదలు వేసుకున్న గుడిసెలను పోలీసులు తొలగించారు. శనివారం వేలాది మంది పేదలు భూదాన భూముల్లో గుడిసెలు వేసుకోవడంతో పోలీసు యంత్రాంగం పెద్ద ఎత్తున చేరుకుని గుడిసెలను తొలగించారు. ఈ సందర్భంగా పేదలకు పోలీసు యంత్రాంగం మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు యంత్రాల సహాయంతో గుడిసెలను నేలమట్టం చేశారు. బలవంతంగా అక్కడ పేదలను ఖాళీ చేయించారు.

**భూదాన భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

ఖమ్మం అర్బన్ మండలంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల ఆక్రమణలు సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ విపి గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వెలుగుమట్లలో సర్వే నెంబర్ 147,148,149లలో భూదాన్ భూములు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒకరిద్దరు దళారులు అమాయక పేద ప్రజల నుండి డబ్బులు వసూలు చేసి, వారిని భూదాన్, పరిసర పట్టా భూముల ఆక్రమకు ఉసిగొల్పుతున్నట్లు, వారిని మోసం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దళారులు ఒక్కొక్కరి నుంచి రూ.40వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఖమ్మం నుంచే కాక సూర్యాపేట, తల్లాడ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలచే భూ ఆక్రమణలు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.శనివారం భూ ఆక్రమణ చేసి, 300 షెడ్లు వేయగా, అన్నింటినీ కూల్చివేసినట్లు పేర్కొన్నారు. భూ ఆక్రమణదారులు, ప్రోత్సహించిన వారిపై భూ ఆక్రమణ, క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.

# రైతులకు రేవంత్ క్షమాపణ చెప్పాలి

>> నీళ్లు,నిధులు,నియామకాలపై పోరాటం మరింత ఉధృతం అయ్యిందని తెలిపారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అవగాహన లేకుండా సబ్‌స్టేషన్ దగ్గరకు వెళ్లి మాట్లాడుతున్నారని ఆరోపించారు. మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలకు నిరంతర విద్యుత్ ఉన్నప్పుడు... రైతులకు ఎందుకు ఉండొద్దని ప్రశ్నించారు. కాంగ్రెస్ మనసులో ఉన్న విషయాన్ని తొందరపాటుతో బయట పెట్టారని పేర్కొన్నారు. ఫలానా 3 గంటలే ఇస్తామంటే,రైతు రోజంతా ఆ సమయం కోసం ఎదురుచూడడా? అని ప్రశ్నించారు.య గతంలో విద్యుత్ కోసం రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లి ఎందరో రైతులు చనిపోయారని మంత్రి వివరించారు. రైతులకు 24 గంటల కరెంట్ ఇవొద్దనే చర్చ కాంగ్రెస్ పార్టీ ఎందుకు తెచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడానికి లభ్యత ఉన్నా ఇవ్వడం లేదని మండిపడ్డారు. చత్తీస్‌గఢ్ నుంచి ఇతర రాష్ట్రాలకు అమ్ముతున్నారు తప్ప అక్కడి ప్రజలకు 24 గంటల విద్యుత్ ఇవ్వడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం 24 గంటల కరెంట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంటే ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్ వద్దు అంటే ఆయన వెంట తిరుగుతున్న నాయకులు చప్పట్లు కొడుతున్నారని, ఉచిత విద్యుత్ రద్దు అనేది జాతీయ కాంగ్రెస్ పాలసీయేనని ఆయన విమర్శించారు. చంద్రబాబు అభిమానులు ఏర్పాటు చేసిన మీటింగ్‌లో మూడు గంటల కరెంట్ చాలంటూ ఆయన శిష్యునిగా రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని రైతులుబంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ ఇవ్వొద్దని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు మాట్లాడుతున్నారని, వారి వ్యాఖ్యలను బిఆర్ఎస్ నాయకులు ఖండిస్తే బెదిరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ చరిత్రను వక్రీకరించే విధంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని ఆరోపించారు. రైతులకు తక్కువ చేసి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్ జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్న సిమ్లా-కోల్కా నేషనల్ హైవే

# స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో మళ్లీ తెలంగాణ టాప్

>> దక్కాయి. హై అచీవర్స్ కేటగిరిలో హనుమకొండ, కొమురంభీం ఆసి ఫాబాద్ జిల్లాలు, అచీవర్స్ కేటగిరి లలో జనగాం, కామారెడ్డిలు నిలిచాయి. నాలుగు స్థానాల్లో ఈ సారి రెండు ఉమ్మడి వరంగల్ జిల్లాకు దక్కాయి. ఈమేరకు జూన్ -2023 నివేదికను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. సిఎం కెసిఆర్ మానసపుత్రిక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వల్లే ఈ ఫలితాలు వస్తున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో సత్ఫలితాలు సాధించిన జిల్లాలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభినందనలు తెలిపారు. ఈ ఫలితాల ప్రయాణాన్ని ఇదేవిధంగా కొనసాగించాలన్నారు. మిగితా జిల్లాల్లోనూ ఇదే రకమైన పరిస్తితి ఉందని, పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా మారి, స్వచ్ఛ తెలంగాణను చేశాయన్నారు. సిఎం కెసిఆర్‌కు, కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఎర్రబెల్లి దన్యవాదాలు తెలిపారు.

# ఎమిరేట్స్‌తో భారత్ కీలక ఒప్పందాలు

>> పలికి తోడ్కొని వెళ్లారు. అనంతరం ఇరువురు అధిపతులమధ్య కీలక చర్చలుజరిగాయి. ఇంధనం, ఆహారభద్రత, రక్షణరంగాల్లో ఇరుదేశాలమధ్య పరస్పర సహకారం కొనసాగించేందుకు చర్చలుజరిపారు. అలాగే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కింద రెండుదేశాలమధ్య కొవిడ్ కాలంలో జరిగిన ఒప్పందాలు మరింతగా ముందుకు కొనసాగించేందుకు ఆమోదం లభించింది. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, ఆహారభద్రత, సైన్స్ టెక్నాలజీ, విద్య, ఫిన్‌టెక్, రక్షణరంగం, భద్రత, ఇరుదేశాలప్రజలమధ్య పరస్పర మైత్రీ బంధం వంటి వాటిపైనే చర్చలుజరిగాయి. అలాగే యుఎఇ సెంట్రల్ బ్యాంకు, భారతీయ రిజర్వుబ్యాంకులు రెండూ కూడా సమిష్టిగా ఇరుదేశాల కరెన్సీలను స్థానిక కరెన్సీలుగా అమలుచేసేందుకు అవగాహనకు వచ్చాయి. వచ్చేసెప్టెంబరులో ఢిల్లీలో జరిగేజి20 సదస్సుకు యుఎఇ అధ్యక్షుడికి ఆహ్వానంపలికారు.ఈ ప్రాంతంలో శాంతి సామరస్య వాతావరణం ఏర్పాటయ్యేందుకు వీలుగా రెండుదేశాలు పరస్పర అంగీకారానికి వచ్చాయి. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గత ఏడాది 85 బిలియన్ డాలర్లుగా ఉందని, భారత్‌కు యుఎఇ మూడోఅతిపెద్ద వాణిజ్యభాగస్వామి కాగా, ఎమిరేట్స్‌కు భారత్ రెండో అతిపెద్ద వాణిజ్యభాగస్వామి అని రెండుదేశాలుప్రకటించాయి. కాప్28 సదస్సుకు యుఎఇ అధ్యక్షత వహించగా ఇపుడు జి20 సదస్సుకు భారత్ అధ్యక్షత వహిస్తున్నదని, వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సదస్సు వాణిని వినిపించేందుకు భారత్‌చేస్తున్న కృషిని యుఎఇ అధ్యక్షుడు అభినందించారు. విదేశీ లావాదేవీలపరిధిలో యుఎఇ దిర్హమ్, భారతీయ కరెన్సీ రూపీని స్థానిక కరెన్సీగా చెలామణి చేసేందుకు రెండు సెంట్రల్ బ్యాంకులు ఒప్పందానికి వచ్చాయి. సెంట్రల్ బ్యాంకుల గవర్నర్లు యుపిఐ చెల్లింపుల వ్యవస్థను ఇంటర్‌లింకింగ్‌చేసేందుకు సైతం అవగాహనకు వచ్చారు. అబూదాబిలో ఐఐటి ఢిల్లీ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. గుజరాత్ గిఫ్ట్‌సిటీలో అబూదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ కేంద్రం ఏర్పాటుకు ముందుకువచ్చింది. చమురు, గ్యాస్, ఇంధనం, పునరుత్పత్తి విద్యుత్‌రంగాల్లో పరస్పర సహకారానికి అంగీకరించాయి. వ్యవసాయ వాణిజ్యరంగంలో సరఫరా వ్యవస్థను మరింతగా పటిష్టంచేసుకోవాలనినిర్ణయించాయి. శతాబ్దాలకాలంనుంచి రెండుదేశాలప్రజలమధ్య సామరస్య స్నేహబంధం ఉందని ఇరుదేశాల అధిపతులు చెప్పారు. జలవనరుల భద్రత కీలకంగా చర్చల్లోప్రస్తావనకు వచ్చింది. రెండుదేశాలు సమిష్టిగా సముద్రజలాల భద్రతను కొనసాగిస్తాయని, అలాగే ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు సిద్ధమేనని దేశీయంగాను, అంతర్జాతీయంగా కూడా ఉగ్రవాదంపై రాజీలేని పోరాటానికి ఎమిరేట్స్,భారత్‌లు సిద్ధమేనని మోడీ, ఎమిరేట్స్ అధ్యక్షుడు జాయేద్ అల్ నహ్యాన్‌లు ప్రకటించారు.అధ్యక్షభవనం ఖ్వాసిర్ ఆల్ వతన్‌లో యుఎఇ అధ్యక్షుడు స్వాగతం పలికి ప్రధాని గౌరవార్థం విందు ఇచ్చారు. స్థానికంగా సేంద్రీయ పద్దతిలో పండించిన కూరగాయాలతో తయారుచేసిన విందును ప్రధానికి వడ్డించారు. గోధుమలు, ఖర్జూర సలాడ్‌లతోపాటు మసాలా సాస్, కాల్చిన కూరగాయలను స్టార్టర్‌లుగా అందించారు. విందుకువిచ్చేసిన ప్రముఖులకు కాలీఫ్లవర్, క్యారెట్ తందూరి, నల్లపప్పు, హారీస్‌లను ప్రధానంగా వడ్డించారు. వీటితోపాటు స్థానికంగా పండించిన పండ్లు కూడా విందులోభాగం అయ్యాయి. ఈ వంటకాల్లో వాడిన నూనె కూడా కూరగాయలతో తయారుచేసిందే. ఈ విందులో పాలు,గుడ్డుతో చేసిన పదార్థాలు లేవని అబూదాబి అధ్యక్ష కార్యాలయంప్రకటించింది.

# వారం - వర్జ్యం

16-7-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
చతుర్దశి రా.08-59; ఆరుద్ర రా.02-21
వర్జ్యం ఉ.09-42 ల 11-24
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** చోర భయం పొంచి వుంది కనుక అప్రమత్తంగా ఉండటం మంచిది.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం.రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**సింహం:** ఆదాయానికి తగిన ఖర్చులు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. అదనపు ఆదాయం లభిస్తుంది.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**వృశ్చికం:** గృహ లాభం. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**ధనుస్సు:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మకరం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. కుటుంబంలో ఐకమత్యం లభిస్తుంది.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం. పనులు పూర్తవుతాయి.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది వ్యాపారులకు సమస్యలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జీతాలు పెంపు

>> చేస్తున్నామని మంత్రి తెలిపారు. తొలిమెట్టును విజయ వంతంగా అమలు చేసేందుకు ఈ సంవత్సరం ప్రత్యేకంగా వార్షిక ప్రణాళికను విడుదల చేస్తున్నామని మంత్రి తెలిపారు. పాఠశాల స్థాయిలో విద్యా ర్థుల్లో ఉన్న కనీస సామర్థ్యాలను గుర్తించేందుకు ఈ సంవత్సరం నుంచి ప్రతీఏటా స్టేట్‌లెవల్ అచీవ్‌మెంట్ సర్వే నిర్వహించనున్నా మని మంత్రి వెల్లడించారు. ఈ సర్వే ఫలితాల ఆధారంగా భవిష్యత్‌లో చర్యలు చేపట్టనున్నా మని మంత్రి వివరించారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పరీక్షలు సమీపించిన తరువాత తొందరపడటం కంటే ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని సూచించా రు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలాచర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కోటి రూపాయల కన్నా ఎక్కువ వ్యయమయ్యే పనులను పాఠశాల నిర్వహణ కమిటీలకు(ఎస్ఎంసీ) అప్పగించి పనులను పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పలుజిల్లాల్లో విద్యార్థులకు అందజేయాల్సి నయూనిఫామ్స్ అందలేదన్న ఫిర్యాదులువస్తున్నాయని వారంరోజుల్లోగా అందజేయకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యడైరక్టర్ దేవసేన తదితరులు పాల్గొన్నారు.

# 'సుప్రీం'కు రాహుల్

>> వ్యాఖ్యలపై గుజరాత్ ఎమ్మెల్యే దాఖలు చేసిన క్రిమినల్‌పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి దిగువ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ 30 రోజులు బెయిల్ మంజూరుచేసింది. జిల్లా కోర్టు ఆపై హైకోర్టులను ఆశ్రయించిన రాహుల్‌కు స్టే ఉత్తర్వులు మంజూరు కాకపోవడంతో ఇపుడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్ హైకోర్టు తీర్పుకారణంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అర్హతను కోల్పోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఆరేళ్లపాటు ఆయన ఎన్నికలకుదూరంగా ఉండాల్సి ఉంటుంది. ఆయన అప్పీలును విచారించిన హైకోర్టు రాహుల్‌పై ఇచ్చిన తీర్పురాహుల్‌కు విధించిన శిక్ష సహేతుకమేనని సరైనదేనని సమర్థించింది. పార్టీ నాయకుడు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ భావప్రకటనా స్వేచ్ఛను హరించడమేనని పేర్కొన్నారు. అధికారంలోని బిజెపి కార్యకర్తలు ఈ పిటిషన్‌ను కుట్రపూరితంగా దాఖలుచేసారని, పైగా పరువునష్టం చట్టాలు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే మాట్లాడుతూ రాహుల్ వాస్తవాలకోసమే పోరాటంచేస్తున్నారరని, ఆయన పోరాటం కొనసాగుతుందన్నారు. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడు ఎంపి పదవిపై అనర్హత వేటువేసారు. అంతేకాకుండా ఎంపిగా అనర్హత పొందడంతో ఆయనకు కేటాయించిన బంగ్లాను కూడా ఖాళీచేయాలని తక్షణమే లోక్‌సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీచేసింది.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:15/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 178439
2nd Prize Rs.7000/- 73306
3rd Prize Rs.3500/-
00327 02617 11783 25754 60387
64200 66621 69332 87998 97014
4th Prize Rs.200/-
2080 2963 4889 5582 6627 6660 8799
9022 9377 9625
5th Prize Rs.100/-
0650 1491 4685 5133 7337 7563 8434
9176 9335 9992
6th Prize Rs.50/-
0095 1231 2558 4287 5978 7122 9112
0180 1234 2563 4296 6041 7348 9162
0257 1274 2614 4320 6054 7424 9194
0264 1285 2868 4396 6055 7713 9199
0385 1296 2977 4473 6158 7744 9267
0471 1425 3042 4545 6214 8004 9303
0519 1573 3054 4575 6245 8149 9409
0521 1576 3055 4917 6409 8251 9450
0529 1716 3148 5171 6435 8258 9881
0538 1745 3188 5204 6574 8484 9939
0580 1889 3297 5281 6608 8659
0600 2046 3337 5334 6832 8763
0889 2149 3354 5389 7016 8831
1103 2468 3488 5490 7039 8972
1201 2492 3746 5681 7068 9069

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 434523
2nd Prize Rs.7000/- 37228
3rd Prize Rs.3500/-
10795 13914 15504 36682 44321
46198 59607 66051 94749 98879
4th Prize Rs.200/-
0702 1082 2010 2299 2443 3351 4430
6062 6302 9438
5th Prize Rs.100/-
0949 2684 2955 4166 4218 5443 6055
6287 7406 9453
6th Prize Rs.50/-
0151 2862 4288 5199 6799 7773 8981
0230 3075 4366 5236 6883 7786 9043
0865 3088 4461 5359 6920 7861 9061
0882 3244 4475 5625 6936 8002 9235
0975 3348 4492 5675 6944 8050 9326
1556 3465 4506 5923 7000 8098 9360
2003 3476 4577 6015 7055 8205 9548
2009 3560 4590 6276 7234 8267 9801
2031 3711 4628 6310 7315 8565 9827
2052 3762 4719 6351 7439 8630 9952
2082 3814 4769 6455 7440 8740
2098 3876 4823 6459 7601 8767
2520 4121 4837 6590 7674 8779
2559 4202 4859 6599 7686 8780
2707 4227 4939 6744 7722 8957

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:15/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 556784
2nd Prize Rs.7000/- 68342
3rd Prize Rs.3500/-
41060 44176 52513 57509 67890
72502 73626 82167 84227 97565
4th Prize Rs.200/-
1101 2579 2999 4702 5273 5492 6048
6315 6498 8330
5th Prize Rs.100/-
1072 2752 3003 3211 3775 3885 4716
7577 8355 9435
6th Prize Rs.50/-
0056 1310 3358 4870 5694 7818 8953
0071 1398 3397 4880 5708 7839 9112
0145 1492 3500 4937 5714 7845 9199
0157 1541 3562 5123 5807 7893 9218
0163 1793 3815 5177 6128 8024 9408
0247 1876 3850 5178 6266 8268 9451
0433 2022 3933 5201 6287 8318 9734
0437 2075 3964 5210 6496 8338 9776
0500 2442 3977 5227 6504 8362 9853
0960 2547 4074 5330 6707 8383 9864
1079 2735 4317 5361 6836 8399
1086 2868 4454 5435 7131 8414
1112 2883 4461 5446 7255 8555
1198 3097 4654 5591 7277 8642
1283 3185 4733 5667 7286 8945

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 926158
2nd Prize Rs.7000/- 17750
3rd Prize Rs.3500/-
00518 16421 18539 30969 47682
49141 54483 64649 71383 93709
4th Prize Rs.200/-
0371 1894 2507 2634 2655 3978 5338
5646 6393 9355
5th Prize Rs.100/-
1854 4038 4729 5907 6012 6801 7288
8532 9041 9706
6th Prize Rs.50/-
0014 1819 3561 4868 5871 7178 8564
0080 1828 3567 4964 5903 7240 8749
0089 1829 3626 5209 5950 7252 8834
0152 1907 3754 5212 6024 7296 8840
0408 2048 3761 5242 6169 7594 8892
0564 2059 3767 5343 6182 7608 9334
0694 2205 3870 5586 6230 7610 9415
0745 2562 3956 5616 6271 7730 9721
0962 2635 4238 5689 6293 7879 9887
0974 2879 4356 5691 6396 7892 9929
1151 3022 4374 5703 6661 7966
1226 3097 4534 5711 6761 8148
1407 3158 4795 5810 6804 8380
1491 3230 4800 5837 6979 8405
1788 3332 4804 5867 7157 8411

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:15/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 423142
2nd Prize Rs.7000/- 28238
3rd Prize Rs.3500/-
02967 08976 14384 17662 22689
32966 37348 39685 63450 90593
4th Prize Rs.200/-
0014 0462 0985 3383 6055 6068 6162
9444 9570 9846
5th Prize Rs.100/-
0598 0895 1064 1201 2860 5389 6051
7783 8533 9740
6th Prize Rs.50/-
0117 1406 3372 5046 6351 7363 8788
0158 1413 3687 5161 6461 7395 8822
0159 1641 3700 5298 6503 7499 8892
0392 1723 3780 5309 6709 7630 8988
0421 2150 3861 5399 6831 7739 9135
0456 2309 4022 5648 6983 7762 9268
0483 2355 4209 5844 7027 7767 9487
0519 2885 4210 5885 7071 7770 9857
0541 2902 4270 6062 7092 7812 9903
0552 2976 4548 6079 7116 8101 9939
0657 3060 4707 6100 7212 8277
1091 3169 4787 6118 7308 8299
1204 3225 4856 6145 7341 8308
1316 3238 5025 6182 7342 8540
1333 3255 5028 6303 7360 8628

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 459971
2nd Prize Rs.7000/- 43527
3rd Prize Rs.3500/-
01101 17243 39538 47976 63069
69843 75947 76159 95295 98740
4th Prize Rs.200/-
0584 1112 2421 3992 4838 5468 6655
6664 6934 9054
5th Prize Rs.100/-
1113 1659 2079 2845 5048 5300 5601
5825 6244 9107
6th Prize Rs.50/-
0164 1514 2902 4434 5883 7398 8450
0322 1839 2981 4889 6024 7519 8610
0357 2050 3035 4895 6088 7582 8691
0514 2100 3171 4974 6161 7589 8749
0604 2123 3351 4983 6307 7631 9081
0761 2191 3359 5021 6331 7787 9260
0771 2348 3447 5094 6347 7853 9261
0779 2352 3465 5125 6425 7896 9413
0782 2401 3490 5183 6636 7986 9869
1073 2409 3587 5213 6720 8049 9950
1118 2526 3649 5442 6747 8065
1175 2621 3830 5489 6874 8148
1206 2642 3852 5559 7185 8173
1371 2677 4197 5598 7307 8196
1403 2837 4239 5678 7384 8291

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:15/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 354827
2nd Prize Rs.7000/- 20907
3rd Prize Rs.3500/-
27059 29319 35833 36672 42835
45426 54394 60921 63742 87131
4th Prize Rs.200/-
0893 1191 2846 3803 4985 5403 6262
7762 8301 8607
5th Prize Rs.100/-
0520 0866 0962 2185 2963 5734 5896
6035 6642 8056
6th Prize Rs.50/-
0143 1781 3168 4003 5388 7242 8924
0184 1824 3232 4051 5447 7401 8969
0234 1861 3293 4109 5638 7577 9080
0328 1890 3338 4237 5785 7805 9182
0348 1950 3350 4298 5864 7819 9297
0443 1964 3398 4318 5962 7837 9371
0727 2318 3639 4607 6031 7877 9474
0979 2368 3687 4671 6122 8444 9533
0998 2543 3839 4760 6152 8469 9742
1195 2594 3869 4764 6447 8539 9815
1302 2727 3907 4992 6480 8551
1531 2853 3936 5187 6602 8617
1535 3057 3952 5287 6830 8645
1643 3105 3994 5288 6883 8870
1726 3106 3999 5291 6963 8918

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 783949
2nd Prize Rs.7000/- 68681
3rd Prize Rs.3500/-
05375 09539 14061 28402 33311
61732 63168 73133 76086 90718
4th Prize Rs.200/-
0028 1110 1446 3238 4152 5352 6249
7017 7435 7745
5th Prize Rs.100/-
0296 1326 2422 3089 3499 3595 4922
7632 7931 9339
6th Prize Rs.50/-
0233 1610 2750 4341 6295 7656 8550
0291 1651 2794 4442 6330 7692 8561
0439 1767 2842 4584 6380 7742 8697
0510 1784 2882 4813 6448 7829 8699
0568 1986 2894 5385 6630 7933 8753
0675 2070 2936 5399 6673 7941 8841
0690 2076 3066 5451 6714 8033 8940
1010 2119 3228 5522 6819 8054 9224
1230 2122 3253 5868 7000 8094 9313
1304 2231 3676 5909 7094 8107 9940
1345 2280 3716 5965 7106 8138
1382 2281 3959 6102 7193 8162
1465 2446 4222 6113 7354 8243
1557 2620 4240 6197 7455 8367
1584 2628 4284 6287 7563 8438

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:15/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 125812
2nd Prize Rs.7000/- 69739
3rd Prize Rs.3500/-
34902 49886 51126 53607 66813
73020 77559 79368 80900 91991
4th Prize Rs.200/-
1372 1592 2152 3143 5385 5637 6281
7280 7617 7878
5th Prize Rs.100/-
0202 1060 2034 2494 2753 2810 5218
6657 6969 9353
6th Prize Rs.50/-
0008 1143 2818 4528 6237 7885 8803
0022 1313 3148 4604 6317 7960 8890
0066 1414 3253 4645 6410 8019 8964
0236 1585 3341 4906 6432 8043 9038
0440 1591 3430 4936 6496 8112 9127
0464 1614 3466 4938 6499 8179 9476
0520 1639 3568 4948 6612 8191 9537
0541 1659 3885 5041 7378 8230 9588
0561 1775 3941 5075 7506 8305 9661
0624 1849 4086 5182 7558 8338 9893
0826 1915 4160 5207 7593 8365
0877 2158 4161 5285 7668 8386
1013 2380 4180 5383 7712 8415
1070 2642 4480 5622 7817 8423
1083 2797 4518 5715 7880 8696

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 836632
2nd Prize Rs.7000/- 84551
3rd Prize Rs.3500/-
32456 36797 40023 50323 52481
53795 55578 66271 87162 87210
4th Prize Rs.200/-
2913 3169 3946 5368 5859 6851 7888
7922 9142 9535
5th Prize Rs.100/-
0952 1254 2740 2858 5458 6191 6688
6872 7518 8522
6th Prize Rs.50/-
0183 1430 2985 4511 5712 7063 8891
0277 1507 2989 4764 5813 7094 8911
0339 1593 3078 4821 5874 7527 9201
0388 1668 3231 4893 5886 7579 9231
0422 1750 3244 4921 6108 7646 9249
0557 1920 3504 4964 6167 7663 9348
0694 2014 3734 5126 6262 7714 9564
0786 2233 3770 5169 6324 7917 9592
0881 2286 3824 5177 6479 8036 9665
0945 2379 3861 5297 6522 8231 9806
1077 2518 3927 5402 6535 8606
1091 2623 3938 5434 6638 8622
1107 2824 4049 5479 6679 8630
1186 2828 4219 5618 6865 8676
1370 2895 4259 5619 6985 8784

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:15/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 436939
2nd Prize Rs.7000/- 71614
3rd Prize Rs.3500/-
14716 25225 25937 36347 47228
58308 69609 71323 82434 93503
4th Prize Rs.200/-
2039 2866 3033 4099 5900 8086 8192
8414 8631 9654
5th Prize Rs.100/-
0359 1542 2463 2692 2823 3889 4036
7486 8821 8835
6th Prize Rs.50/-
0057 1522 3584 5199 6183 7382 8684
0117 1528 3950 5239 6206 7429 8845
0273 1623 4194 5253 6277 7465 8883
0337 1663 4247 5263 6380 7504 8931
0491 1988 4292 5444 6402 7506 8939
0607 2044 4305 5455 6415 7590 8958
0775 2103 4452 5480 6494 7965 9281
0912 2357 4546 5508 6535 8152 9374
0960 2555 4577 5524 6700 8188 9409
1050 2804 4612 5526 6846 8189 9419
1085 3015 4660 5545 7053 8245
1132 3061 4839 5694 7054 8362
1273 3182 4901 5760 7107 8530
1340 3348 5066 5780 7130 8570
1357 3388 5104 6006 7157 8601

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 681973
2nd Prize Rs.7000/- 35991
3rd Prize Rs.3500/-
13337 24383 35494 46472 46953
57157 68613 79458 81430 92589
4th Prize Rs.200/-
1494 1582 2312 3190 3397 3591 4672
6329 7537 9596
5th Prize Rs.100/-
0927 2019 5064 6100 6558 6811 7943
8216 8364 9500
6th Prize Rs.50/-
0200 1931 2731 4124 5640 7048 8939
0590 1933 2944 4251 5711 7205 9058
0594 1947 3172 4325 5721 7612 9074
0716 2017 3173 4603 5798 7638 9238
0817 2112 3202 4630 5996 7721 9283
0860 2199 3483 4676 6001 7894 9315
0954 2267 3539 4769 6054 7945 9348
1211 2278 3598 4864 6116 8080 9364
1346 2342 3611 4894 6119 8378 9533
1437 2445 3711 4971 6142 8560 9593
1451 2472 3723 4986 6440 8562
1535 2535 3771 5146 6555 8576
1667 2643 3935 5238 6698 8578
1708 2661 3961 5497 6850 8588
1913 2711 4063 5557 6894 8896



నకిలీ దంత వైద్యుడి వద్ద జప్తు చేసిన వస్తువులు

## నకిలీ దంత వైద్యుడు సహా ఫోర్జరీ సర్టిఫికెట్ తయారీదారుడి అరెస్టు

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** పాతబస్తీలో ఓ నకిలీ దంత వైద్యుడిని, అతనికి ఫోర్జరీ సర్టిఫికేట్‌ను అమ్మిన మరో నేరగాడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి దంత వైద్యం చేసేందుకు అవస రమయ్యే ఉపకరణాలతో పాటు నకిలీ సర్టిఫికేట్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. ఫలక్‌నుమాలోని జుబైల్ కాలనికి చెందిన ఖాజా ముజమిలుద్దీన్ (29) ఇంటర్ ఫెయిల్ అయిన వ్యక్తి. 2016 నుంచి 2020 వరకు నాలుగేళ్ల పాటు మాసాబ్‌టాంక్ వద్ద గల మిస్వాక్ డెంటల్ ఆసుప త్రిలో ఓ వైద్యుడి వద్ద సహాయకుడిగా పనిచేశాడు. ఈ సందర్భంగా దంత వైద్యం గురించి కొంత అవగాహన పెంచుకున్నాడు. దీని తరువాత మలక్‌పేట్‌లోని తన మిత్రుడు సయ్యద్ అబ్దుల్ అస్లాం (23)ని కలిసి తనకు నకిలీ దంత వైద్యుడి సర్టిఫికేట్ ఇప్పించమని కోరగా అందుకు అతను అంగీకరించాడు. కర్నాటక స్టేట్ డెంటల్ కౌన్సిల్ పేరిట బిడిఎస్ ఉత్తీర్ణుడైనట్లు ఖాజా ముజమిలుద్దీన్‌కు అస్లాం నకిలీ సర్టిఫికేట్ ఇచ్చాడు. దీని తరువాత ఖాజా ముజమిలుద్దీన్ శాలిబండలో గల ఆక్సిజన్ డెంటల్ క్లినిక్‌లో దంతవైద్యుడిగా చేరి రోగులను ఏమార్చ సాగాడు.కాగా ఖాజాముజమిలుద్దీన్ వ్యవహారరంపై పక్కా సమాచారం అందుకున్న సౌత్,ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం శుక్రవారంరాత్రి ఖాజా ముజమిలుద్దీన్‌ను అరెస్టు చేసి అంతని బండారాన్ని రట్టు చేశారు. ఈ సందర్భంగా ఇతనితోపాటు అస్లాంను కూడా అరెస్టు చేసివారివద్ద నుంచి నకిలీ సర్టిఫికేట్‌తో పాటు బల్దియా నుంచి అనుమతుల పత్రాలు, రెండు సెల్‌ఫోన్లను. ఇంకొన్ని ఉపకరణాలను జప్తుచేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం శాలిబండ పోలీసులకు అప్పగించారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడి సతీమణికి పోచంపల్లి ఇకత్ చీరను బహూకరించిన ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై15:** తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలకు వ్యాపిస్తున్నది. భారత ప్రధాని నరేంద్రమోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు చందనపు పెట్టెలో చేసిన సితార సంగీత వాయిద్యాన్ని, సరస్వతి విగ్రహాలు కానుకగా అందజేశారు. అలాగే మెక్రాన్ సతీమణి బ్రిగెట్టి(ఆ దేశ ప్రథమ మహిళ)కి చందనం పెట్టెలో తెలంగాణకు చెందిన పోచంపల్లి (చేతితో నేసిన) సిల్క్ ఇకత్ చీరను బహూకరించారు. ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా ఇరు దేశాధినేతలు బహుమతులు ఇచ్చిపుచ్చుకున్నారు. ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా మోడీకి కూడా మెక్రాన్,ఫ్రాన్స్ ప్రధాని పలు బహుమతులను అందజేశారు. కాగా, శుక్రవారం పారిస్‌లో అట్టహాసంగా జరిగిన బాస్టిల్ డే పరేడ్ వేడుకలకు ప్రధాని మోడీ గౌరవ అతిథిగా హాజరైన సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో ప్రధాని మోడీ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఫ్రాన్స్ అత్యున్నత పౌర,సైనిక పురస్కారమైన (గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లీజియన్ ఆఫ్ ఆనర్‌తో మెక్రాన్ ప్రధాని మోడీని సత్కరించారు. అదే విధంగా ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ యేల్ బ్రౌన్-పివెట్‌కు చేతితో అల్లిన పట్టు కశ్మీర్ కార్పెట్‌ను,ఫ్రెంచ్ సెనెట్ ప్రెసిడెంట్ గెరార్డ్ లార్చర్‌కు చెక్కతో చెక్కిన ఏనుగు అంబారిని మోడీ బహూకరించారు. ఇక 20 శతాబ్దంలో ఫ్రెంచ్ సాహిత్యంలోని ముఖ్యమైన నవలను మోడీకి మెక్రాన్ బహుమతిగా ఇచ్చారు.

## గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాల భర్తీకి18 నుంచి పరీక్షలు

**హైదరాబాద్, జులై 15 ప్రభాతవార్త:** భూగర్భ జలశాఖలో ఖాళీగా వున్న గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన పరీక్షల తేదిని టీఎస్‌పిఎస్సీ ఖరారు చేసింది. గెజిటెడ్ కేటగిరి పోస్టులకు జులై 18,19 తేదిల్లో, నాన్‌గెజిటెడ్ పోస్టులకు జులై 20,21 తేదిలలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలన్నీ కంప్యూటర్ బేస్డ్ టెస్టు విధానంలో నిర్వహిస్తామని టిఎస్‌పిఎస్సీ తెలిపింది. గెజిటెడ్ నాన్ గెజిటెడ్ పోస్టుల హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని టిఎస్‌పిఎస్సీ అధికారులు తెలిపారు. పరీక్షా సమయానికి45 నిమిషాల ముందు వరకు హాల్ టికెట్ డౌన్‌లోడ్‌కు అందుబాటులో ఉంటాయని టిఎస్‌పిఎస్సీ వెల్లడించింది.

## 18న పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయం ముట్టడి

### తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

**హైదరాబాద్, జులై 15 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల నియామకం కోసం ఆర్థిక శాఖ వెంటనే అనుమతి ఇవ్వాలని.. టీఆర్‌టీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం నిర్ణయించింది. టెట్ పరీక్ష నిర్వహించి ఏడాది దాటిందని.. అలాగే టీచర్ పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వడంతో టీఆర్‌టీ నోటిఫికేషన్‌పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 18న డీఎస్‌ఈ ముట్టడి చేపడుతున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామెహోహన్‌రెడ్డి తెలిపారు. 80వేల ఉద్యోగాల్లో భాగంగా 15వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గత సంవత్సరం అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించిందని.. కానీ ఇంత వరకు ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నందున, త్వరలో ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున టీఆర్‌టీపై తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ 4 లక్షల మంది అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెట్‌పోస్టులు టీఆర్‌టీ షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని... లేదంటే టెట్ వేసి టీఆర్‌టీకి ఆర్థిక శాఖ ఆమోదం ఇచ్చి ఎన్నికల కోడ్‌లోపే నోటిఫికేషన్‌ను జారీ చేయాలని రామెహోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విలీనం కోసం వైఎస్‌ను హరీశ్ కలిశాడు

### వైఎస్ బతికుంటే టీఆర్‌ఎస్ కాంగ్రెస్‌లో విలీనం చేసేవాడు: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ జులై 15 ప్రభాతవార్త :** తెలంగాణ మంత్రి హరీష్‌రావుపై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో మొదటి ఏక్‌నాథ్ షిండే హరీష్‌రావు అని, వైఎస్ ఆర్ బతికి ఉంటే హరీష్‌రావు టీఆర్‌ఎస్ పార్టీని ఎపుడో కాంగ్రెస్‌లో విలీనం చేసేవారు,వైఎస్‌ఆర్ రబ్బులంద కార్యకర్తల తర్వాత పార్టీలో చేరదానికి హరీష్ ముహూర్తం పెట్టుకున్నారు. టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయ స్థానం కోసం వెళ్లినట్టు ఇంటలిజెన్స్ అప్పట్లో సమాచారం అందింది. ఎవరులేకుండా హరీష్‌రావుఒక్కరే వైఎస్‌ను కలిశారని రేవంత్ వ్యాఖ్యానించారు.

## 61 మంది పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి రాష్ట్రావతరణ పతకాలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్ర అవతరణ దినం సందర్భంగా ప్రతీ ఏడాది జూన్ నెలలో సర్కారు పోలీసు, అగ్నిమాపక సిబ్బందికి ప్రకటించే పలు రకాల పతకాలు ఈ ఏడాది 661 మందికి దక్కింది. ఇందులో తెలంగాణ శౌర్య పతకం తొమ్మిది మందికి, మహోన్నత సేవా పతకం 12 మందికి, ఉత్తమ సేవా పతకం 97 మందికి, కఠిన సేవా పతకం 58 మందికి, సేవా పతకం 485 మందికి దక్కింది.

కాగా ఇందులో తెలంగాణ శౌర్య పతకం దక్కిన వారికి నెలకు 500 రూపాయల ప్రోత్సాహంతో పాటు ఒక వేయి రూపాయల రివార్డు, మహోన్నత సేవా పతకం దక్కిన వారికి 40 వేల రూపాయల రివార్డు, ఉత్తమ సేవా పతకం దక్కిన వారికి 30 వేల రూపాయల రివార్డు, కఠిన సేవా పతకం, సేవా పతకం దక్కిన వారికి 20 వేల రూపాయల రివార్డు ఇస్తారు. వచ్చే ఉగాది నాడు జరిగే పంద్రాగస్టు వేడుకల్లో వీ రికి ఈ అవార్డులు ప్రదానం చేస్తారు.

# యాదాద్రికి ఎంఎంటిఎస్ సరే..శంషాబాద్ విమానాశ్రయానికి ఎప్పుడు?

## రాష్ట్ర సర్కారు ఎంఎంటిఎస్ ప్రకటించినా మౌనం వీడని కేంద్రం

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైష్ణవ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదాద్రికి ఎంఎంటిఎస్ రైలు నడిపేందుకు కేంద్రం సన్నాహాలు చేయడం శుభపరిణామంగా చెప్పాలి. అయితే దశాబ్దంన్నర కాలంగా శంషాబాద్ విమానాశ్రయానికి కలగా మారిన ఎంఎంటిఎస్ రైలు గురించి కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడంపై విమానరంగ ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేయసాగారు. యాదాద్రి పుణ్యక్షేత్రంతో పోలిస్తే శంషాబాద్ విమానాశ్రయానికి రాకపోకలు సాగించే ప్రయాణీకుల సంఖ్య ఎక్కువగా వుండడం తెలిసిందే. శంషాబాద్ విమానాశ్రాయానికి ఎంఎంటిఎస్ రైలు ఏర్పాటు చేస్తామని విమానాశ్రయం శంకుస్థాపన సమయంలో, ప్రారంభోత్సవ సమయంలో కేంద్రం ప్రకటించినా ఇది ఇప్పటికీ అమలు కాలేదు. శంషాబాద్ మార్గంలో ప్రస్తుతం డబ్లింగ్ పూర్తవడంతో ఉందానగర్‌గా పిలిచే శంషాబాద్ రైల్వే స్టేషన్ నుంచి కేవలం తొమ్మిది కిలోమీటర్ల దూరంలో వున్న విమానాశ్రయానికి కొత్తగా రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే విమానాశ్రయ ప్రయాణీకుల ఎంఎంటిఎస్ కల నెర వేరినట్లవుతుంది.

భారత విమానయాన రంగంలో అనూహ్యంగా తెరపైకి వచ్చి స్వల్ప వ్యవధిలోనే ప్రపంచ స్థాయి విమానాశ్రయంగా పేరొందిన శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎంఎంటిఎస్ రైలు ప్రాజెక్టు పెండింగ్ జాబితా నుంచి మోక్షం లభించడం లేదు, ఒకప్పుడు బేగంపేట్ విమానాశ్రయం హైదరాబాద్ మధ్యలో వుండడంతో విమానా యాన ప్రయాణీకులకు రవాణా ఖర్చులు కలిసి వచ్చేవి. అయితే బేగంపేట్ విమానాశ్రయం పెరిగిన విమానాయన ప్రయాణీకుల రద్దీని తట్టు కోలేకపోవడంతో 2008లో శంషాబాద్‌లో రాజీవ్ గాంధీ విమానాశ్ర యాన్ని ఏర్పాటు చేశారు. ఈ విమానాశ్రయం బెంగళూరు జాతీయ రహదారిపై గల శంషాబాద్ గ్రామంలో ఏర్పాటు కాగా ప్రధాన రహదారికి, శంషాబాద్ రైల్వే స్టేషన్‌కు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో వుండడంతో అక్కడి నుంచి విమానాశ్రయానికి రాకపోకలకు ప్రయాణీకులు నేటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే శంషాబాద్ విమా నాశ్రయం వరకు ఎంఎంటిఎస్ రైలు మార్గం లేదా మెట్రో రైల్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని చాలా కాలం నుంచి విమానాయాన ప్రయాణీకులు కోరుతున్నారు. ప్రస్తుతం జంట నగరాలలో ఫలక్‌నుమా వరకు ఎంఎంటిఎస్ రైలు




నడుస్తోంది. ఈ మార్గంలో డబుల్‌లైన్ వుండడంతో పాటు విద్యుత్ వ్యవస్థ అందుబాటులో వుండడం ఇందుకు కారణంగా చెప్పాలి.

ఇదిలావుండగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎంఎంటిఎస్ రైలు ప్రాజెక్టు ఏర్పాటు విషయంలో కేంద్రం మొదటి నుంచి మౌనంగా వుండడంపై విమర్శలు వున్నాయి. వాస్తవానికి విమానాశ్రయం ప్రారంభమైన 2008లోనే ఇది ఏర్పాటు కావాల్సి వున్నా ఎలాంటి కారణాలు లేకుండానే వాయిదా పడుతూ వస్తోంది. చి వరగా శంషాబాద్ మార్గంలో రైల్వే లైన్ డబ్లింగ్ పనుల పేరిట వాయిదా పడ్డా ఇది కూడా పూర్తయిన తరువాత కూడా ప్రాజెక్టుకు మోక్షం లభించలేదు. కేవలం తొమ్మిది కిలోమీటర్ల దూరం వరకు కొత్తగా రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే శంషాబాద్ విమానాశ్రయం వరకు ఎంఎంటిఎస్ రైలు వచ్చే వీలుంది. దీంతో విమానారంగ ప్రయాణీకు లు అతి తక్కువ ఖర్చుతో నేరుగా సికింద్రాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు అర గంట నుంచి గంట వ్యవధిలోనే చేరుకునే వీలుం టుంది. ఈ ప్రాజెక్టు కోసం భూమిని ఉ చితంగా ఇస్తామని, నిర్మాణ వ్యయంలో 50 శాతం ఇస్తామని రాష్ట్ర సర్కారు చెప్పినా కేంద్రం అదిగో... ఇదిగో...అనడం విశేషం. ఆదాయం ఎక్కువగా వుండే మార్గాలలో రైళ్లను ఏర్పాటు చేయడంలో ముందుండే రైల్వే శాఖ శంషాబాద్ విమానాశ్రయం వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు విషయంలో సరైన విధంగా వ్యవహరించలేదని నిపుణులంటున్నారు.

ఇదే సమయంలో ఈ మార్గంలో రోడ్డు రవాణాపై ఒత్తిడి తగ్గే వీలుంటుందని, కాలుష్య బెడద కూడా తీరుతుందని వారంటున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చే ప్రయాణీకుల్లో 80 శాతం మంది క్యాబ్‌లతో పాటు సొంత వాహనాలను వాడుతుండగా ఎంఎంటిఎస్ ఏర్పాటయితే వీరంతా రైలు సర్వీసును వాడుకునే వీలుంది.

## హిమాయత్‌నగర్‌లో ఎటిఎం దోపిడిపై వీడిన మిస్టరీ

# నలుగురు కేరళ నేరగాళ్ల పట్టివేత



హిమాయత్‌నగర్ ఎటిఎం కేంద్రం వద్ద జరిగిన దోపిడి కేసులో పట్టుబడ్డ నలుగురు నిందితు లు, వారి వద్ద జప్తు అయిన కారు, నగదు.

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** నగరంలోని హిమాయత్‌నగర్‌లో గల పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎటిఎం వద్ద ఈ నెల మూడవ తేదీన జరిగిన భారీ దోపిడి కేసు లో మిస్టరీ వీడింది. ఈ సందర్భంగా దోపిడికి పాల్పడ్డ కేరళకు చెందిన నలుగురు నిందితులతో పాటు మూడు లక్షల 25 వేల రూపాయల నగదు, దోపిడి సమయంలో వాడిన కారు, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. ఈ నెల మూడవ తేదీన సాయంత్రం ఐదు గంటల సమయంలో ఎటిఎంలో ఏడు లక్షల రూపాయల నగదు డిపాజిట్ చేసేందుకు వచ్చిన వ్యక్తిపై నలుగురు దుండగులు పెప్పర్ స్ప్రే చల్లి అతని వద్ద గల నగదును దోచుకోవడం తెలిసిందే. దీనిపై బాధితుడు నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదయ్యింది. కాగా దీనిపై రంగంలో దిగిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, దోమల్‌గూడ పోలీసులు దోపిడి జరిగిన ప్రాంతాన్ని సందర్శించి సమీపంలోని సిసి కెమెరాలను పరిశీలించి కొంత క్లూ సేకరించారు. దీని ఆధారంగా ఈ దోపిడికి పాల్పడింది కేరళలోని కాలికట్‌కు చెందిన తస్నీఫ్ అలీ అలియాస్ తస్నీఫ్ (24) (ఇతను మొబైల్ టెక్నిషియన్), కోచికి చెందిన మహమ్మద్ సహద్ టివి అలియాస్ సహద్ (26) (ఇతను ప్రైవేటు ఉద్యోగి), వయనాడ్‌కు చెం దిన తనీష్ బరిక్కల్ (23) (ఇతను టాక్స్ కన్సల్‌ట ంట్‌గా వున్నాడు), కాలికట్‌కు చెందిన అబ్దుల్ ముహెస్ టిఎం (23) (ఇతను మొబైల్ టెక్నిషియన్)గా తేలింది. వీరంతా కారులో హైదరాబాద్‌కు వచ్చి ఎటిఎంల వద్ద రె క్కీ నిర్వహించి పక్కాగా హిమాయత్‌నగర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకు వద్ద కాపుకాసి సాయంత్రం వేళ దోపిడికి పాల్పడ్డారు. నిందితుల గురించి సమాచారం సేకరిం చిన పోలీసులు వీరిని శుక్రవారం నాడు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి దోపిడి సొత్తులో మూడు లక్షల 25 వేల రూపాయల నగదు, పెప్పర్ స్ప్రే, ఒక కారు, మరో బైక్, నాలుగు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం దోమల్‌గూ పోలీసులకు అప్పగించారు.

## గాంధీ భవన్‌లో ఆందోళన చేస్తే చర్యలు

### కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్‌రెడ్డి హెచ్చరిక



**హైదరబాద్ జులై 15 ప్రభాతవార్త :** గాంధీ భవన్‌లో ఆందోళనలు చేసే క్రమ శిక్షణ పరమై చర్యలు తీసుకుంటామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. గత కొద్ది రోజులుగా పార్టీ పదవుల్లో అన్యాయం జరుగుతోందంటూ కొందరు నాయకులు గాంధీభవన్‌లో ఆందోళనలు చేస్తూ వస్తున్నారు. శనివారం గాంధీభవన్‌కు రేవంత్‌రెడ్డి వచ్చేసరికి ఆలేరు నియోజ కవర్గం తురకపల్లికి చెందిన కొందరు ఆందోళన చేస్తూ కనిపించారు.రేవంత్ వారి వివరాలు తెలుసుకొని తీవ్రంగా స్పందించారు. ఆలేరు నియోజకవర్గంలో 8మండలాలకు ఏడు మండల అధ్యక్షులను బీర్ల ఐలయ్య ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డికి అనుకూలంగా ఉన్నవారినే నియ మించిన విషయాన్ని రేవంత్ గుర్తు చేశారు.ఒక మండలం మహిళకు ఇవ్వడాన్ని వ్యతిరేకించడం ఏంటనీ ఆయనప్రశ్నించారు.తక్షణమే ఆందోళన విరమిం చకపోతే సస్పెండ్ చేస్తా అని హెచ్చరించారు. ఆందోళనవిరమించని వారిపేర్లు సేకరించాలని గాంధీ భవన్ ఇంచార్జి పిసిసి ఉపాధ్యక్షుడు కుమార్ రావును ఆదేశించారు. శంకర్‌నాయక్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశించారు. గాంధీభవన్ మెట్లపై ధర్నాలు చేస్తే సస్పెండ్‌లే ఉంటాయని రేవంత్ స్పష్టంచేశారు. పార్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని టిపిసిసి క్రమశిక్షణ కమిటి అధ్యక్షుడు చినానరెడ్డికి రేవంత్ సూచించారు. కమిటీ నియామకాలలో అభ్యంతరాలు ఉంటే పార్టీ ఆర్గనైజింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, వేమ నరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేయాలని సూచించారు.

**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
hmda
4వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్సు, అమీర్‌పేట, హైదరాబాద్.
**HMDA చట్టం, 2008 యొక్క 15(4) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన**
(G.O.Ms.No.100 MA & UD విభాగం, తేది: 22.06.2023)
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2008 (2008 యొక్క చట్టం నం.8) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్ సెక్షన్ (1)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ, G.O.Ms.No.288 MA & UD తేది 03.04.2008 ప్రకారం సదరు సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1)చే అవసరమైనట్టుగా అనుమతింపబడి ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్‌లో ఉద్దేశించబడిన భూమి వినియోగానికి సంబంధించి ప్రభుత్వం ఇందుమూలంగా దిగువ పేర్కొన్న మార్పు చేస్తోంది.
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్-గండి మైసమ్మ మండలం బౌరంపేట గ్రామం యొక్క సర్వే నం.171(P)లోని ఆ స్థలం 6349.11 చ.మీ. విస్తీర్ణం కలిగినది, G.O.Ms.No.288 MA & UD తేది 03.04.2008 ప్రకారం ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్ అనుమతి పొందిన ప్రకారం ఏదైతే ప్రస్తుత కన్సర్వేషన్ వినియోగ జోన్‌గా అధికారయుతంగా నిర్దేశింపబడినదో అది నివాస వినియోగ జోన్‌గా మార్పు నిర్దేశింపబడినది. వెబ్‌సైట్‌లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in//లో పై సంబంధిత వివరాలు అందుబాటులో ఉన్నాయి.
DIPR.No.4324-PP/CL/Advt/1/2023-24, తేది: 15.07.2023 సం/- మెట్రోపాలిటన్ కమిషనరు తరఫున, HMDA

## నేడు ఎంసెట్-2023 మొదటి విడత సీట్ల కేటాయింపు

### 75,172 మంది ఆప్షన్లు
### రాష్ట్రంలో 10,07,039 ఇంజనీరింగ్ సీట్లు
### అందులో 76,359 సీట్లు కన్వీనర్ కోటాలో భర్తీ
### 138 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు గుర్తింపు.. వాటిలో 88,972 సీట్లు

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** తెంగాణ ఎంసెట్-2023 కౌన్సెలింగ్‌లో భాగంగా నేడు మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 75,172 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారికి సీట్లను కేటాయించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఇంజనీరింగ్‌లో 1,07,039 సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. వాటిలో కన్వీనర్ కోటాలో 76,359 సీట్లను భర్తీ చేయనున్నారు. మిగిలిన సీట్లు యాజమాన్య కోటాలో భర్తీ చేసుకోనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 138 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు గుర్తింపును ఇచ్చారు. వాటిలో 88,972 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రభుత్వ, యూనివర్సిటీ, యూనివర్సిటీ కాన్‌స్టిట్యూయంట్ కాలేజీలు 16 ఉండగా.. వాటిలో 4773 సీట్లు అందుబాటులో ఉంటాయి. రాష్ట్రంలో 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1386 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో 173 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కలిపి 1,07,039 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 76,359 సీట్లు కన్వీనర్ కోటాలో సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 12 వరకు 75,172 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. సీట్ల కేటాయింపు అనంతరం సీటు పొందిన విద్యార్థులు 16 నుంచి 22 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అకాశం కల్పించారు. సెకండ్ ఫేజ్‌ను జులై 24, 25 తేదిల్లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం. 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 24 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం. జులై 31న సీట్ల కేటాయింపు చేస్తారు.

**భారత ప్రభుత్వం**
**రైల్వేల యొక్క మంత్రిత్వ శాఖ**
PUB/0779
**పత్రికా ప్రకటన**
గుంటూరు డివిజన్ గుంటూరు-పగిడిపల్లి యొక్క బొమ్మాయిపల్లి మరియు పగిడిపల్లి స్టేషన్‌ల మధ్య 07.07.2023న 11.30 గం.ల వద్ద రైలు నం.12703 హౌరా-సికింద్రాబాద్ ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో అగ్ని ప్రమాదానికి సంబంధించిన ఉన్నత స్థాయి విచారణ చురుకుగా నిర్వహించబడుతోంది.
ఆ ప్రమాద సంఘటన రోజున ఆ రైలులో ప్రయాణం చేసిన ప్రయాణీకులు, 17.07.2023 నుండి 21.07.2023 (ఉ.9.30 గం. నుండి సా.06.00 గం. మధ్య) సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం, 2వ అంతస్తు వద్ద PCSO యొక్క కార్యాలయంలో విచారణకు హాజరు కావలసినదిగా లేదా వారికి తెలిసి అందుబాటులో ఉన్న ఏవైనా సమాచారాన్ని ఇ-మెయిల్ (csoscr@ymail.com)/ వాట్సాప్ (9701370736 / 9701370745) ద్వారా పంపవలసినదిగా అభ్యర్థిస్తున్నాము. విశ్వసనీయ సమాచారానికి తగినంతగా అవార్డు ఇవ్వబడుతుంది.
A1090 **CPRO, దక్షిణ మధ్య రైల్వేచే జారీ చేయబడినది**

## ఆర్‌ఏఎస్‌సీఐతో కళాశాల విద్య, యూనివర్సిటీల త్రైపాక్షిక ఒప్పందం

### డిగ్రీలో ప్రవేశ పెట్టిన సెక్టార్ స్కిల్ కోర్సులపై ఎంవోయూ

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రీటేలర్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఆర్‌ఏఎస్‌సీఐ)తో కళాశాల విద్య మరియు రాష్ట్ర విశ్వవిద్యాలయాలు త్రైపాక్షిక ఒప్పందాన్ని చేసుకున్నాయి. ఈ ఒప్పందంలో భాగంగా దోస్త్ ద్వారా డిగ్రీ స్థాయిలో ప్రవేశ పెట్టిన సెక్టార్ స్కిల్ కోర్సులకు సంబంధించి ఆర్‌ఏఎస్‌సీఐ వారితో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ విద్యా సంవత్సరం బీబీఏలో ప్రారంభిం చనున్న రీటేలింగ్, లాజిస్టిక్స్, హెల్త్ కేర్, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ, బీఎస్సీలోని అగ్రికల్చర్, క్వాలిటీ కంట్రోల్, ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ, ఫార్మా సేల్స్, బీఏలో ఫ్యాషన్ డిజైన్ కోర్సుల్లో ఒప్పందాన్ని అమలు చేయనున్నారు. ఈ కోర్సులను ప్రారం భించిన కాలేజీల కోర్సు కోఆర్డినేటర్లకు శనివారం ఒరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్య శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, మాట్లాడుతూ బీబీఏ రీటేలింగ్ కోర్సు ద్వారా విద్యార్థులకు భవిష్యత్‌లో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ..ఈ కోర్సుల్లో భాగంగా విద్యార్థులకు వేతనంతో కూడిన శిక్షణను అందించనున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మాట్లాడుతూ ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు చక్కని నైపుణ్యాలు అలవడతాయని, ఇండస్ట్రీలో పనిచేసిన అనుభవం ద్వారా మంచి ఉపాధి పొందుతారని తెలిపారు. విద్యార్థులు సైతం ఈ కోర్సు పట్ల ఎక్కువ మక్కువ చూపిస్తున్నారని.. ఈ కోర్సులను ఈ విద్యాసంవత్సరం నుంచి తెలంగానలో డిగ్రీస్థాయిలో ప్రవేశ పెట్టడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సుకు సంబంధించిన విద్యా ప్రణాళిక ఖరారు, ఇతర అంశాలపై చర్చ జరిగిందన్నారు. చర్చల్లో భాగంగా ఆయా కాలేజీల ప్రిన్సిపాల్స్ మరియు కోఆర్డినేటర్స్ అనేక రకాల సందేహాలను నివృత్తి చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఏఎస్‌సీఐ ఎగ్జిక్యూటీవ్ హెడ్ జేమ్స్ రాఫెల్ సంబంధిత అధికారులు చందా వడ్డే, కాలేజియేట్ జాయింట్ డైరెక్టర్ యాదగిరి, రాజేంద్రసింగ్, ఉస్మానియా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణతోపాటు కాకతీయ, పాలమూరు, శాతవాహన, తెలంగాణ, జేఎన్‌టీయూ హెచ్ రిజిస్ట్రార్లు పాల్గొన్నారు.

## భారీగా డిప్యూటీ కలెక్టర్లకు స్థానచలనం

**హైదరాబాద్, జులై 15 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం 52 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లను శనివవారం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న వారికి పోస్టింగ్‌లు ఇవ్వడంతోపాటు 13 మంది స్పెషల్ గ్రేడ్ , డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం వద్దే రిపోర్టు చేయాలని సూచించింది. ఎన్నికలతో ప్రత్యక్ష సంబంధం ఉండే అధికారులు మూడేళ్ళకు మించి ఆయా ప్రాంతాల్లో పనిచేయరాదనే నియమానుసారంగా ఈ బదిలీలు జరుగుతున్నాయి. ఈనెల 31లోగా బదిలీలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ 52 మందికి స్థానచలనం కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కొత్తగాపోస్టింగ్ ఇచ్చిన 39మంది అధికారులలో ఏడుగురు పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నారు.

## రాజకీయ సాధికారతను సాధించడమే బిసిల ఏకైక లక్ష్యం


ప్లీనరీలో అభివాదం చేస్తున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు

**హైదరాబాద్ (మన్సూరాబాద్),జూలై 15 ప్రభాతవార్త :** తెలంగాణలో 2023 చివర్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల రాజకీయ సాధికా రతను సాధించడమే ఏకైక లక్ష్యంగా ఎల్‌బినగర్ మన్సూరాబాద్‌లోని కెబిఆర్ కన్వెన్షన్‌లో శనివారం బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన బీసీల రాజకీయ ప్లీనరీని నిర్వహిం చారు. మొదటగా బహుజన పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేదికమీద ఉన్న నేతలంతా అభివాదం చేస్తూ తమ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జస్టిస్ ఈశ్వరయ్య, మాజీ ఎంపీ బీజేపీ రాష్ట్ర నాయకులు బూర నర్సయ్యగౌడ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, ఎంబిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిసి కమిషన్ సభ్యులు ఉపేందర్, విద్య,వైద్య మౌలిక సదుపాయాల కమిటి మాజీ ఛైర్మన్ నాగేందర్ లు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్, కత్తి వెంకటస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా జాతీయ బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ. అస్థిత్వాన్ని కాపాడుకుంటూ నీతి, నిజాయితీ, నిబద్ధతతో సంఘటితంగా పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చన్నారు. అనంతరం జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.... జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారమే లక్ష్యం గా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. "ఓటు మనదే.. సీటు మనదే మెమెంతో మాకంత" అనే నినాదంతో ఈ ప్లీనరీని నిర్వహిస్తున్నామని, రాజకీయ అధికారం కోసం రాజీలేని పోరాటం నిర్వహిస్తామని చెప్పారు. వచ్చే ఆగస్టు 3వ వారంలో 5 లక్షల మందితో హైదరాబాద్‌లో సింహ గర్జన సభను నిర్వహిస్తామని జాజుల అన్నారు. రాష్ట్రంలో 60 మంది బీసీలను ఎమ్మెల్యేలనుగా చూడాలని ఉందని, ఇందుకు బిసి సంక్షేమ సంఘం రాజకీయాలను శాసించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తుందని, 60వ ఎమ్మెల్యేగా తాను అసెంబ్లీలో అడుగుపెడుతానని శ్రీనివాస్ గౌడ్ తన మనసులోని మాటను బయటపెట్టారు. అదే విధంగా బూర నర్సయ్యగౌడ్, తాదూరి శ్రీనివాస్, డాక్టర్ విశారదన్ మహారాజ్, మందకృష్ణ మాదిగ, డాక్టర్ చెరుకు సుధాకర్‌లు మాట్లాడుతూ.... రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్ చారి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ, వడ్డే జానయ్య, బిసిల సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు సింగం నగేష్, వజీర్ ప్రకాష్ గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, పిల్లి రామరాజు యాదవ్, నాయకులు గురిజ నర్సింహా, నర్సింహా నాయక్, పాలకూరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**ఈశాన్య రైల్వే** టెండర్ ప్రకటన నం: 07 తేది: 14.07.23
Website : www.ner.indianrailways.gov.in, Email : cos@ner.railnet.gov.in
ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా టెండర్‌లకు ఆహ్వానం
ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, ఈశాన్య రైల్వే, గోరఖ్‌పూర్-273012 వారు, భారత రాష్ట్రపతి తరఫున ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా దిగువ పేర్కొన్న ఐటమ్‌ల సరఫరాకు టెండర్లు కోరుతున్నారు. ఐటమ్‌ల యొక్క పూర్తి వివరణ మరియు ఇతర నిబంధనలు వెబ్ సైట్ www.ireps.gov.in పై అందుబాటులో ఉన్నాయి.

| ఐటమ్ నం. | టెండర్ నం. | గడువు నాటికి | స్టోర్స్ యొక్క సంక్షిప్త వివరణ | సేకరణ కొరకు రిజర్వ్‌డు అయినది |
|---|---|---|---|---|
| 1 | 22232048 | 11/09/23 | ఎయిర్ స్ప్రింగ్ అసెంబ్లీ వగైరా | RDSO |
| 2 | 22232103 | 06/09/23 | ఇంటర్ కార్ గ్యాంగ్‌వే బ్రిడ్జి వగైరా | — |
| 3 | 22220260A | 04/09/23 | ICF కు కోట్ హుక్ వగైరా | — |
| 4 | 29221028B | 04/09/23 | వైరింగ్ సెట్ కంప్లీట్ వగైరా | — |
| 5 | 22231107 | 04/09/23 | ప్రైమరీ వెర్టికల్ డ్యాంపర్ వగైరా | RDSO |
| 6 | 22220229B | 31/08/23 | డబుల్ యాక్టింగ్ హైడ్రాలిక్ వగైరా | MCF.ICF.RCF. |
| 7 | 22230332 | 30/08/23 | సైడ్ ఫ్రేమ్‌కీ వగైరా | --- |
| 8 | 26225142A | 30/08/23 | PSC తయారీ మరియు సరఫరా వగైరా | RDSO |
| 9 | 30231161C | 29/08/23 | మోటార్ రక్షణ సర్క్యూట్ వగైరా | --- |
| 10 | 24231036 | 22/08/23 | బేరింగ్ బ్రాకెట్ (PE) వగైరా | CLW |
| 11 | 28230505A | 21/08/23 | రెడీ మిక్స్‌డ్ పెయింట్ వగైరా | --- |
| 12 | 21230104 | 17/08/23 | సెర్వోప్లెక్స్ SHC-120 గ్రీస్ వగైరా | CLW |
| 13 | 24231240 | 17/08/23 | డిజిటల్ నాచ్ ఇండికేటర్ వగైరా | CLW |
| 14 | 24231108 | 17/08/23 | 1.25" (1.25 అంగుళం) యాంగిల్ కాక్ వగైరా | CLW |
| 15 | 22231705 | 14/08/23 | గ్రావిటీ కాక్ 1/2" క్రోమ్ ప్లేటెడ్ వగైరా | --- |
| 16 | 22231468 | 14/08/23 | కాస్ట్ స్టీల్ బోల్‌స్టర్ వగైరా | RDSO |
| 17 | 22221319 | 14/08/23 | POH కిట్ ఫర్ KE మేక్ వగైరా | ICF |
| 18 | 23235013 | 14/08/23 | MS ISHB - 200 x 200 mm వగైరా | --- |
| 19 | 24231239 | 14/08/23 | సబ్ కిట్ IOH-2A వగైరా | --- |
| 20 | 22221929A | 14/08/23 | పార్కింగ్ బ్రేక్ ఐటమ్ యొక్క కిట్ వగైరా | ICF |
| 21 | 30230436D | 14/08/23 | హై ఓల్టేజ్ HRC ఫ్యూజ్ DIN టైప్ వగైరా | --- |
| 22 | 24231064 | 14/08/23 | యాంగ్యులర్ కాంటాక్ట్ స్ప్రింగ్ వగైరా | --- |
| 23 | 29235023A | 14/08/23 | సెట్ ఆఫ్ బూమ్ వగైరా | --- |
| 24 | 26225079A | 12/08/23 | మెటల్ లైనర్ యొక్క తయారీ మరియు సరఫరా వగైరా | --- |
| 25 | 22231066 | 11/08/23 | లోయర్ స్ప్రింగ్ బీమ్ (16T) వగైరా | MCF.ICF.RCF. |
| 26 | 22231994 | 11/08/23 | డ్రా మరియు బఫ్ గేర్ వగైరా | RDSO |
| 27 | 22231333 | 11/08/23 | రబ్బర్ స్ప్రింగ్ ఫర్ డ్రాగేర్ వగైరా | ICF |
| 28 | 22231770 | 10/08/23 | హోస్ కప్లింగ్ సపోర్ట్ వగైరా | --- |
| 29 | 24231252 | 09/08/23 | CGR కాంటాక్ట్ వగైరా | --- |
| 30 | 22231008 | 08/08/23 | స్థాపించడం లీవర్ అసెంబ్లీ వగైరా | RDSO |
| 31 | 22231191 | 07/08/23 | అల్ స్టామ్‌కు రబ్బర్ స్ప్రింగ్ వగైరా | MCF.ICF.RCF. |
| 32 | 29225050B | 07/08/23 | FRP ట్రాక్ లెడ్ జంక్షన్ బాక్స్ వగైరా | --- |
| 33 | 33230088 | 07/08/23 | పోర్సిలైన్ 9 టన్ ఇన్సులేటర్‌లు వగైరా | CORE |
| 34 | 22231101 | 07/08/23 | బ్రేక్ కాలిపర్ యూనిట్ లేవరేజ్ వగైరా | --- |
| 35 | 26235069 | 07/08/23 | కట్టింగ్ చైన్ కార్బైడ్ వగైరా | --- |
| 36 | 2222I058A | 07/08/23 | లావటరీ తలుపు పూర్తి వగైరా | MCF.ICF.RCF. |
| 37 | 30221167 | 02/0823 | మోటార్ రక్షణ సర్క్యూట్ వగైరా | --- |
| 38 | 21230041 | 01/08/23 | ఇన్‌హిబిటెడ్ మినరల్ ఇన్సులేటింగ్ వగైరా | CORE |
| 39 | 28220723A | 01/08/23 | ఫాగ్ సిగ్నల్ డిటోనేటింగ్ వగైరా | --- |
| 40 | 30231233 | 31/07/23 | రెక్టిఫైయర్-కం-రెగ్యులేటర్ వగైరా | --- |

CPRO/S - 43 ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, N.E. రైల్వే, గోరఖ్‌పూర్.
ప్రయాణీకుల ఏ సౌకర్యాలకైనా మొబైల్ నం: 09794845955 పై SMS ఫిర్యాదు చేయండి.
రైలు పై కప్పు పైన మరియు ఫుట్ బోర్డ్స్ పైన ఎన్నడూ ప్రయాణం చేయవద్దు

భూమి నుంచి అంత రిక్షంలోకి కేవలం 16 నిమిషాల వ్యవధిలోనే వెళ్లిన ఉపగ్రహం భూభ్రమణం 24 రోజులు చేయాల్సి ఉంది. ఆ తర్వాత చంద్రకక్ష్యలో 17రోజులు పరిభ్రమించాల్సి ఉంది. అనంతరం అసలు సిసలైన జాబిలి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ఇదంతా 41 రోజుల పరిశోధనలతో ముగిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటి నుంచే ఉపగ్రహాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూకేంద్రాల నుంచి దాని గమనాన్ని నిర్దేశిస్తున్నారు. ఇంత దూరం ఎంతో భారమైనప్పటికీ దీన్ని 'భలేమంచి చౌకబేరంగా' కొందరు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇతర దేశాలు ఇంకా తక్కువ కాలంలోనే తమ ఉపగ్రహాలను చంద్రునిపైకి పంపుతున్నాయని కొందరు లెక్కలు తేలుస్తున్నప్పటికీ భారత్‌కు ఉన్న వనరులను బట్టి గ్రహాలపై పరిశోధనల్లో ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తున్న మన ఇస్రోఈ మార్గాన్నే దగ్గరదారిగాభావించకతప్పదు. చంద్రయాన్-3 ఉపగ్రహంలోని ల్యాండర్, రోవర్‌అనే శక్తివంతమైన పరికరాలు ఆగస్టు 23లేదా 24తేదీలలో చంద్రుని దక్షిణధ్రువంపై క్షేమంగా దిగి 14రోజుల పాటు పరిశోధనలు జరపాల్సి ఉంది. వాస్తవానికి అది జరిగినప్పుడే మన ప్రయోగంలో పూర్తివిజయం సాధించినట్లు లెక్క వేయాల్సి ఉంది. అయితే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేర్చిన క్షణాల్లోనే దేశ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తల్లో ఉత్సాహం ఇనుమడించింది. ఈసారి గతంలోలాగా కాకుండా జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి తీరుతుందని దేశ ప్రజల్లో గట్టి నమ్మకం ఏర్పడింది.



# ప్రయోగం ముగిసింది.. ప్రయాణం మిగిలింది

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగం దిగ్విజయంగా ముగిసింది. ఇక దాని ప్రయాణం మిగిలి ఉంది. సుమారు మూడు లక్షల 84 వేల కిలోమీటర్ల దూరం చంద్రయానం జరగాల్సి ఉంది. 41 రోజుల తర్వాత జాబిలిపై పరిశోధనలకు సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే అంతర్జాతీయంగా మన ఇస్రోకు పెద్దపేరు వస్తుంది. గత వారంరోజులుగా భారత దేశంలోని అన్ని భాషల పత్రికలు, మీడియా, సోషల్ మీడియా అనే తేడాలేకుండా చంద్రయాన్-3 మీద ఎన్నో ఆసక్తికర కథనాలు ప్రచురించడం, చూపించడం, వినిపించడం జరిగింది. మన బాహుబలి రాకెట్ శుక్రవారం చంద్రయాన్-3ని కేవలం 16 నిమిషాల 6 సెకన్ల వ్యవధిలో వడివడిగా అంతరిక్షానికి మోసుకెళ్లింది. భూమికి 170 కిలో మీటర్ల తక్కువ దూరం, 36,500 కిలోమీటర్ల ఎక్కువ దూరంలో నిర్దేశిత దీర్ఘ వృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టింది. శ్రీహరికోట నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లిన రాకెట్లలో ఇది 89వది. ఎల్‌విఎం3-ఎం4 పేరుతో ఈ బలశాలి అయిన రాకెట్‌ను ఇస్రోశాస్త్రవేత్తలు రూపొందించారు. అంతకుముందు జిఎస్‌ఎల్‌వి మార్క్3 పేరుతో ఇదే తరహా రాకెట్లను మూడింటిని నిర్మించి ఉన్నారు. అయితే జిఎస్‌ఎల్‌వి మార్క్2 పేరుతో కూడా నాలుగు దశలతో నిర్మించే ఇంకో తరహా రాకెట్ ఉన్న కారణంగా ఇస్రో జిఎస్‌ఎల్‌వి మార్క్3 పేరును ఎల్‌విఎం3-ఎం4గా మార్చింది. కొత్త సిరీస్‌లో నాలుగు బాహుబలి రాకెట్లు రూపొందించారు. ఇవన్నీ విజయవంతం అయ్యాయి. నాలుగు వేల టన్నుల బరువైన ఉపగ్రహాలను అంతరిక్షంలోకి అలవోకగా తీసుకెళ్లే సామర్థ్యం ఈ బాహుబలి రాకెట్లకుఉంది. చంద్రయాన్-3 ఉపగ్రహం కూడా దాదాపు అంతే బరువు కలిగి ఉంది. ఒక్క ఏడాది కాలంలోనే ఈ తరహా అతి బరువైన రాకెట్లను మూడింటిని విజయవంతంగా ప్రయోగించి ఇస్రో హ్యాట్రిక్ కొట్టింది. 642 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్లు పదేపదే నిర్మించడం అంత ఆషామాషీ కాదు. ఇందుకు 400 టన్నుల ఘన ఇంధనం, 110 టన్నుల ద్రవ ఇంధనం, 25 టన్నుల క్రయోజనిక్ ఇంధనం సమకూర్చుకోవాల్సి ఉంది. ఇందులో అతిశీతల క్రయోజనిక ఇంధనాన్ని అతిభద్రంగా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రానికి తీసుకొచ్చి భద్రపరచాల్సి ఉంది. పైగా శాటిలైట్లలో అదనపు ఇంధనం తప్పనిసరి. చంద్రయాన్-3 ఉపగ్రహంలో అయితే దాని ప్రయాణం సుదీర్ఘకాలం జరగాల్సిన కారణంగా ఎక్కువ ఇంధనం ఏర్పాటు చేయక తప్పలేదు. భూమి నుంచి అంత రిక్షంలోకి కేవలం 16 నిమిషాల వ్యవధిలోనే వెళ్లిన ఉపగ్రహం భూభ్రమణం 24 రోజులు చేయాల్సి ఉంది. ఆ తర్వాత చంద్ర కక్ష్యలో 17రోజులు పరిభ్రమించాల్సి ఉంది. అనంతరం అసలు సిసలైన జాబిలి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ఇదంతా 41 రోజుల పరిశోధనలతో ముగిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటి నుంచే ఉపగ్రహాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూకేంద్రాల నుంచి దాని గమనాన్ని నిర్దేశిస్తున్నారు. ఇంత దూరం ఎంతో భారమైనప్పటికీ దీన్ని 'భలే మంచి చౌకబేరంగా' కొందరు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇతర దేశాలు ఇంకా తక్కువ కాలంలోనే తమ ఉపగ్రహాలను చంద్రునిపైకి పంపుతున్నాయని కొందరు లెక్కలు తేలుస్తున్నప్పటికీ భారత్‌కు ఉన్న వనరులను బట్టి గ్రహాలపై పరిశోధనల్లో ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తున్న మన ఇస్రో ఈ మార్గాన్నే దగ్గర దారిగా భావించక తప్పదు.




చంద్రయాన్-3 ఉపగ్రహంలోని ల్యాండర్, రోవర్ అనే శక్తి వంతమైన పరికరాలు ఆగస్టు 23 లేదా 24 తేదీలలో చంద్రుని దక్షిణ ధ్రువంపై క్షేమంగా దిగి 14రోజుల పాటు పరిశోధనలు జరపాల్సి ఉంది. వాస్తవానికి అది జరిగినప్పుడే మన ప్రయోగంలో పూర్తి విజయం సాధించినట్లు లెక్క వేయాల్సి ఉంది. అయితే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేర్చిన క్షణాల్లోనే దేశ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తల్లో ఉత్సాహం ఇనుమడించింది. ఈసారి గతంలోలాగా కాకుండా జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి తీరుతుందని దేశ ప్రజల్లో గట్టి నమ్మకం ఏర్పడింది. శాస్త్రవేత్తలు కూడా ధీమాగా కనిపిస్తున్నారు. ఈ రాకెట్ ప్రయోగంతోనే తాము పూర్తి విజయం సాధించలేదని అటు శాస్త్రవేత్తలకు తెలుసు. ఇటు దేశ ప్రజలకూ తెలుసు. అయినప్పటికీ భారతదేశ ప్రజలు తొలిదశ చంద్రయానాన్ని అంటే మన బాహుబలి రాకెట్ ఘన విజయాన్ని చాలా గొప్పగా చెప్పుకున్నారు. అసలు ఈ ప్రయోగం వీక్షించడానికే పోటీలు పడ్డారు. షార్ వారు వీక్షకులను ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానిస్తే కేవలం గంటన్నర వ్యవధిలో 9వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారు. దీనితో ఎన్నో వేలమంది ఔత్సాహికులు నిరాశ చెందక తప్పలేదు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా దేశంలోని విభిన్న ప్రాంతాల ప్రజలు చంద్రయాన్‌ను వీక్షించడానికి దరఖాస్తులు చేసుకుంటే అంతేమంది శుక్రవారం తెల్లవారుజాము నుంచి షార్ మార్గంలో బారులు తీరారు. తెలుగు రాష్ట్రాల్లోనూ అటు శ్రీకాకుళం నుంచి అదిలాబాద్ దాకా ఉత్సాహంగా తరలివచ్చారు. ప్రయోగం సమయాన ఈలలు వేశారు. చప్పట్లు చరిచారు. కేరింతలు కొట్టారు. విజయవంతం కాగానే షార్ కేంద్రం ప్రధానగేటు వద్దకు వెళ్లి అక్కడున్న నమూనా రాకెట్ల చుట్టూ చేరి ఫొటోలు తీసుకున్నారు. సెల్ఫీలు దిగారు. అభివృద్ధి చెందిన పెద్దపెద్ద నగరాల నుంచి అత్యంత ఖరీదైన కార్లు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట-శ్రీహరికోట మార్గంలో లెక్కకు మించి కనిపించాయి. చీమల బారుల్లా కార్లు నిండిపోయాయి. వచ్చిన వారంతా సాహో ఇస్రో.. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. గ్రహాల పరిశోధనలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అగ్ర రాజ్యాలకు ఏమాత్రం తీసిపోమని చంద్రయాన్ ద్వారా మరోసారి చాటి చెప్పాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ పరిశోధనలకు ఇప్పుడు బీజం పడలేదు. గతం లో ఇస్రో ఛైర్మన్లుగా పనిచేసిన ఎంతోమంది జాబిలి పరిశోధనలపై ఉత్సాహం చూపించారు. చంద్రయాన్-1ను ప్రయోగించినప్పుడు ఛైర్మన్‌గా మాధవన్ నాయర్ ఉన్నారు. చంద్రయాన్-2 ప్రయోగించినప్పుడు ఇస్రోఛైర్మన్‌కె.శివన్, ప్రస్తుతం చంద్రయాన్-3 ప్రయోగ సమయంలో ఎస్.సోమనాథ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. వీరితో పాటు అంతరిక్ష పితామహుడు, దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ అంతరిక్ష పరిశోధనల్లో తన సహచర శాస్త్రవేత్తలను ఉత్సాహపరచడం కాకుండా సుదూరంగా ఉన్న గ్రహాలను కూడా శోధించాలని పిలుపునిచ్చారు. శ్రీహరికోట కేంద్రాన్ని అంతరిక్ష ప్రయోగ కేంద్రంగా గుర్తించిన విక్రమ్ సారాభాయ్, మొదట్లో ఈ ప్రాంత వాసులతో కలిసి తిరిగిన ఇస్రో ఛైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌ధవన్ యుఆర్ రావు, డాక్టర్ కస్తూరి రంగన్, కె.రాధాకృష్ణన్, ఎఎస్ కిరణ్‌కుమార్ తదితరులు కూడా ఎప్పటికప్పుడు అంతరిక్షంలో మన అభివృద్ధిని ప్రపంచానికి చాటినవారే. శుక్రవారం ఈ రాకెట్ ప్రయోగ విజయం తర్వాత కేంద్రమంత్రి జితేంద్రసింగ్ శాస్త్రవేత్తలను అభినందించి కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష ప్రయోగాలపై చూపిస్తున్న శ్రద్ధాసక్తుల గురించి ప్రముఖంగా మాట్లాడారు. ఆగస్టు 23న ఈ సంబరాలు ద్విగుణీకృతం కావాలని ఆశిద్దాం. ●

---

పశ్చిమబెంగాల్

# హింసావాదం!

**ఎ.వి.వి ప్రసాద్**

భవిష్యత్తులో ఎన్నికల దృశ్యాలుఎంత భయంకరంగా ఉంటాయో చెప్పడానికి తాజా ఉదాహరణ పశ్చిమ బెంగాల్. అక్కడ జరిగినవి లోక్‌సభకో, అసెంబ్లీకో జరిగిన ఎన్నికలు కావు. గ్రామస్థాయిలోని పంచాయతి ఎన్నికలు. అంటే పార్టీల కంటె వ్యక్తుల పలుకుబడికే ప్రజలు ప్రాధాన్యమిస్తారు. కానీ పరిస్థితులు మారిపోయి, జాతీయ ఎన్నికలను తలపించేవిధంగా అవాంఛనీయ దృశ్యాలకు ఆలవాలం అవుతున్నాయి. ముఖ్యంగా హింసాకాండ అవధుల్లేకుండా పెరిగిపోతోంది. గతవారం కేవలం మూడురోజుల్లో దాదాపు 45 మంది వివిధ పార్టీల కార్యకర్తలు హింసాకాండలో మరణించారంటే, పరిస్థితులు ఎంతగా దిగజారాయో తెలుస్తుంది. తుపాకి పేలుళ్లు, బాంబుల మోతలు, పేలుడు పదార్థాల విస్ఫోటాలతో పోలింగ్ కేంద్రాలు దద్దరిల్లాయి. కొన్నిచోట్ల బ్యాలట్ బాక్స్‌లు ఎత్తుకుపోయారు. మరికొన్ని చోట్ల బ్యాలట్ పత్రాలను దగ్ధం చేశారు. గత శనివారం(8,జులై) పోలింగ్ సందర్భంగా ముర్షీదాబాద్, నాడియా, కూచ్‌బెహార్, దక్షిణ 24 పరగణాలు, ఇంకా మరికొన్ని ప్రాంతాల్లో పెద్దఎత్తున హింసాత్మక ఘటనలు జరిగి దేశం అంతటి దృష్టిని ఆకర్షించాయి. విషయం తెలియగానే గవర్నర్ ఆనంద్ బోస్ స్వయంగా ఆయా ప్రాంతాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఎవరు ఎందుకు ఆ హింసాకాండకు పాల్పడుతున్నారో ఎవరికీ తెలియదు. మరణించిన కార్యకర్తల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) తోపాటు, కాంగ్రెస్, సిపిఎం, ఐఎస్‌ఎఫ్ వారు కూడా ఉన్నారు. కూచ్‌బెహార్ జిల్లాలో తొలుత ఘర్షణలు తలెత్తి, అవి హింసాత్మకంగా మారడంతో బిజెపికి చెందిన ఓ పోలింగ్ ఏజెంట్ మరణించాడు. అది తెలియగానే అనేక ప్రాంతాల్లో ఒక్కసారిగా జ్వాలలు రేగాయి. మూడంచెలున్న పంచాయతీల్లో 73,887 సీట్లకు ఎన్నికలు జరిగాయి. రెండు లక్షల మంది అభ్యర్థులు పోటీపడ్డారు. అసలు ఎన్నికలు జరుగుతున్నాయనే విషయమే తెలియకుండా జరగవలసిన చోట ఇంత హింసాకాండ జరిగిందంటే, అంతమంది మరణించారంటే ఆ పాపం ఎవరిదనాలి? అన్ని పార్టీలు అందుకు బాధ్యత వహించవలసిందే. కేంద్ర బలగాలు కూడా పెద్దఎత్తునే మోహరించాయి. స్థానిక ఎన్నికల కోసం కేంద్రబలగాలు వచ్చాయంటేనేదానిలో అనుమానించవలసిన అంశాలు ఏవో ఉన్నాయనిపించింది. చివరికి అదే జరిగింది. ప్రతిపక్షాలు వెంటనే రాష్ట్రపతి పాలనను డిమాండ్ చేశాయి. అయితేతప్పు అధికారపక్షానిదే అనికూడా చెప్పలేం. ఎందుకంటే ఆపార్టీ కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలోనే ప్రాణాలు కోల్పోయారు. అంటే ప్రతిపక్షాలు కూడా భారీగా హింసాకాండకు పాల్పడినట్లే కదా! పోలింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తల తలలుపగిలాయంటే అది ఎంతటి దారుణమైన పరిస్థితితో అర్థమవుతుంది. జిల్లా పరిషత్‌లు, పంచాయత్‌సమితులు, గ్రామపంచాయత్‌లుమూడు అంచెలుగా ఉన్న స్థానిక సంస్థలకు చాలా ప్రశాంతంగా ఎన్నికలు జరిగిపోతుంటాయి. కానీ లోక్‌సభ ఎన్నికలు మరికొన్ని నెలల్లోనే జరుగుతుండడంతో ఈ స్థానిక ఎన్నికలను కూడా పార్టీలుప్రతిష్ఠాత్మకంగా తీసుకొని తాడోపేడో నిర్ణయించుకోవాలని భావించినట్లుగా కనిపిస్తుంది. 2013లో జరిగిన పంచాయత్ ఎన్నికల్లో అడ్రస్‌లేని బిజెపికి 2018 ఎన్నికలొచ్చేసరికి ఓటుబ్యాంక్ గణనీయంగానే పెరిగింది. సిపిఎంను పక్కకు నెట్టి, రెండోస్థానంలోకి వచ్చింది. అప్పటి నుంచి అధికార పార్టీకి సమఉజ్జీ కావడానికి బిజెపి ఎన్నిప్రయత్నాలు చేయాలో అన్ని చేస్తోంది. దాదాపు పన్నెండేళ్లుగా అధికారం చెలాయిస్తున్న టిఎంసి తన మొదటిస్థానం జారిపోకుండా ఉండడానికి ఎన్నితిప్పలు పడాలో అన్నీపడుతోంది. ఈఎన్నికలలో తృణమూల్ స్థానం పదిలంగానే ఉన్నా, బిజెపి మరింత ముందుకు వెళ్లింది. టిఎంసికి మూడింట రెండువంతుల పంచాయతులు లభించాయిగాని, దాదాపు 80శాతం సీట్లలో బిజెపిచాలా దగ్గరగా వచ్చింది. రాష్ట్రంలోని 42 లోక్‌సభనియోజకవర్గాలలో 12 చోట్ల బిజెపి ఆధిక్యత సాధించే స్థితికి వచ్చింది. 34 సీట్ల పరిధిలో ఆధిక్యత సాధించాలన్నది టిఎంసి లక్ష్యం. అయితే ఆ లక్ష్యానికి గండిపడేసరికి అసహనం కట్టలు తెంచుకొంది. అందుకేనేమో! ఫలితాలు వెలువడిన తర్వాత కూడా హింసాకాండ కొనసాగుతూనే ఉంది. గెలుపొందిన ఓ కాంగ్రెస్ అభ్యర్థి తన గ్రామం నుంచి మరోరాష్ట్రానికి వెళ్లిపోతూ 'ఇప్పట్లో ఇక్కడకు రాలేం, వచ్చిఉండలేం' అని వ్యాఖ్యానించాడంటే ఎంతటిదుర్భరమైన వాతావరణాన్ని ఈ పంచాయత్ ఎన్నికలు సృష్టించాయో అర్థమవుతుంది. పార్టీలు రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఈ ఎన్నికలను ఒక 'పరీక్ష'గా భావించడం వల్లనే ఇంతటి దారుణమైన పరిస్థితులు నెలకొన్నట్లు కనిపిస్తుంది. 2021అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాని మోడీ విస్తృతంగా ప్రచారం చేసినా, టిఎంసి అత్యధిక మెజారిటీతో గెలుపొందింది. అప్పటి నుంచి ఆ రెండు పార్టీల మధ్యఘర్షణ వాతావరణం మరింత పెరిగింది. రాష్ట్రప్రభుత్వ అవినీతిపై ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఎఫ్‌ఎస్‌సి, బొగ్గుస్మగ్లింగ్ కేసుల్లో పలువురు టిఎంసి నేతలు అరెస్టయ్యారు కూడా. ముఖ్యమంత్రి మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై సిబిఐ గురిపెట్టింది. ఈ ఘర్షణవాతావరణం మధ్యపంచాయత్ ఎన్నికలు రావ డంతో వాటిలో కూడా అదే హింస ప్రజ్వరిల్లింది. పోలింగ్ రోజునేకాదు, తర్వాత కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా పేలుళ్లు సంభవించాయి. ఈ ఎన్నికలలో గెలుపు, ఓటములు జాతీయ ఎన్నికలపై ప్రభావం చూపినా, చూపకపోయినా ఇవి వినిపించిన హింసాత్మక సందేశాన్ని మాత్రం అన్నిపార్టీలు, ప్రజలు ఖండించవలసిందే. అవి పంచాయతి ఎన్నికలైనా, జాతీయ ఎన్నికలైనా ఎన్నికలెప్పుడూ హింసాత్మకం కాకూడదు. ప్రజాస్వామ్యాన్ని బూడిద కానివ్వకూడదు. అన్ని పార్టీల నేతలు 'హింసకు పాల్పడం' అని ప్రతిజ్ఞ చేస్తేనే ఓటు ప్రాణంతో నిలబడుతుంది. ●



హింసాకాండ

---

ఆస్ట్రేలియా

# మాజీ ప్రధానికి 'రోబోడెట్' అప్రతిష్ట!

**గన్ని మోహన్**

ప్రపంచంలోని ఏదేశంలో చూసినా సంక్షేమ పథకాలను భారీగా అమలు చేసి ప్రజల ఆదరణను పెంచుకోవాలని తద్వారా భవిష్యత్తు ఎన్నికల్లో సైతం భారీఎత్తున లబ్ధిపొందాలని అధికారంలో ఉన్నపార్టీలు, ప్రభుత్వాలు కృషి చేస్తుంటాయి. కొన్ని అయితే లెక్కకు మించిన సంక్షేమపథకాలు అమలు చేస్తాయి. మరికొన్ని భారీ మొత్తంలో అనుచిత లబ్ధిని చేకూర్చేందుకుసైతం వెనుకాడవు. ప్రపంచంలో ఏఒక్క అగ్రరాజ్యంచూసినా ఇలాంటి అనుచిత లబ్ధిని చేకూర్చడంలో ముందుకు పోతున్నాయి. కేవలం ఓటుబ్యాంకుకోసమే ఈ రాజకీయ పథకాలన్నీ వెలుగులోకి వస్తుంటే ఒక్క ఆస్ట్రేలియాలో మాత్రం విచిత్రమైన కార్యాచరణ అమలు చేసింది. సంక్షేమపథకాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి తిరిగి సొమ్ములు చెల్లించేయాల్సిందేనంటూ డిమాండ్ నోటీసులు పంపించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆస్ట్రేలియాలో భారీ ఎత్తున కొనసాగిన ఈ నోటీసుల వ్యవహారాన్ని రోబోడెట్‌గా పిలుస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిదారులు అనుచిత ప్రయోజనాలు పొందారనికాబట్టి ఆ సొమ్ము అంతా కూడా తిరిగి చెల్లించాలని నోటీసులు జారీ అయ్యాయి. అనుచిత లబ్ధిని పొందినట్లు నిర్ధారించిన మొత్తం చెల్లించాలని నోటీసుఇస్తే పర్వాలేదని అయితే ఏకంగా సంక్షేమ పథకం కింద ఇచ్చిన సొమ్మును మొత్తం చెల్లించాలంటూ నోటీసులు జారీచేయడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. కొందరు ఆత్మహత్యల పాలయ్యారు. మరికొందరు దేశం వీడి పారిపోయే పరిస్థితులు తలెత్తాయి. ఆస్ట్రేలియాలో సుమారు ఐదు లక్షలమందికిపైగా ఈరోబోడెట్ నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు. ఆల్గోరిథమ్ వ్యవస్థలో లోపాల కారణంగా ప్రజలకు ఈ నోటీసులు అందాయని, వేల డాలర్లను ఆసీస్‌ప్రభుత్వానికి చెల్లించాలని వాటిలో ఉంది. 2016 నుంచే ఈ పథకాన్ని అమలుచేస్తున్నారు. సుమారు ఐదులక్షలమంది ఇపుడు 11.6 మిలియన్ డాలర్ల మేర పొందినప్రయోజనాలను వెనక్కు చెల్లించాలన్న నోటీసులు చూస్తే లబ్ధిదారులు బెంబేలెత్తిపోయారు. చట్టవ్యతిరేకమైన రోబోడెట్ స్కీం ద్వారా అనుచిత లబ్ధిని పొందారని రాయల్‌కమిషన్‌సైతం నివేదిక ఇచ్చింది. సుమారు 990 పేజీల నివేదికలో ఆనాటిప్రధాని స్కాట్ మారిసన్ పర్యవేక్షించిన సామాజిక సంక్షేమశాఖనుంచే అమలుకావడం మాజీ ప్రధాని ఈనోటీసులను లక్ష్యపెట్టకపోవడం, స్కీంలో ఉన్న లొసుగులను పరిశీలించకపోవడంతో ఇపుడు ఐదు లక్షలమందిపై ఈ భారం పడుతోంది. అయితే తనపై వచ్చిన ఆరోపణలన్నింటినీ ఒక్క మాటగా ఖండించి స్కాట్ చేతులు దులిపేసుకున్నారు. తనశాఖలోని అధికారులు ఇచ్చిన నివేదికలు, సిఫారసుల ప్రకారమే తాను సంతకాలుచేసానని, అప్పుడే ఈస్కీం అమలు సాధ్యం కాదని చెపితే నిలిపివేసేందుకు వెనుకాడేవాడిని కాదంటూ మాజీ ప్రధాని తననుతాను సమర్థించుకునే ప్రయత్నంచేసారు. అయితే విచారణ జరిపిన రాయల్ కమిషన్ మాత్రం తననివేదికలో మాజీ ప్రధాని వైఫల్యాన్ని ఎత్తిచూపించింది. డన్‌అండ్‌బ్రాడ్‌స్ట్రీట్, నౌ ఇల్లియన్, ఆస్ట్రేలియన్ రిసీవబుల్స్, సంస్థలకు ఇందుకోసం 11.6 మిలియన్ డాలర్లు ఫెడరల్ ప్రభుత్వం చెల్లింపులు చేసిందని సమాచారం. మిలియన్లకొద్దీ డాలర్లను పన్నులరూపంలో ప్రజలు చెల్లించిన సొమ్మును దుర్వినియోగంచేసారని ప్రతిపక్షాలకు ఇపుడు రోబోడెట్ బ్రహ్మాస్త్రంగా మారింది. పైగా కొన్ని వారాలు మాత్రమే గడువు ఇచ్చి మొత్తం తిరిగి జమచేయాలన్న ఆదేశాలతో లబ్ధిపొందిన ప్రజలు ఎంతో అవమానంగా భావించారు. ఈ కుంభకోణంపై ఆస్ట్రేలియాలోని అత్యున్నత విచారణసంస్థ రాయల్‌కమిషన్ విచారణజరిపి తుదినివేదికను ఈ వారంలోనే అందచేసింది. ఈ స్కీం అత్యంత ఖరీదైన వైఫల్యంగా అభివర్ణించింది. సుమారు 11 నెలలపాటు విచారించి వందలమందినుంచి సమాచారం సేకరించి 990పేజీల నివేదికలను అందచేసింది. ఈ స్కీంకారణంగానే రోబోడెట్ లబ్ధిదారులుగా భావిస్తున్న ముగ్గురు ఆత్మహత్యలుచేసుకున్నట్లు వారి తల్లితండ్రులు కమిషన్‌కు వాంగ్మూలం కూడా ఇచ్చారు. ఒక్కొక్కరు 11 వేలఆస్ట్రేలియా డాలర్లు తిరిగి చెల్లించాలంటూ నోటీసులు అందుకున్నారు. ఈ పథకాన్ని కూడా మాజీ ప్రధాని స్కాట్‌మారిసన్ ప్రభుత్వం తీసుకువచ్చింది. పైగా ఈ స్కీం ఆమలుకు చట్టసభల ఆమోదం అవసరంలేదని ఆనాటిప్రధాని సభను తప్పుదోవపట్టించారని రాయల్‌కమిషన్ విచారణలో పేర్కొంది. ఒక సంక్షేమ విధానాన్ని రాజకీయం చేయడంవల్ల అప్పటికే సంక్షేమపథకాల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఆత్మన్యూనత భావనను మరింత పెంచినట్లయిందని రాయల్ కమిషన్ కమిషనర్ హోమ్స్ చెప్పారు. ఇకఎలాగైనా తమకు ఎదురైన పరిస్థితిని అధిగమించాలని కొందరు 2019లో ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు తన విచారణలో ఇది చట్టవిరుద్ధమని తేల్చడంతో ఆనాటి స్కాట్ మారిసన్ ప్రభుత్వం ఈ కార్యాచరణకు ముగింపు పలికింది. అంతేకాదు కొందరు బాధితులకు 70 కోట్లకుపైగా ఆస్ట్రేలియా డాలర్లను పరిహారంగా అందచేసింది. ఇలా నష్టపరిహారం కోరుతూ చాలామంది బాధితులు వేసిన కేసులను పరిష్కరించి ప్రభుత్వ పెద్దలు చెల్లింపులు జరిపారు. అందుకే ఆర్థికరంగనిపుణులు, సామాజిక వేత్తలు, సమాజాన్ని ఔపోసన పట్టిన మేధావులు ఊరికే చెప్పరని, ఆచరణకు, అమలుకు సాధ్యంకాని పథకాలను నెత్తినవేసుకుని ఆపై విచారించడం, లేదా చేతులెత్తేయడం ప్రజావ్యతిరేక చర్యలకిందకే వస్తాయని అన్నారు. ఇపుడు ఆస్ట్రేలియా ప్రభుత్వం గొప్పలకుపోయి అలవికాని సంక్షేమ పథకాన్ని అమలుచేసి అనుచితలబ్ధిని పొందారని తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలంటూ నోటీసులు జారీచేయడం అంటే ప్రజలను అవమానపరచడమే. అంతేకాకుండా రాజకీయంగా కూడా ఆ పాలకపార్టీ చరమాంకంలోకి చేరినట్లే భావించాలి. ఇపుడు ఆస్ట్రేలియాలో మాజీ ప్రధాని పరిస్థితి ఇదేనని ఖచ్చితంగా చెప్పవచ్చు. ●



స్కాట్‌మారిసన్

---

# సంక్షోభంలో గ్రామీణ పాడి రైతులు!

**బొల్లిముంత సాంబశివరావు**

ప్రపంచంలో ఏ దేశం కన్నా భారతదేశానికి పాడి పరిశ్రమ ప్రాణప్రదమైనది. పేద రైతులకు, భూమి లేని గ్రామీణ పేదలకు పాడిద్వారా వచ్చే దినసరి ఆదాయం కుటుంబానికి భరోసాగా ఉంటుంది. దేశంలోని 15 కోట్ల మంది చిన్నరైతులు, పాల సహకార సంఘాలు, చిన్న చితక పాల వ్యాపారుల సమూహాలు వీళ్లందరి కృషివల్ల భారతదేశం పాలఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించి ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి దేశంగా ఎదిగింది. ఇంతటి ప్రసిద్ధి పొందిన పాడి పరిశ్రమ నేడు సంక్షోభంలోపడి పాడి రైతులకు నష్టదాయకంగా మారటానికి కారణమేమిటి? దాదాపు 1966 వరకు పశుపోషణ అనేది గృహ వినియోగంగా ఉండేది. వ్యవసాయ కూలీలతో సహా గ్రామీణ ప్రాంతంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక పాడి గేదె ఉండేది. పశుగ్రాస సమస్యల ఉండేదికాదు. పశువుల మేతకోసం ప్రతి రైతు కొంత భూమిని కేటాయించేవారు. రెండవ పంటగా వేసిన మినుము, పెసర చేలల్లో ఒడ పచ్చిగడ్డిరూపంలో విస్తారంగా లభించేది. వ్యవసాయ కూలీలు కూడా రైతుల పొలంలో పనులు చేసి వచ్చేటప్పుడు పశువులకు పచ్చిగడ్డి తీసుకువెళ్లేవారు. పాలు అమ్మకం సరుకుగా కాక, కుటుంబ ఆహార అవసరాలకు ఉపయోగించేవారు. పెరుగు, మజ్జిగ, నెయ్యి ఆహారంలో తీసుకునేవారు. చుట్టుపక్కల వాళ్లకు కూడా మజ్జిగ ఇచ్చేవారు. పండగల సందర్భంలో పాలు కూడా ఇచ్చేవారు. ఆ విధంగా పాడి అనేది గ్రామీణ ప్రజల అవసరాలను తీర్చేది. పాలకుల ఆర్థిక విధానాల ఫలితంగా కుటుంబ ఖర్చులు పెరిగి పాలద్వారా కొంత ఆదాయం పొందేందుకు చిలికిన వెన్నను స్థానిక వ్యాపారులకు అమ్మటం ప్రారంభించారు. దాని ద్వారా వచ్చే ఆదాయం కుటుంబాలకు ఆసరాగా ఉండేది. ఈ క్రమంలో కొందరు స్థానికంగా రైతాంగం నుంచి పాలను సేకరించి పట్టణ ప్రజలకు విక్రయించేవారు. ఆ విధంగా రైతాంగం పాల అమ్మకం ప్రారంభించారు. క్రమంగా గ్రామాల్లో పాలసహకార సొసైటీలు ఏర్పడ్డాయి. బ్రిటిష్ వలస పాలనలో 1919లో మొదటిసారి పాడి పశువులు లెక్కలు జరిగాయి. 1920లో భారతదేశంలో ఆధునిక పాల ప్రాసెసింగ్, మార్కెటింగ్ సాంకేతికాలు ప్రవేశపెట్టబడ్డాయి. 1937లో వెలువరించిన ఒక నివేదిక దేశంలో పాలవినియోగం రేటును సూచించింది. దాని ప్రకారం 200 గ్రాముల తలసరి వినియోగంగా ఉంది. గ్రామస్థాయి సహకార సంఘాలు, (ప్రాథమిక ఉత్పత్తిదారులు) జిల్లాస్థాయి సహకార ఉత్పత్తి దారుల సంఘాలతో కూడిన మూడు- స్థాయి సంస్థాగత నిర్మాణం, మార్కెటింగ్ కోసం రాష్ట్ర స్థాయి సమాఖ్యలు, ఈ నమూనా గుజరాత్‌లోని ఆనంద్‌లో 1946లో ప్రారంభించబడింది. ఇది దేశవ్యాప్తంగా ఆమోదించబడింది. ఫలితంగా వ్యాపారం కోసం పాల సేకరణ ప్రారంభమైనది. అధికార మార్పిడి తర్వాత పాలరైతుల్లో గూడుకట్టుకున్న అసంతృప్తినిగమనించి దేశ పాలకులు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు 1965లో స్థాపించబడింది. ఇది 1969-70లో ఆపరేషన్ ఫ్లడ్‌ను ప్రారంభించింది. సహకార సంఘాలను ఉపయోగించి పాడి పరిశ్రమను ఆధునీకరించడం, అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రకటించింది. అనేక రాష్ట్రాల్లో జిల్లాస్థాయి పాల డెయిరీ సహకార సంఘాలు ఏర్పడ్డాయి. గుజరాత్‌లో అమూల్, కర్ణాటకలో నందిని, కేరళలో మిల్మా, తెలంగాణలో విజయా డెయిరీ, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ డెయిరీ, కాళహస్తి కో ఆపరేటివ్ సొసైటీవ్యవస్థీకృత డైరీలుగా పాలుసేకరించి విక్రయించాయి. ప్రతి జిల్లాలోనూ జిల్లాస్థాయి డైరీలకు లోబడి అత్యధిక గ్రామాల్లో పాలసేకరణ సొసైటీలున్నాయి. భారతదేశంలో నేడు 1,85,903 పాల సహకార సంఘాలు పనిచేస్తున్నట్లు లెక్కలు తెలుపుతున్నాయి. వీటిల్లో 32 వేల సహకార సంఘాలను మహిళలే నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. ఇవికాక 210 సహకార పాల డెయిరీలు, 9 పెద్దపాల ఉత్పత్తిదారుల కంపెనీలున్నాయి. 2019 గణన ప్రకారం భారతదేశంలో 19,20,49 వేల పశువులు ఉంటే అందులో 10,90,85వవేల గేదెలు ఉన్నాయి. పాల ఉత్పత్తిలో సగంపైనా గేదెల నుంచే జరుగుతున్నది. పాలఉత్పత్తి లెక్కలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. 2020-21 వార్షిక సంవత్సరంలో దేశం మొత్తం మీద 209.96 కోట్ల టన్నుల పాల ఉత్పత్తి జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఎకనామిక్ సర్వే 2021-22 తెలిపింది. భారతదేశంలో రోజుకు 14 కోట్ల లీటర్లపాలు ఉత్పత్తి జరుగుతుంటే, 50 కోట్ల లీటర్ల పాలు అమ్ముతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు షేర్ అయింది. అంటే 36 కోట్ల లీటర్లపాలు కల్తీవన్నది అర్థమవుతుంది. కల్తీపాల వల్ల ప్రమాదకర జబ్బులకు ప్రజలు లోనవుతారు. ఒకప్పుడు పాల ఉత్పత్తి రైతాంగం ఆధీనంలో ఉండేది. నేడు సంపన్నవర్గాల చేతుల్లోకి వెళ్లింది. సాంప్రదాయ గేదెల, ఆవుల స్థానంలో హైబ్రీడ్ గేదెలు, ఆవులు దిగుమతి అయ్యాయి. ఒక్కో గేదెధర 30నుంచి 40వేలకుపైగా ధర ఉంది. ఇంత ధరపెట్టి పేద, మధ్యతరగతి రైతులు గేదెలను కొనలేని పరిస్థితి ఏర్పడింది. అప్పుచేసి కొన్నా దాని పోషణ భారంగా మారింది. వ్యవసాయంలో వచ్చిన మార్పులవలన వీరికి పశుగ్రాసం సమస్యగా మారింది. విదేశాల నుంచి దిగుమతి అయిన జబ్బులతో గేదె చనిపోతే చేసిన అప్పుతీర్చడం రైతుకు గగనమై ఉన్న కొద్దిపాటి ఆస్తులు అమ్మాల్సి వస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి రైతులు పశుపోషణకు దూరమవుతున్నారు. సంపన్నవర్గాలు ఒక పరిశ్రమగా గేదెలు, ఆవులు కొనుగోలు చేసి వాటి కోసం షెడ్లు నిర్మించి పాలఉత్పత్తుల ద్వారా లాభాలు గడిస్తున్నారు. దేశ పాల ఉత్పత్తిలో వీరిదే ప్రధాన భాగంగా ఉంది. ఈ విధంగా పాల ఉత్పత్తి రైతుల చేతుల నుంచి వీరి చేతుల్లోకి పోయింది. గ్రామాల్లో కూడా కొన్ని పెద్ద రైతుల కుటుంబాలు మాత్రమే గేదెల పెంపకం చేస్తున్నాయి. గ్రామీణ చిన్న రైతులకు పాల ద్వారా వచ్చే ఆదాయం గిట్టుబాటు కావడం లేదు. పశుగ్రాసం కొరతతో గేదెలకు ఇతర దాణాలు పెట్టాల్సి వస్తుంది. అందుకు అవసరమైన మొక్కజొన్న, జొన్న, బియ్యం ధరలు విపరీతంగా పెరగడంతో పశుపోషణ ఖర్చుబాగా పెరిగింది. అందుకు అనుగుణంగా పాలదిగుబడులు రాకపోవడం, పాలకేంద్రాల్లో వెన్నశాతాన్ని బట్టిపాలకు ధర నిర్ణయించడం వలన లీటరకు 50 రూపాయలకు మించి లభించకపోవడంతో రైతులకు దాణా ఖర్చులు కూడా రావడం గగనమవుతున్నది. పశుపోషణ నష్టదాయకంగా మారింది. రంగనాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా పాల ద్వారా వచ్చే ఆదాయంలో రైతులకు 70 శాతం డెయిరీల నిర్వహణకు 30 శాతం కేటాయించినప్పుడే పశుపోషణ చేయగలమని రైతులు చెబుతున్నారు. పాల ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించి దేశీయ ఆదాయంలో నాలుగు శాతం భాగం పంచుకొన్ని పాడి పరిశ్రమ నేడు తీవ్రసంక్షోభంలో ఎందుకు ఉన్నది అనేదానికి సమాధానం పాలకుల విధానాలని సమాధానం వస్తుంది. ప్రజల అవసరాలకు సరిపడా దేశంలో పాల ఉత్పత్తులు పెంచేవిధానాలు అమలు జరపకుండా వాటిని పెద్దఎత్తున దిగుమతి చేసుకుంటున్నారు. అందుకోసం 2020లో మిల్క్‌పౌడర్, కొన్నిపాల వస్తువులు దిగుమతికి సంబంధించి వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదలచేసింది. పదివేల మెట్రిక్ టన్నుల దిగుమతికి అనుమతించింది. 2014-15లో స్కిమ్డ్ మిల్క్‌పౌడర్ నుండి పాలనుతయారు చేయడానికి అవసరమైన వెన్నకొవ్వును యూరోపియన్ యూనియన్, అమెరికాల నుంచి తక్కువ ధరకు పెద్ద ఎత్తున దిగుమతి జరిగింది. ఈ దిగుమతులు 25వేల నుంచి 7,04,167 కిలోలు పెరిగింది. ఇదే కాలంలో భారతదేశంలోని వెన్నకొవ్వు ఎగుమతి 2014లో 20లక్షల కిలోలుండగా 2016 నాటికి దాదాపు జీరోకు చేరింది. దిగుమతుల ఫలితంగా దేశంలో వెన్నకొవ్వు నిల్వలు అమ్ముడు కాకుండా పేరుకుపోయాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్, న్యూజిలాండ్ దేశాలు అంతర్జాతీయ మార్కెట్లో పుష్కలంగా తక్కువ ధరకు పాలు విక్రయిస్తున్నాయి. ఈ దేశాల భాగస్వామ్యం ప్రపంచ మార్కెట్‌ను స్వాధీనం చేసుకుంటున్నాయి. ఈ దేశాల రైతులకు పెద్దఎత్తున సహకారం అందుతున్నది. భారత పాడి రైతులకు అటువంటి సహాయం అందటంలేదు. ఫలితంగా భారత పాల ఉత్పత్తులు అమ్ముడుపోక పేరుకుపోతున్నాయి. దీనికితోడు భారత పాలరంగంలోకి ప్రైవేట్ సంస్థల ప్రవేశంతో దేశపాడి రంగం తీవ్ర సంక్షోభంలో పడింది. దీనికి మోడీప్రభుత్వం మరింత ఆజ్యంపోసేలా పాల ఉత్పత్తులపై 5 నుంచి 18శాతం పెంచాలని నిర్ణయించడంతో వాటి ధరలు పెరిగి కొనుగోళ్లు తగ్గనున్నాయి. పాలకుల విధానాల ఫలితంగా దేశంలోరాష్ట్రంలో అనేక పాలసంఘాలు మూతపడ్డాయి. ఫలితంగా 60వేలపాల ఉత్పత్తిదారులు సంక్షోభంలో పడ్డారు. దేశంలోనే అతిపెద్దదైన చిత్తూరులోని మూతపడిన విజయాడెయిరీని జగన్మోహన్‌రెడ్డి సహకార డెయిరీ నుంచి కార్పొరేట్ స్థాయికి ఎదిగిన అమూల్ డెయిరీ సంస్థకు 99 సంవత్సరాల లీజుకు కట్టబెట్టాడు. వేల కోట్ల విలువగల మిషన్‌లను ఉచితంగా అమూల్‌కు అప్పగించారు. పాడిరంగం సంక్షోభం నుంచి బయటపడాలంటే అధిక దిగుబడులు ఇచ్చేవిధంగా పశుశాస్త్రవేత్తలు పశువులను అభివృద్ధి చేయాలి. విదేశాల నుండిదిగుమతులు ఆపాలి. మూతపడ్డ డెయిరీలను తిరిగిప్రభుత్వమే తెరవాలి. పాడి రైతులకు పూర్తి సహకారం అందించాలి. పాలకు న్యాయమైన ధరఇవ్వాలి. దాణాధరలను తగ్గించాలి. పశుగ్రాస కొరత నివారణ చర్యలు చేపట్టాలి. ●



# కామన్ కరెన్సీగా భారత్ రూపీ

## శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే



**కొలంబో,జూలై 15:** భారత్‌కరెన్సీ రూపీని కామన్ కరెన్సీగా వినియోగించడానికి తమ దేశానికి ఎలాంటి అభ్యంతరాలు ఉండవని శ్రీలంక అధ్యక్షుడు, ఆదేశ ఆర్థిక మంత్రి రణిల్ విక్రమ్‌సింఘే పేర్కొన్నారు. అయితే అమలుచేసే విధాన వ్యవస్థపై కొంత కసరత్తులుచేయాల్సి ఉంది అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీలంక వరంగా ఇతర దేశాలకు మరింత స్నేహపూర్వకంగా మెలగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రస్తుత ప్రపంచ అధ్యయనం ప్రకారం భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్నదని, ప్రత్యేకించి ప్రధాని మోడీ నాయకత్వంలో మరింత ప్రకాశిస్తోందన్నారు. భారత్‌నుంచి శ్రీలంకకు ఎంతో మేలు జరిగిందని, చరిత్రపరంగా సాంస్కృతిక వారసత్వం పరంగాను, సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వాణిజ్య బంధం 2500 ఏళ్లనుంచి కొనసాగుతున్నదని అన్నారు. ఆర్థికవృద్ధి మందగమనంతో ఉన్నప్పటికీ దేశ ఆర్థిక సంక్షోభంనుంచి కోలుకుంటున్నదని అన్నారు. రుణపునర్‌వ్యవస్థీకరణ పూర్తికాగానే సమగ్ర అభివృద్ధి అజెండావైపు వస్తామన్నారు. ఇందుకోసం మన ఆర్థికవ్యవస్థ పూర్తిగా ప్రక్షాళన కావాల్సి ఉందన్నారు. 74 ఏళ్ల రణిల్ విక్రమ్‌సింఘే గోటబయ రాజపక్స స్థానంలోనే అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. రుణసంక్షోభంనుంచి ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల బెయిలౌట్‌ప్యాకేజీలు, భారత్ రుణ సాయం ఆర్థిక సాయం వంటి వాటితో కోలుకుంటున్న ప్రస్తుత తరుణంలో మొట్టమొదటిసారి శ్రీలంక అధ్యక్షుడు విక్రమ్‌సింఘే భారత్‌పర్యటనకు వస్తున్నారు. భారత్‌చేయూతనిచ్చిన ఎల్‌ఓసిలను ఆధారంచేసుకుని నిత్యావసరాలను దిగుమతులుచేసుకోగలిగింది. విదేశీ కరెన్సీ ఖజానా క్షీణించడంతో భారత్ స్నేహపూర్వకంగానే శ్రీలంక రికవరీ కాగలిగిందన్న అభిప్రాయాన్ని శ్రీలంక అధ్యక్షుడు వ్యక్తంచేశారు. తూర్పు ఆసియాలో జపాన్, కొరియా,చైనా దేశాలు చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించాయని, ఇపుడు భారత్ వంతు వచ్చిందని, హిందూమహాసముద్రం ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా భారత్‌నిలిచిందన్నారు. అధ్యక్ష హోదాలో విక్రమ్‌సింఘే వచ్చే వారం న్యూఢిల్లీపర్యటనకు వస్తున్నారు. భారతీయ కార్పొరేటిజంల సదస్సులో మాట్లాడిన విక్రమ్‌సింఘే భారత రూపీ కరెన్సీగా వినియోగించేందుకు శ్రీలంకకు అభ్యంతరాలేమీ ఉండవని అన్నారు.

# టమాటా సాగుతో కోటీశ్వరుడైన పుణె రైతు



**పూణె, జూలై 15:** టమోటాధరలకు రెక్కలు రావడంతో దేశంలోని అన్ని ప్రాంతాల్లోను ఇందుమించుగా టమోటాల వినియోగం భారీగా తగ్గింది. ఇదే సమయంలో టమోటా రైతులు కోటీశ్వరులవుతున్నారు. మహారాష్ట్రలోని పూణెకు చెందిన తుకారాం భాగోజీ గాయకర్ అనే రైతు టమాటాలను సాగుచేసాడు. తనకు ఉన్న 18 ఎకరాల భూమిలోని 12 ఎకరాల్లో తనకుమారుడు కోడలు సాయంతో టమాట పంట వేసాడు. ప్రస్తుతం టమాటా భారీ ధర పలుకుతుండటంతో నెలరోజుల్లోనే తుకారాంభాగోజీ కోటీశ్వరుడు అయ్యాడు. ఈనెలరోజుల్లో 13వేల టమోటా బాక్సులు విక్రయించి 1.5 కోట్లు సంపాదించాడు. నారాయణగంజ్‌లో ఒక్క టమాటా బాక్సు అమ్మితే 2100 వచ్చినట్లు తెలిపాడు. ఒక్కరోజులోనే 900 బాక్సుల టమోటాలను విక్రయించి 18లక్షలు వచ్చాయని అన్నాడు. తనకుమారుడు ఈశ్వర్ గాయకర్,కోడలు సోనాలి సాయంతోనే 12 ఎకరాల టమాటాలను సాగుచేసానని భాగోజీ వెల్లడించాడు. కోడలు సకాలంలో నీరు, ఎరువులు అందించేదని, తనకుమారుడు వాటిని కోయడం అమ్మడం చూసుకున్నారని చెప్పాడు. తమ కుటుంబం మేలురకమైన టమోటాలు పండించిందన్నాడు. టమాటా పంటను వ్యాధులబారినుండి రక్షించేందుకు సకాలంలో ఎరువులు పురుగుమందులు వేసామని అన్నాడు. గతనెలలో ఒక టమాటా బాక్సు అమ్మితే రకాన్ని బట్టి వెయ్యినుంచి 2400 వరకూ రాబడి వచ్చిందని, పూణె జిల్లాలోని జున్నార్ ప్రాంతంలో వాణిజ్యపంటరైతులు భారీగా టమోటా పంటను పండించారని ధరలు అధికంగా ఉండటంతో వారంతా కోటీశ్వరులు అయ్యారని తుకారాం అన్నాడు. నారాయణగంజ్‌లో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీలో 20 కిలోల మంచిరకం టమోటాలధర 2500 ఉందని, ఒక్కో కిలో 125కి విక్రయిస్తున్నట్లు తెలిపాడు. అదే ఢిల్లీ, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో కిలో టమోటా 250 వరకూ విక్రయిస్తున్నట్లు తెలిపాడు. ఈసీజన్‌లో టమోటాలకు మంచి డిమాండ్ వచ్చిందని అందుకే తమకు సాగుబడితో అధిక రాబడి సమకూరిందని తుకారాం బాగోజీ చెప్పాడు.

# నవజాత శిశువుల ఆకలి తీర్చిన అమ్మకు గిన్నిస్ రికార్డు

**వాషింగ్టన్, జులై 15:** తల్లి పాల గొప్పతనం ఏంటో అందరికీ తెలుసు. బిడ్డ ఎదుగుదలలో అవి ఎంతో కీలకం. అయితే కొందరు పసిపిల్లలు వివిధ కారణాలతో తల్లిపాలకు దూరం అవుతుంటారు. అలాంటి ఎంతో మంది పిల్లల ఆకలి తీర్చిందో మాతృమూర్తి ఆమె సహృదయానికి గిన్నిస్ రికార్డ్లు దక్కింది. అమెరికాలోని ఒరెగాన్‌కు చెందిన పాలిసాబెత్ అండర్సన్ సియోర్రాకు ఇద్దరు సంతానం. తన బిడ్డలకు పాలు పట్టడంతో పాటు 2015 నుంచి 2018 మధ్యలో 1599.68 లీటర్ల చనుబాలను విరాళంగా అందించింది. ఈ స్థాయిలో పాలను దానం చేయడంతో ఆమె గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుంది. ఈ లెక్క కేవలం పాల బ్యాంకులకు ఇచ్చినవి మాత్రమే. ఇంక ఆమె వివిధ రూపాల్లో తన పాలను అందించింది. ఎలిసాబెత్ గిన్నిస్ వరల్డ్ రికార్డుతో మాట్లాడుతూ,' ఓ సారి ఫ్యూర్టెరికో'లో ఒక నవజాత శిశువుకు పాలుపట్టాను. ప్రసవం సమయంలోని సమస్యలతో ఆ బిడ్డ తల్లిని కోల్పోయింది. ఆ చిన్నారిని రక్షించుకోవడానికి తండ్రి ఒక మిల్క్ బ్యాంకు నుంచి పాలుకొంటున్నారు. నా భర్తది ఫ్యూర్టెరికో కావడంతో ఓ సారి నేను ఆ ద్వీపానికి వెళ్లాను. అప్పుడే ఆ బిడ్డ గురించి తెలిసి పాలిచ్చాను' అని చెప్పారు. తర్వాత అలా వేలాది మంది పసికందులకు ఆకలి తీర్చడం సంతోషంగా అనిపించేదంటూ ఆనందం వ్యక్తం చేశారు. హైపర్‌లాక్టేషన్ సిండ్రోమ్ కారణంగా ఎలిసాబెత్‌కు పాలు ఎక్కువగా ఉత్పత్తి అయ్యేవట. ఇలా తనలోని లోపం ఎందరో చిన్నారుల ఆకలి తీర్చడానికి ఉపయోగపడిందని, చివరకు గిన్నిస్ రికార్డును ఇచ్చిందని సంతోషం వ్యక్తంచేశారు. అలాగే తల్లిపాలు ఇవ్వడానికి ఉపయోగించే పరికరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.



# హర్యానా నీటిని మళ్లించడం వల్లే ఢిల్లీలో వరదలు : ఆప్

**న్యూఢిల్లీ, జులై15:** ఢిల్లీతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో మూడు రోజులుగా వర్షాలే లేవు. అయినా యమునా నది నీటిమట్టం తగ్గకపోగా పెరుగుతోంది. లోతట్టు ప్రాంతాల్లోకి నీళ్లు చేరాయి. ఇందుకు కారణం హర్యానా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని మళ్లించడమే అని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపించారు. ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ కూడా ఇవే ఆరోపనలు చేశారు. ఢిల్లీ సర్కార్‌ను బదనాం చేయడానికే హర్యానాలోని బిజెపి ప్రభుత్వం హత్నికుండ్ బ్యారేజీ నుంచి నీటిని వదులుతోందని ఆప్ నేతలు విమర్శించారు. హత్నికుండ్ బ్యారేజీకి మూడు కెనాల్స్ ఉన్నాయని, ఒక కాలువకు నీళ్లు వదిలితే ఉత్తరప్రదేశ్‌కు వెళతాయని, మరోదాంట్లో నుంచి ఢిల్లీ, మూడో కాలువ నుంచి హర్యానాకు నీళ్లు వదలవచ్చని ఎంపి సంజయ్‌సింగ్ చెప్పారు. అయితే హర్యానాలోని బిజెపి ప్రభుత్వం మాత్రం ఢిల్లీ సర్కార్‌ను ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతో మూడు కాలువలను తెరిచి నీటిని వదిలితే ఢిల్లీలో ఈ స్థాయిలో వరదలు వచ్చేవి కాదని చెప్పారు. అయితే ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపణలను హర్యానా ప్రభుత్వం ఖండించింది. ప్రభుత్వం తరఫున సమాచారశాఖ ట్విటర్‌లో జవాబిచ్చింది. ఆప్ ప్రభుత్వ ఆరోపణలు ప్రజలను తప్పుదోవపట్టించేలా ఉన్నాయని ఆరోపించింది. వరదల నివారణలో తమ అశక్తతను, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కప్పిపుచుకునేందుకు ఆప్ నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని హర్యానా ప్రభుత్వం విమర్శించింది. హర్యానా ముఖ్యమంత్రి సలహాదారు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేవేంద్ర సింగ్ ఈ విషయంపై స్పందించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం హత్నికుండ్ బ్యారేజి నుంచి విడుదల చేసే నీటి పరిమాణాన్ని బట్టి ఏ కాలువలోకి వదలాలనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. బ్యారేజ్ ఔట్‌ఫ్లో ఒక లక్ష క్యూసెక్కుల కన్నా ఎక్కువగా ఉంటే తూర్పు, పశ్చిమకాలువలోకి నీటిని విడుదల చేయకూడదని వివరించారు. ఆ రెండు కాలువల నిర్మాణాలు, గేట్ల సామర్థ్యం ఆధారంగా సిడబ్ల్యుసి ఈ సూచనలు చేసిందని చెప్పారు. అందువల్లే ఆ రెండు కాలువలను క్లోజ్ చేసి యమునా నదిలోకి నీటిని వదులుతున్నామని దేవేంద్రసింగ్ చెప్పారు.

# చిరాగ్ పాశ్వాన్‌కు ఎన్డీయే ఆహ్వానం

**న్యూఢిల్లీ, జులై15:** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాత మిత్రులను కలుపుకుని వెళ్లే ప్రయత్నంలో బిజెపి పావులు కదుపుతోంది. ఈ నెల 18న జరగనున్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి సమావేశానికి హాజరుకావాల్సిందిగా లోక్‌జనశక్తి పార్టీ చిరాగ్ పాశ్వాన్‌ను బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఆహ్వానించారు. ఈ విషయాన్ని నడ్డా ఒక ట్వీట్‌లో తెలియజేశారు. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 9 యేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలో జరిగే ఎన్‌డిఎ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షత వహించనున్నారు. కాగా కేంద్రంలోని




బిజెఇపతో ఎల్‌జెపికి పొత్తు ఉంది. 2021లో చీలిక తలెత్తడంతో ఎల్‌జెపికు ఎన్నికల సంఘం కొత్త గుర్తు కేటాయించింది. కేంద్ర మంత్రి పశుపతికుమార్ పరస్ నాయకత్వంలోని ప్రత్యర్థి ఎల్‌జెపి వర్గం రాష్ట్రీలయ లోక్‌జనశక్తి పార్టీగా కొనసాగుతోంది. ఎల్‌జెపికు లోక్‌సభలో ఒక సీటు ఉంది. ఎన్‌డిఎ సమావేశానికి బిజెపి ఆహ్వానంపై ఎల్‌జెపి చీఫ్ చిరాక్ స్పందించారు. ఎన్‌డిఎ సమావేశానికి హాజరుకావడం, లోక్‌సభ ఎన్నికల్లో అధికార కూటమితో పొత్తు విషయంపై పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సమయం సందర్భం వచ్చినప్పుడు వివిధ అంశాలపై తాము బిజెపికి మద్దతిచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

# నేనే ప్రిగోజిన్ స్థానంలో ఉంటే..

## వాగ్నర్ బాస్ గురించి బైడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జులై 15:** వాగ్నర్ గ్రూప్ అధినేత ప్రిగోజిన్ భవితవ్యంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తనదైన శైలిలో స్పందించారు. ఆయనపై విషప్రయోగం జరగొచ్చేమోనంటూ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ప్రిగోజిన్ చేసిన తిరుగుబాటు, ఆ తర్వాత పరిణామాలను ఉద్దేశించి బైడెన్ ఈ విధంగా స్పందించారు. 'ప్రిగోజిన్ ఎక్కడున్నారో అమెరికాకు తెలీదు. అతడి స్థానంలో నేనుంటే..నేను తీసుకునే ఆహారం



విషయంలో జాగ్రత్తగా ఉంటాను. నా మెనూపై ఓ కన్నేసి ఉంచుతాను' అంటూ ప్రిగోజిన్‌పై విష ప్రయోగం జరగొచ్చేమోనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. ఇక సరదా మాటలన్నీ పక్కన పెడితే, రష్యాలో ప్రిగోజిన్ భవిష్యత్తు ఏంటో ఎవరికీ కచ్చితంగా తెలియదని నేను భావిస్తున్నాను అని కూడా అన్నారు. రష్యా సైన్యంతో కలిసి ఉక్రెయిన్ యుద్ధంలో పోరాడుతోన్న వాగ్నార్ గ్రూప్, జూన్ 24న తిరుగుబాటుకు దిగిన విషయం విదితమే. దానిలో భాగంగా రొస్తోవ్–ఆన్–డాన్ నగరంలోని రష్యా సైనిక కార్యాలయాన్ని ఆధీనంలోకి తీసుకుంది. మాస్కోలోని సైనిక నాయకత్వాన్ని కూలదోసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో మధ్యవర్తిత్వంతో ఈ తిరుగుబాటు ఆగిపోయింది. దీని తర్వాత రష్యా అధ్యక్షుడు పుతిన్–ప్రిగోజిన్ మధ్య చర్చలు జరిగాయి. తర్వాత పుతిన్ మాట్లాడుతూ, వాగ్నర్ పిఎంసి అనేది లేదు. మా చట్టాలు ప్రైవేట్ సైన్యాలకు అనుమతి ఇవ్వవు. వాస్తవానికి వాగ్నర్ గ్రూప్ ఉంది. కానీ చట్టం దృష్టిలో మాత్రం అటువంటి సంస్థ లేదు. దీనిని చట్టపరంచేయడం ఓ ప్రత్యేకమైన విషయం. ఆ విషయాన్ని స్టేట్ డూమా చర్చించాల్సి ఉంటుంది అని పేర్కొన్నారు. అలాగే వాగ్నర్ బాధ్యతల నుంచి ప్రిగోజిన్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రిగోజిన్‌పై విష ప్రయోగం జరగొచ్చని గతంలోనూ ఊహాగానాలు వినిపించాయి. ఈ మధ్య పుతిన్‌ను ఎదిరించిన ప్రతిపక్ష నేత అలెక్సీ నవానీ సహా కొందరిపై విషప్రయోగం జరిగినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే బైడెన్ దీనిపై స్పందించారు.

# వరదనష్టం కింద 2000 కోట్లు అందించండి

## కేంద్రానికి హిమాచల్ సిఎం విజ్ఞప్తి



**సిమ్లా, జులై 15:** హిమాచల్‌ప్రదేశ్‌లోకురిసిన భారీ వర్షాలు, వరదలకు నష్టపరిహారంగా రెండువేల కోట్లు మంజూరుచేయాలని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు కేంద్రానికి విజ్ఞప్తిచేసారు. తాత్కాలిక పరిహారంగా అందచేస్తే ప్రజలకు ఎంతో మేలుచేసినట్లవుతుందన్నారు. రాష్ట్రంలో వరదలనష్టం ఎనిమిదివేల కోట్లకుపైగా ఉందని చెప్పిన ముఖ్యమంత్రి పరిహారం పెంపుకోసం వరద పరిహారాల నియమావళిని సైతంసవరించనున్నట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడిన సుకుకు కేంద్రం అన్ని విధాలా సాయంగా ఉంటుందని హామీ ఇచ్చారు.తక్షణ సాయంగా 189 కోట్లు విడుదలచేస్తున్నట్లుప్రకటించారు. ప్రస్తుతం ప్రతి బాధితుడు ఐదువేల రూపాయలు సాయం పొందుతున్నాడని, ఈ మొత్తం సవరించి రెట్టింపు అందించాలనిచూస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా కూడా వరద సహాయనిధికి ఒక నెల జీతం విరాళంగా ప్రకటించినట్లుముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలోని ఐఎఎస్ అధికారులు, హిమాచల్ పాలనా సేవల అధికారులసంఘాలు కూడా సిఎం నిధికి ఒకరోజు జీతం అందచేసారు. బిజెపి ఎమ్మెల్యేలు కూడా ప్రజలకోసం జీతం విరాళంగా అందించాలని కోరారు. రక్షణ, పునరావాసం, పునరుద్ధరణ అంశాలప్రకారం నడుస్తోందని, మొత్తం 75వేలమందికిపైగా చిక్కుకుపోయిన పర్యాటకులను రక్షించామని, లాహౌల్, స్పితిలోని మంచుప్రాంతంలో నిలిచిపోయిన 250 మందిని కూడా రక్షించినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకూ 67 వేలమంది పర్యాటకులు సురక్షితంగా బయటకువచ్చినట్లు తెలిపారు. మౌలికవనరుల పునరుద్ధరణపై ఫోకస్‌పెంచినట్లు తెలిపారు. కసోల్, తీర్థన్ వ్యాలీల్లో కొందరు పర్యాటకులు ఉన్నారని, వారందరికీ నిత్యావసరాలను అందించినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రకృతి విపత్తుల సహాయనిధినుంచి 1100 కోట్లు విడుదలచేసిందని, ప్రజాపనులశాఖ, జలశక్తి శాఖలకు రాష్ట్ర ఉపద్రవ నివారణ సహాయ నిధి వంటివి వెచ్చిస్తున్నట్లు సుఖు వివరించారు. 180 కోట్లరూపాయలు కేంద్రంనుంచి వచ్చినట్లు తెలిపారు. కేంద్రం గతేడాదినుంచి 315 కోట్లు విడుదల చేయాల్సి ఉందని ఆమొత్తం కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. హిమాచల్‌లో ప్రకృతి విపత్తుల కారణంగా 108 మందిచనిపోయారు. ఇప్పటికీ 12 మంది ఆచూకీ గల్లంతయింది. 667 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. 1264 ఇళ్లు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. విద్యుత్, మంచినీరు, రోడ్లు దారుణంగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగింది.

# ఆస్ట్రేలియాలో దారుణం

## భారతీయ విద్యార్థిపై ఇనుపరాడ్లతో దాడి

**మెల్‌బోర్న్, జులై 15:** ఖలిస్తానీ తీవ్రవాదాన్ని వ్యతిరేకించే ఓ భారతీయ విద్యార్థిపై ఆస్ట్రేలియాలో దాడి జరిగింది. అతడిని ఖలిస్తానీ మద్దతుదారులు ఇనుపరాడ్లతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. సిడ్నీ నగరంలోని మేరీలాండ్‌లో ఈ ఘటన జరిగింది. భారతీయ విద్యార్థి తన వాహనంలో బయటకు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా అయిదుగురు ఖలిస్థానీ వాదులు యువకుడిని చుట్టుముట్టారు. కారులో ఉన్న అతడి దవడపై ఇనుపరాడ్డుతో పొడిచాడు. ఈ లోపు మరికొందరు వాహనం తలుపు తెరిచి విద్యార్థిని బయటకు లాగి కింద పడేసి ఇనుపరాడ్లతో ఇష్టారీతిన దాడి చేశారు. ఖలిస్థానీ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తే ఇలాగే జరుగుతుందని అతడికి వార్నింగ్ ఇచ్చారు. ఈ ఘటనను ఓ గుణపాఠంగా భావించాలని యువకుడికి సూచించిన వారు అతడి తీరు మారకపోతే ఇలాంటి గుణపాఠాలు మరిన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యువకుడికి తల, చేతులు, కాళ్లపై తీవ్ర గాయాలు కావడంతో అతడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకున్న న్యూసౌత్ వేల్స్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా, మేరీలాండ్ ఎంపి ఈ ఘటనను ఖండించారు. తమ ప్రాంతంలో హింసాత్మక చర్యలకు స్థానం లేదని వ్యాఖ్యానించారు.

# అధ్యక్ష భవనానికి తెగిన వేలు పార్శిల్, ఫ్రాన్స్‌లో కలకలం



**పారిస్, జులై 15:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అధికారిక నివాసం ఎలిసీ ప్యాలెస్‌లో 'తెగిన వేలు'తో ఉన్న ప్యాకేజీ కలకలం సృష్టించింది. ఈ వారం ఆరంభంలో అధ్యక్ష భవనానికి వచ్చిన ఓ ప్యాకేజీలో ఈ వేలును సిబ్బంది గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను పారిస్ ప్రాసి క్యూ టర్ అధికారి తాజాగా ధ్రువీకరించినట్లు వెల్ల డించాయి. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ వేలు.. ప్యాకేజీని పంపించిన వ్యక్తిదే అయి ఉంటుందని ప్రాసిక్యూటర్ అధికారి అనుమానిస్తున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అతడి మానసిక స్థితి సరిగా లేకపోయి ఉండొచ్చని భావిస్తున్నట్లు తెలిసింది. ఈ వార్తలపై ఎలిసీ ప్యాలెస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇటీవల ఫ్రాన్స్‌లో పెద్ద ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్న కొద్ది రోజులకే అధ్యక్ష భవనానికి ఇలా తెగిన వేలితో బెదిరింపులు రావడం విశేషం. గత నెల పోలీసుల కాల్పుల్లో ఓ 17 యేళ్ల యువకుడు మృతి చెందడటంతో పెద్ద ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్న విషయం విదితమే.

వేలాది మంది ఆందోళనకారులు కొన్ని వారాల పాటు రోడ్లపై చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. పలు ప్రభుత్వ భవనాలు, వాహనాలకు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య జరిగిన ఘర్షణల్లో పలువురు గాయపడ్డారు. దీంతో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఆందోళనకారులు శాంతించాలని పిలుపునిచ్చారు.

# హిమాచల్‌కు మరో రూ.180 కోట్ల సాయం

**న్యూఢిల్లీ,జులై 15:** వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆర్థిక సాయం అందించింది. రాష్ట్రం వరద ప్రభావం నుంచి కోలుకోవడానికి రెండో విడత సహాయ నిధిని ముందస్తుగా విడుదల చేసేందుకు కేంద్ర మంత్రి అమిత్ షా ఆమోదం తెలిపారు. రూ.180.40 కోట్లకు ఎస్‌డిఆర్‌ఎఫ్‌కి కేటాయించారు. వరద బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కేంద్రం హిమాచల్ ఎస్‌డిఆర్‌ఎఫ్‌కి 2023–24 సంవత్సరంలో విడుదల చేయాల్సిన సహాయ నిధిని ముందుగా విడుదల చేయనున్నట్లు అధికారిక ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటికే జులై 10న మొదట విడత కింద రూ.180.40 కోట్లను విడుదల చేసింది. రెండో విడతలో మరో రూ.180.40 కోట్లను విడుదల చేసేందుకు మంత్రి ఆమోదం తెలిపారు.

హిమాచల్ ప్రదేశ్‌లో ఇటీవల భారీ వర్షాలకు భీకర వరదలు సంభవించిన విషయం విదితమే. దీంతో రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్రం ముందుకొచ్చింది. ఎన్డీఆర్ఎఫ్ బలగాలతో పాటు బాధితులను తరలించేందుకు ఒక పారా ఎస్ఎఫ్‌తో పాటు 205 ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్లను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెండు ఎంఐ–17వి5 హెలికాప్టర్‌లను బాధితులను తరలించేందుకు పనిచేస్తున్నాయి.

# విద్యార్థినిని తాకింది 10 సెకన్లేనంటూ నిర్దోషిగా తేల్చిన కోర్టు!

**రోమ్, జులై 15:** విద్యార్థినిపై లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో ఇటలీలోని ఓ కోర్టు ఇచ్చిన తీర్పు అందర్నీ నివ్వెరపర్చింది. ఈ కేసులో నిందితుడు కేవలం 10 సెకన్ల కంటే తక్కువ సమయమే ఆ విద్యార్థినిని తాకడని పేర్కొంటూ అతడిని నిర్దోషిగా తేల్చింది. దీంతో ఈ తీర్పుపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే..రోమ్‌కు చెందిన ఓ 17 యేళ్ల విద్యార్థిని స్థానిక ప్రైవేట్ స్కూల్లో చదువుతోంది. ఈ స్కూల్లో కేర్‌టేకర్‌గా పనిచేస్తున్న 66 యేళ్ల ఆంటోనియో అవోలా తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని గతేదాది ఏప్రిల్‌లో ఫిర్యాదు చేసింది. ఆ రోజు తాను స్నేహితురాలితో కలిసి స్కూల్లో మెట్లెక్కుతుండగా, కేర్‌టేకర్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలు పేర్కొంది. తన వెనుక భాగంపై చేతులతో తడిమి, తన లోదుస్తులను కిందకు లాగేందుకు అతడు ప్రయత్నించినట్లు తెలిపింది. ఆ తర్వాత తనను పైకెత్తాడని, తాను భయపడిపోవడంతో జోక్ చేశానంటూ కేర్‌టేకర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు ఆంటోనియోపై కేసు నమోదు చేశారు. దీనిపై స్థానిక కోర్టులో విచారణ జరగ్గా, ఆ విద్యార్థినిని తాను తాకడం నిజమేనని అతడు అంగీకరించాడు. అయితే తాను సరదాగానే అలా చేశానని కోర్టుకు తెలిపాడు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం తాజాగా అతడిని నిర్దోషిగా తేలుస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి.' కామ వాంఛతో తాను ఈ పనిచేయలేదని, కేవలం సరదాగా చేసినట్లు నిందితుడు చెప్పిన వాదనను మేం అంగీకరిస్తున్నాం. బాలికను అతడు కేవలం 5 నుంచి 10 సెకన్ల లోపు మాత్రమే తాకాడు. నేరంగా పరిగణించడం అనాలోచితమంది.

# నివాసయోగ్యంకాని నగరాల్లో కరాచికి ఐదో ర్యాంకు

**కరాచి, జులై 15:** ప్రపంచంలో అత్యంత దయనీయంగాను, నివసించేందుకుఅనుకూలంగాలేని అధ్వాన్న నగరంగా కరాచీ నమోదయింది. ఇపుడు ప్రపంచంలో ఎవరూ కూడా ఈనగరంలో నివసించేందుకు ఇష్టపడరనిఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ నివేదిక విడుదలచేసింది. 2023 గ్లోబల్ లివబులిటీ ఇండెక్స్ సూచీని ఈఐయు విడుదలచేసింది. ప్రపంచంలో 173 నగరాల్లో 169వ స్థానంలో కరాచీ ఉంది. కరోనా మహమ్మారి తర్వాత సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి చేసిన ప్రయత్నాల ఆధారంగాచేసుకుని సుస్థిరత, ఆరోగ్యసంరక్షణ, సంస్కృతి, పర్యావరణ, విద్య,మౌలిక సదుపాయాలను పరిగణనలోనికి తీసుకని జీవన పరిస్థితులను అంచనావేస్తోంది. కరాచీలో వీటన్నింటి ఏర్పాటుల్లోను పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయి. పాకిస్థాన్‌లోని కరాచీని ప్రపంచంలోని మొదటి ఐదు అత్యల్ప నివాసయోగ్యమైన పట్టణ కేంద్రాల్లో ఒకటిగా



పరిగణిస్తున్నారు. లాగోస్, అల్జీర్స్, ట్రిపోలి, డమాస్కర్‌లు మాత్రమే కరాచి కింది ర్యాంక్‌లోఉన్నాయి. నివాసయోగ్యతను అంచనావేయడానికి 1-100 రేటింగ్స్‌ను నిర్ణయిస్తుంది ఇక్కడ ఒక పాయింట్ వస్తే భరించలేనిదిగాను, 100 రేటింగ్ వస్తే దానిని ఆదర్శమైనదిగాను ఎకనామిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్‌పరిగణించింది. ఐదు అంశాల్లో కరాచీ నగరం 42.5 స్కోరును మాత్రమే సాధించింది. స్థిరత్వ సూచికలో 20 పాయింట్లు,ఆరోగ్యంసరక్షణలో 50, సంస్కృతిపర్యావరణంలో 38.7,విద్యలో 75,మౌలిక సదుపాయాల్లో 51.8 స్కోరుచేసింది. ఇది ఆదర్శం కంటే తక్కువ కావడంతో అతి తక్కువ నివాసయోగ్యమైన నగరాల్లో ఐదో ర్యాంకును దక్కించుకుంది. ఈఐయు సూచీలో కరాచి చరిత్రకూడా అంతగా లేదు.

# దేశంలోని 50శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ,జులై 15:** దేశంలో సుమారు సగం మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్‌కేసులు ఉన్నాయని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ప్రకటించింది. 29 శాతం మంది ఎమ్మెల్యేలపై హత్య, అత్యాచారం వంటి తీవ్రమైన నేరాభియోగాలుకూడా ఉన్నాయి. సుమారు 44శాతంమందిప్రజాప్రతినిధులపై ఈక్రిమినల 'కేసులున్నట్లుఎడిఆర్ వివరించింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీల్లోని 4001 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో ఇచ్చిన అఫిడవిట్లను పరిశీలించి ఈ నివేదికను రూపొందించామని ఎడిఆర్ వెల్లడించింది. 1136 మంది ఎమ్మెల్యేలు తమపై అత్యంత తీవ్రమైన క్రిమినల్ కేసులున్నాయని వెల్లడించారు. హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపైనేరాలు వంటి ఆరోపణలు వీరిపై ఉన్నాయి. అత్యధికంగా కేరళలో 70శాతంమంది మొత్తం 135 మంది ఎమ్మెల్యేల్లో 95 మంది సిట్టింగ్‌లపై క్రిమినల్‌కేసులున్నాయి. ఆ తర్వాత బీహార్‌లోని 242 మంది ఎమ్మెల్యేల్లో 161 మందిపై కేసులున్నట్లు తేలింది. అలాగే దేశరాజధాని ఢిల్లీలోని 70 మంది ఎమ్మెల్యేల్లో 44 మందిపై కేసులున్నాయి. మహారాష్ట్రలోని 284 మంది ఎమ్మెల్యేల్లో 175మందిపైనా, తెలంగాణలోని 118 మంది ఎమ్మెల్యేల్లో 72 మందిపైనా కేసులున్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. తమిళనాడులోని 224 మందిలో 134 మంది క్రిమినల్‌కేసులు ఎదుర్కొంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని 403 మంది ఎమ్మెల్యేలకుగాను 155 మందిపై తీవ్రమైన క్రిమినల్‌కేసులున్నాయి. ఢిల్లీలో 53శాతం, బీహార్‌లో 50శాతం, మహారాష్ట్రలో 40శాతం, జార్ఖండ్‌లో 39శాతం, తెలంగాఈణలో 39శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్రస్థాయి నేరాలతో అభియోగాలున్నాయి. దేశవ్యాప్తంగా 114 మంది ఎమ్మెల్యేలు మహిళలపై నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా 14 మందిపై అయితే అత్యాచారంచేసినట్లుగా కేసులున్నాయి. ఇక దేశంలోని అన్నిరాష్ట్రాల ఎమ్మెల్యేల ఆస్తులను పరిశీలిస్తే ఎమ్మెల్యేల సగటు ఆస్తి 13.63 కోట్లుగా ఉంది. అత్యధికంగాకర్ణాటకలో ఎమ్మెల్యేల సగటు ఆస్తి 64.39 కోట్లుగా ఉంటే తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సగటున ఒక్కో ఎమ్మెల్యేకు 28.24 కోట్లు ఆస్తి ఉంది. అత్యల్పంగా త్రిపురలో ఎమ్మెల్యేల సగటు ఆస్తి 1.54కోట్లుగా ఉంది. మొత్తం 4001 మంది ఎమ్మెల్యేల్లో 88మంది బిలియనీర్లు వీరిలో ఒక్కొక్కరికి 100 కోట్లకుపైనే ఆస్తులున్నాయి. కర్ణాటకలో అత్యధికంగా 32 మంది బిలియనీర్ ఎమ్మెల్యేలున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లలోనూ కొందరు ఎమ్మెల్యేల ఆస్తులు 100 కోట్లకుపైనే ఉన్నట్లు ఎడిఆర్ తన నివేదికల్లో స్పష్టంచేసింది.

**మొత్తం ఎమ్మెల్యేల్లో 88 మంది బిలియనీర్లు**

**కర్ణాటకలో 32 మంది బిలియనీర్ ఎమ్మెల్యేలు**

**ఎన్నికల అఫిడవిట్లు అధ్యయనంచేసిన ఎడిఆర్ నివేదిక**

ADR Association for Democratic Reforms

# ప్రజా ప్రభుత్వం రావాలి..ఫ్యూడల్ రాజ్యం పోవాలి

### బిజెపి భూస్వాముల అధ్వర్యంలో బిఆర్ఎస్ అరాచక పాలనపై అవగాహన కోసమే పాదయాత్ర

### కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క



శనివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్,జూలై 15 ప్రభాతవార్త:** దేశంలో క్యాపిటలిస్టు వర్గల్‌జాతి సంస్థల అధ్వర్యంలో భూస్వాముల అధ్వర్యంలో అరాచక పాలన నడుస్తున్నదని ప్రజలకు అవగాహన కలిపించేందుకు పాదయాత్ర చేశానని కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క చెప్పారు. ఇందిరాభవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ బలంగా ఉందని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని భట్టివిక్రమార్క ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఫ్యూడల్, దేశంలో క్యాపిటలిస్టులు కలిసి తెలంగాణని ఇబ్బంది పెడుతున్నారని భట్టి మండిపడ్డారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే ప్రభుత్వాన్ని తీసుకొస్తామని ధీమాను వ్యక్తంచేశారు. సంపద, వనరులు స్వేచ్ఛ పాలకుల మాత్రమే పరిమితంఅయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్లలో ఏదో అద్భుతం జరుగుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భ్రమ కలిపిస్తున్నారని ఆయన విస్మయం వ్యక్తం చేశారు. తెలంగాణ వనరులు ప్రభుత్వ పెద్దలు దోచేస్తున్నారని ఆరోపించారు. ధరణి అనేది ఒక మహమ్మారిగా మారిందని విమర్శించారు.ధరణిలో మా భూములు మాకు కాకుండా చేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో యువత నిరాశలో ఉన్నారని టెబుల్ టెన్నిస్ మహిళా క్రీడాకారిణి జీవితాన్ని భట్టి వివరించారు. టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి దళిత మహిళ ఉద్యోగం దొరకక పోవడంతో సోడాలు కొట్టుకొని బ్రతుకుతున్నదని ఆయన చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ పొందిన ఆ మహిళ తొమ్మిదేళ్లగా టీచర్ల భర్తీ నియామక ప్రక్రియ చేపట్టక పోవడంతో నిరుద్యోగిగా ఉండని ఆయన చెప్పారు. వృత్తిదారులు నిర్లక్ష్యం చేయడంతో టిసిలు, మద్దతు ధర చెల్లించకపోవడంతో రైతులు అన్యాయానికి గురువుతున్నారని ఆయన అన్నారు.చేనేత కార్మికులు జిఎస్‌టి వల్ల ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. సింగరేణిని బొందపెడుతున్న బిఆర్ఎస్‌ను బొందపెట్టాలని కాంగ్రెస్ కి పట్టంకట్టాలని నిరుద్యోగులు విద్యార్థులు భావిస్తున్నారని ఆయన చెప్పారు. ఐరిస్‌లో కెసిఆర్ టోటల్‌గా ఫైల్ అయ్యారని ఆయన చెప్పారు. కెసిఆర్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరు. స్వేచ్ఛలేకుండా పోయింది. భయం భయంగా బతుకాల్సిన పరిస్థితి తెలగాణలో వుంది.

తెలంగాణలో సామాజిక ఆర్థిక అంతరాలు కూడా పెరుగుతున్నాయి. వేల కోట్ల కాంట్రాక్టులు పొందిన కాంట్రాక్టర్లు ఒక పక్క తినడానికి తిండిలేని ప్రజలు మరోపక్క, 20మిలియన్ స్క్వేర్‌ఫీట్స్ రియల్టర్లు ఒక వక్క 20 గజాల స్థలం కూడా లేని పేదలు మరో పక్క ఉన్నారని అందుకే ఇందిరమ్మరాజ్యం రావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అందుతున్న సాగునీరంతా కాంగ్రెస్ చలవే, కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల నుంచి నీరు అందుతుంది. కొత్తగా కట్టిన ప్రాజెక్టునుంచి ఎకరం భూమికి కూడా నీరు అందడం లేదు. ఏ ఐ సి సి ఆదేశాల మేరకు మార్చి 16 నుంచి జూలై 2 వరకు 1364 కి.మీ మేరకు పీపుల్ మార్చ్ చేశానని ఆయన చెప్పారు. త్వరలో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు సందర్శించి సెల్ఫీలు తీసుకుంటామని వాటి ప్రాముఖ్యతను నిర్మాణ వ్యయాలను ప్రజలకు వివరిస్తా అని భట్టి విక్రమార్క అన్నారు.

## 18న రైతుల రుణమాఫీ కోసం ఆందోళన

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గత ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.2018లో కెసిఆర్ ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రైతుల అన్ని రుణాలను మాఫీ చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు.అధికారంలోకి వచ్చినప్పటికీ రుణమాఫీ ఇప్పటి వరకు జరగలేదన్నారు. తక్షణమే రైతులకు ఇచ్చిన రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 18ననిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.రైతులకు లక్షరూపాయలలోపు ఉన్న రుణాలను వెంటనే మాఫీచేయాలని డిమాండ్‌చేస్తూ నిరసనలు చేపడతామన్నారు.

## నేటి నుంచి పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర

### జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ప్రారంభం

### సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** సిపిఎస్‌ను రద్దు చేసి... పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో నేటి(ఆదివారం) నుంచి సంకల్ప యాత్రను సిపిఎస్ యూనియన్ ప్రారంభించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల గుండా సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులను సామాజిక భద్రత కలిగించే పాత పెన్షన్ ఆవశ్యకతను ప్రభుత్వ దృష్టికి తెలియజేడానికి సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి ఈడిగ నరేష్ గౌడ్ రాష్ట్ర బృందం నేడు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో మొదలై రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా, రెవిన్యూ కేంద్రాల్లో జూలై 31 వరకు ఈ యాత్ర కొనసాగనుందని సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞతెలిపారు. ముగింపు యాదాద్రి జిల్లాలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ముగుస్తుందని తెలిపారు. టియుటిఎఫ్ రాష్ట్రంలోని టీజీవో, టీఎన్‌జీవో, పీఆర్‌టీయూ టీఎస్, రెవిన్యూ, ట్రెసా, జ్యుడిషియల్, అగ్రికల్చర్, ఇరిగేషన్, వైద్య, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఎస్టీయూ టీఎస్ ఇతర ఉపాధ్యాయ సంఘాలు సిపిఎస్ చేస్తున్న ఓపిఎస్ సాధన సంకల్ప యాత్రకు సంపూర్ణ మద్దతు తెలిపారని చెప్పారు. ఇప్పటికే దేశంలో 5 రాష్ట్రాలు సిపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌స్కీమును అమలు చేయనున్నట్లు ప్రకటించాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమును అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలి

### జిల్లాలకు అదనపు కలెక్టర్లు, డిపిఓలు, డిఆర్‌డిఓలకు మంత్రి ఎర్రబెల్లి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలని, హరితహారంలో లక్ష్యాలకనుగుణంగా గ్రామాల్లో మొక్కలు విరివిగా నాటాలని, దశాబ్ది సంపద వనాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులలో వేగం పెంచాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో జిల్లాల అదనపు కలెక్టర్లు, డిపిఓలు, డిఆర్‌డిఓలతో పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావు, స్పెషల్ కమిషనర్ ప్రసాద్‌లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అన్ని గ్రామాలను కడిగిన ముత్యంలా చేశారన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలలో 6544 గ్రామపంచాయతీ భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన 6,255 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. హరితహారంలో భాగంగా పంచాయతీరాజ్ శాఖకు 6.7కోట్ల మొక్కలు నాటే లక్ష్యం ఇవ్వగా ఇప్పటి వరకు 2.25కోట్ల మొక్కలు నాటినట్లు మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మిగిలిన మొక్కలను కూడా త్వరగా నాటాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొత్త వ్యవసాయ భూముల్లో దశాబ్ది సంపదవనాలు ఏర్పాటు చేయాలని, హార్టికల్చర్ ప్లాంటేషన్‌ను 50వేలచోట్ల చేయాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, డిఆర్‌డిఓ, డిపిఓలు, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్

### 18, 19 తేదీల్లో మండలాల్లో బైక్ ర్యాలీలు

### ఆగస్టు 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు

### దశల వారీగా పోరాట కార్యక్రమాలు ప్రకటించిన యుఎస్‌పిసి

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) నిర్ణయించింది. అలాగే జూలై18, 19 తేదీల్లో మండలాల్లో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు యుఎస్‌పిసి నేతలు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించడం కోసం యుఎస్‌పిసి శనివారం టిఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. సమావేశంలో స్టీరింగ్ కమిటీ నాయకులు చావ రవి జంగయ్య, లక్ష్మారెడ్డి, వై అశోక్ కుమార్, పి నాగిరెడ్డి, ఎం సోమయ్య, లింగారెడ్డి, పోచయ్య, సైదులు, బి.కొండయ్య,హరికృష్ణ, శ్రీను నాయక్, సయ్యద్ షౌకత్ అలీ, కొమ్ము రమేష్, విజయ్‌కుమార్, జాదవ్ వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.స్టీరింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సమావేశం అనంతరం నాయకులు మీడియాకు తెలిపారు. తెలంగాణ మొదటి పీఆర్‌సీ కమిటీ గడువు ముగిసినందున వెంటనే రెండవ పీఆర్‌సీని నియమించి ఐఆర్ ప్రకటించాలని, జూలై 1,2023నుండే మధ్యంతర భృతిని ప్రకటించాలని, రాష్ట్రంలో సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌విధానాన్ని అమలు చేయాలి. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల కోడ్‌ను రూపొందించాలని, జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్స్‌కు 40 శాతం ప్రమోషన్ కోటాను పునరుద్దరించాలి. ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఇహెచ్ఎస్) ఉద్యోగులపై భారం పడకుండా సమగ్రవంతంగా అమలు చేయాలని సమావేశం తీర్మానించినట్లు తెలిపారు. జీవో 317 అమలు అనంతరం బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌజ్ బదిలీలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను, 2015లో రేషనలైజేషన్ సందర్భంగా సర్ఫస్ పేరుతో డీఈవో పూల్‌లో ఉంచిన మరో 6వేల ఖాళీ పోస్టులను బదిలీలు, పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని సమావేశంలో తీర్మానించినట్టు తెలిపారు.

## ఫుడ్ కమిషన్ సభ్యులు, ఇంచార్జ్ చైర్మన్‌గా గోవర్ధన్‌రెడ్డి



**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులుగా, అదేవిధంగా ఇంచార్జ్ చైర్మన్‌గా కొంతం గోవర్ధన్‌రెడ్డి ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. శనివారం ఈ మేరకు వినియోగదారులు, ఫుడ్ అండ్ సివిల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న ఈ ఖాళీ స్థానంలో గోవర్ధన్‌ను నియమిస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొంది.

## దొరపాలనలో ఆత్మహత్యలే శరణ్యం

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో దొర పాలనలో జనాలకు ఆత్మహత్యలే శరణ్యమే, ఉరి తాళ్లే దిక్కు అని వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, జీతాలు రాక ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాలాగా మరొకరికి కష్టం రాకూడదని లేఖలు రాసి మరీ ప్రాణాలు వదులుతున్నారన్నారు. చివరకు పథకాలు దక్కాల్నా గుండెలు ఆగాల్సిందేనన్నారు. నల్గొండలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేసిన, దంపతులను పొట్టపెట్టుకున్న పాపం బందిపోట్ల అధ్యక్షులు కెసిఆర్‌దే అన్నారు. గతంలో జీతాలు రావడం లేదని భర్త మహేష్ ఆత్మహత్య చేసుకుంటే భార్య పుష్పలత సైతం అదేకారణంతో ప్రాణాలు విడిచిందన్నారు. అనాథలైన ఇద్దరి బిడ్డల శాపం ఈ సర్కారుగా ఖచ్చితంగా తగులుతుందన్నారు. అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పే మంత్రి హరీష్‌రావుకైనా మిషన్ భగీరథ కార్మికుల కష్టాలలు పట్టడం లేదన్నారు.మిషన్ భగీరథలో పనిచేసే 16వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులకు శ్రమకు తగ్గవేతనాన్ని పెంచి, వారికి ఉద్యోగ భద్రతకల్పించాలన్నారు. ఇంకో కుటుంబంప్రాణాలు తీసుకోకముందే మొద్దునిద్ర వీడాలన్నారు.

### వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లుకు

# చట్టబ్ధత కల్పించాలి: మందకృష్ణ మాదిగ



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (సికింద్రాబాద్), జూలై 15 ప్రభాతవార్తః** హైదరాబాద్‌లో ఎన్నికల ప్రచారం కోసం 2013లో వచ్చిన మోడీ బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామని చెప్పారని, ఇందుకు సాక్షం కూడా వెంకయ్య నాయుడు, కిషన్‌రెడ్డిలేనని మందకృష్ణ మాదిగ తెలిపారు. పార్సిగుట్టలోని జాతీయ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిపిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని తప్పారని అన్నారు. ప్రధాని మోడి ఇప్పటికే మూడుసార్లు హామీ ఇచ్చారని, ఇచ్చిన ప్రతిసారి కిషన్‌రెడ్డి కూడా పక్కనే ఉన్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని పెట్టాలని మందకృష్ణ మాదిగ కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం బీజేపీలో సాధారణ కార్యకర్త నుంచి అందరు అంగీకరిస్తున్నారని, పార్లమెంట్‌లో మాత్రం బిల్లు పెట్టడం లేదని తెలిపారు. ఇంకా ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్ధంకావడం లేదని అన్నారు. ఇంకా జాప్యం చేస్తే దక్షిణాదిలో మాదిగలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేసినట్లుగా బీజేపీని నిందించే పరిస్థితి వస్తుందని తెలిపారు. వర్గీకరణ సాధించుకునేందుకు కార్యచరణ సిద్ధం చేసుకుంటామని తెలిపారు. ఆగస్టు రెండో వారంలో మాదిగల శక్తిని బీజేపీ చూడాల్సి వస్తుందన్నారు. విశ్వరూప మహాసభ, ఆగస్టు రెండోవారంలో హైదరాబాద్ శివారులో మీటింగ్ జరుపుకుంటున్నట్లు తెలిపారు.వర్గీకరణ విషయంలో రాష్ట్ర బీజేపీ ప్రముఖులు చొరవతీసుకోవాలని కోరారు. లేందటే వారివారి ఇళ్ళను ముట్టడిస్తామని మందకృష్ణమాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు రాగటి సత్యం మాదిగ, మంద కుమార్ మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సోమశేఖర్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యాదర్శి రాగల్ల ఉపేందర్, ఎంఎస్పీ సికింద్రాబాద్ కోఅర్డినేటర్ డప్పు మల్లికార్జున్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ గణేస్ మాదిగ, బిక్కి మురళి కృష్ణ, నర్సయ్య మాదిగ, రవి మాదిగ, అరుణ్ మాదిగ, శ్రీశైలం, అజిత్, మహేష్, నరసింహ్మా, రేణుక, నర్సింగ్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిహరీష్‌రావు సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నాటి సమైక్య పాలనలో తెలంగాణ దుర్భిక్షంగా ఉండేదని..నేడు సిఎం కెసిఆర్ నేతృత్వంలో స్వపరిపాలనలో సుభిక్షంగా అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే అదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర అర్థిక, అరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మెదక్, సంగారెడ్డి నియోజవర్గాలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అయా పార్టీలకు రాజీనామా చేసి జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే హ్యాండ్లుమ్యూ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌ల అధ్వర్యంలో శనివారం మంత్రి సమక్షంలో బిఅర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు గులాబీ కుండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో జయరాములు, కృష్ణ, అంజనేయులు, లక్ష్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, మన్లే మల్లేశం, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ఒప్పంద పత్రాలతో మంత్రి మల్లారెడ్డి, టాస్క్, పలు సంస్థల ప్రతినిధులు

## మరో ప్రపంచంగా హైదరాబాద్ : మంత్రి మల్లారెడ్డి

### గచ్చిబౌలిలో ఘనంగా వరల్డ్ యూత్ స్కిల్స్ డే

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూలై 15 ప్రభాతవార్త:** డిగ్రీలు, పీజీలు చేశామా అనేది ముఖ్యం కాదని, నైపుణ్యం ఉంటేనే జీవితంలో రాణిస్తారని తెలంగాణ కార్మిక, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా తెలంగాణ టాస్క్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ ఎక్సైజ్, యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు ఉత్తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, స్కిల్‌ని అందిపుచ్చుకున్న వారే జీవితంలో ముందడుగు వేస్తారన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టాప్ ఐటి ఉద్యోగులు, ఐటి సంస్థల అధినేతలు, డాక్టర్లు, ఇంజనీర్లు భారతీయులేనని, అందులోనూ తెలుగువారు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. హైదరాబాద్‌ను మరో ప్రపంచంగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ఐటిశాఖ మంత్రి కెటి.రామారావుకు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్,మంత్రి కెటిఆర్ స్కిల్‌తో నేడు హైదరాబాద్ నగరం ప్రపంచ ఐటిరాజధానిగా మారుతుందన్నారు.మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ చదువుతో నిమిత్తం లేకుం డా ప్రతి ఒక్కరిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి జీవితంలో ఉత్తమ శిఖరాలను చేరుకునే విధంగా చేస్తుంది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. బతకలేక ఇతరరాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి నుంచి బతికేందుకు తెలంగాణ రావాలనే స్థితికి నేడు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాణి కుమిదిని, ఐటి శాఖ కార్యదర్శి జయేష్ రంజన్‌లతో పాటు పలు సంస్థలు, విద్యా సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు మరో పోరాటానికి సిద్ధం కావాలి

### టిఎస్ఆర్‌టిసి జెఎసి చైర్మన్ అశ్వద్ధామరెడ్డి, కన్వీనర్ హనుమంతు ముదిరాజ్

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు మరో పోరాటానికి సిద్ధం కావాలని టిఎస్ఆర్‌టిసి జేఏసీ కన్వీనర్ హనుమంతు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆర్టీసి సమస్యల పరిష్కారంలో, ఉద్యోగులు, కార్మికుల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో టిఎస్ఆర్‌టిసి జేఏసీ ఆధ్వర్యంలో బస్‌డిపోలను సందర్శించి కార్మికులకు కర పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని జేఏసీ చైర్మన్ అశ్వద్ధామరెడ్డితో కలిసి పంపిణీచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్ఆర్‌టిసిలో కార్మికులపై అధికారు వేదింపులు తారస్థాయికి చేరడంతో కార్మికులు మృతి చెందుతున్నారని, పే స్కేల్ చేయకుండా డిఏలు ఇవ్వకుండా రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా ఆర్థికంగా ఆర్టీసి కార్మికులను ఆర్టీసి కార్మికులను టిఆర్ఎస్‌ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. ఇప్పటికైనా ఆర్టీసి కార్మికులు మేల్కొని పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోకన్వీనర్‌లు నరేందర్, అబ్రహం, సుద్దాల సురేశ్, హరికిషన్, ఎర్రస్వామి, జేఏసీ భాగస్వామ్య మిత్రులు పాల్గొన్నారు.

## ఒయులో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల మహా ధర్నా

**హైదరాబాద్ (ఉప్పల్), జూలై 15 ప్రభాతవార్త :** కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఒయులో తలపెట్టిన మహా ధర్నా విజయవంతమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీల నుంచి హాజరైన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఒయు అర్ట్స్ కళాశాల ప్రధాన రహదారి పక్కన మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఒయు టీచర్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ ప్రొఫెసర్ జి.మల్లేష్ హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బోధన, పరిశోధన, పరిపాలన విధుల్లో కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు పనిచేస్తున్నారని చెప్పారు. రెగ్యులరైజ్ చేయాలనే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డిమాండ్ చాలా న్యాయబద్ధమైందని పేర్కొన్నారు. ఒయు మ్యాథమెటిక్స్ హెడ్ ప్రొఫెసర్ కిషన్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లతోనే నేడు యూనివర్సిటిలు నడిపిస్తున్న పరిస్థితి ఉందన్నారు. రెగ్యులర్ టీచింగ్ ప్యాకల్టీలతో సమానంగా అన్ని అర్హతలతో యూనివర్సిటిలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తు న్నారన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎస్.నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ అన్ని అర్హతలతో ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల పట్ల శ్రమదోపిడికి పాల్పడుతుందన్నారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు ఉదయ్ మాట్లాడుతూ యూనివర్సిటిల పట్ల రాష్ట్ర ంట ప్రభుత్వంనిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఒబిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేలాద్రి, విద్యార్థి నాయకులు రామకృష్ణ, సుమంత్, జెఎసి స్టేట్ కన్వీనర్ డా.కరుణాకర్‌రావు, బైరి నిరంజన్, డా.రాజేష్, డా.పరందాములు,డా.దత్తహరి,నారాయణగుప్త,డా.చింతా శ్యాంసుందర్, డా.భూమయ్య, రవికుమార్; డా.యశ్వంత్, డా.సురేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఒయులో శనివారం ధర్నా నిర్వహిస్తున్న 12వర్సిటిల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

## దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకాలు : ఎమ్మెల్యే రఘునందన్‌రావు



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, జూలై 15, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో కొందరు నాయకులు అడుగడుగునా అటంకాలు కల్పిస్తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు వాపోయారు. దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. 2016లో సిఎందుబ్బాకకు వచ్చినప్పుడు అగ్నిమాపక కేంద్రానికి ఎకరం భూమి రైతు ఇస్తే ఇంత వరకు ఎలాంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. సాక్షాత్తు సిఎం కెసిఅర్ మున్సిపల్ భవనానికి ఇచ్చిన హామీకి అతిగతిలేదన్నారు. గజ్వేల్,సిద్దిపేటలో అఘామేఘాల మీద భవనాలు నిర్మిస్తున్నారు కానీ దుబ్బాకలో మాత్రం నిర్మించడంలేదన్నారు. దుబ్బాకలో అభివృద్ధి పనులకు శిలాఫకా లు వేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో బిఅర్ఎస్ నాయకులు సమా ధానం చెప్పాలన్నారు. దుబ్బాక నియోజకవర్గానికి రావాల్సిన నిదులు, పెం డింగ్ భవనాలు, అభివృద్ధి కోసం రూ.50 కోట్లు మంజూరు చేయాలని మం తులు హరీష్‌రావు, కెటిఅర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. దుబ్బాక మీద ప్రేమ ఉంటే ఉప ఎన్నికలో హరీష్‌రావు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

# సిద్దిపేట అభివృద్ధికి నాశక్తి ధారపోస్తా: మంత్రి హరీష్‌రావు



2003 డీఎస్సీ ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** మీ ప్రేమ..అదరాభిమానం..ఉన్నంత కాలం సిద్దిపేట అభివృద్ధికి నా శక్తి ధారపోస్తానని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం లైట్ మోటారు వెహికిల్ అసోసియేషన్, భట్రాజ్ సంఘం, మొండివారు, మొండి సంఘం, మొబైల్ అసోసియేషన్‌లకు స్థల భవనాల మంజూరు చేసిన పత్రాలను అందజేసి మాట్లాడారు.గత పాలకులు కుల సంఘాలను పట్టించుకోలేదన్నారు.కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి,వివిధ అసోసియేషన్‌ల నాయకులు వెంకట్, సునీల్,రాజిరెడ్డి, రమేష్, దయానంద్, అశోక్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సమీపంలోని దీ కొండ మైసమ్మ అలయంలో అషాడ మాసం పురస్కరించుకొని బోనాల పండుగ ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ మేరకు శనివారం మంత్రి హరీష్‌రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 41వ వార్డు శ్రీ సత్యసాయిబాబా తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి అయన ప్రారంభించారు. అలాగే సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామంలో నిర్వహించిన అషాడ మాసం ఉత్సవాలలో మంత్రి పాల్గొని పోచమ్మ, మహంకాలమ్మ అలయంలో అమ్మవార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలి:** పిఅర్‌టియు అధ్వర్యంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి నేతృత్వంలో శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వెయ్యి మంది ఉపాధ్యా యులు మంత్రి హరీష్‌రావును కలిసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సిఎం కెసిఅర్ దృష్టికి తీసుకెళ్లి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తించేటట్లు చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో పిఅర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, కుషాల్,మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రిని కలిసి మీసేవ ఆపరేటర్లు**

తెలంగాణ మీ సేవ సంఘం అసోసియేషన్ అధ్వర్యంలో మీసేవ అపరేటర్లు పడుతున్న సమస్యలపై మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేశారు. మీసేవ అపరేటర్ల సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మీ సేవ అపరేటర్ల గౌరవ సలహాదారులు పాల సాయిరాం, అధ్యక్షులు గందె నాగరాజు, ఉపాధ్యక్షులు సికిందర్, ప్రధాన కార్యదర్శి అడపు మహేష్, కార్యదర్శులు తోట శ్రీకాంత్, ఫెరోజ్ హుస్సేన్, కోశాధికారి మద్దికుంట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీరెల్లి కుట్ర కేసు ఎత్తివేసి, 'ఉపా' రద్దుకై ప్రజాకళాలు-గళాల గర్జన'

**హైదరాబాద్(చిక్కడపల్లి), జూలై 15 ప్రభాతవార్త:** గాయనీ విమలక్క, మోహన్‌బైరాగి తదితర ప్రజా కళాకారులపై ఉపా' కేసులు ఎలా పెడతారని వక్తలు ప్రశ్నించారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఏసీఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీరెల్లి కుట్ర కేసు ఎత్తివేత,' ఉపా' రద్దుకై పోరాడుదామని' ప్రజా కలాలు-గళాల గర్జన' కార్యక్రమం ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. కార్యక్రమానికి ముందు ప్రజాకళారూపాల నిరసన ప్రదర్శనలను ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు ప్రారంభించారు. అనంతరం' ఆట-పాట-మాట' కార్యక్రమాన్ని ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ ప్రారంభించారు. రచయిత మిత్ర రచించిన, గానం చేసిన విమలక్క, రాకేశ్‌ల వీడియో గీతం' పాటల గొంతున ఉపా కత్తి' అంబటి నాగయ్య ఆవిష్కరించగా,' హల్లా బోల్ దీర్ఘ కవితాగానం'ను భూపాల్ ఆవిష్కరించారు.

బైరాగి మోహన్ రచించగా రాచకొండ రమేశ్ గానం చేశారు.' ఏం జరుగుతోంది తెలంగాణ రాష్ట్రంలో' ఆడిటో పాటను సినీ డైరెక్టర్ బాబ్జీ ఆవిష్కరించగా ఆ పాటను సురేశ్ రచించి గానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధులు ప్రొఫెసర్ హరగోపాల్, అంబటి నాగన్న, న్యాయవాది ఆచార్య కట్టా భగవంత్‌రెడ్డి, రచయిత ఎనిశెట్టి శంకర్, సనుగుల రంజిత్, రచయిత్రి దాసోజు లలిత, రాచకొండ రమేశ్, రచయిత జయరాజు, రచయిత్రి జ్వలిత, రచయిత జూపాక సుభద్ర తదితరులు మాటలు, పాటలు, కవితా గానం చేశారు.

## దూరం ఒక్కటే, బస్సు చార్జీలే భారీ వ్యత్యాసం

### 4 కిలో మీటర్లకు పల్లె వెలుగుకు రూ.10, మెట్రోకు రూ.30

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** ఆర్టీసీలో బస్ చార్జీల వ్యవహారం తప్పుల తడకగా ఉంది. ఒకే దూరానికి బస్సులకు బస్సులకు మధ్య టికెట్ చార్జీలో భారీ వ్యత్యాసం ఉండటంపై ప్రయాణీకుల నుండి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. నాలుగు కిలో మీటర్ల దూరానికి పల్లె వెలుగు బస్సులకు 10 రూపాయల టికెట్ చార్జీ ఉండగా, మెట్రో బస్సుకు మాత్రం 30 రూపాయలు వసూలు చేస్తున్నట్లు ప్రయాణీకులు చెబుతున్నారు. శంకరపల్లి నుండి మోకిల బస్టాప్‌కు నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ నాలుగు కిలోమీటర్ల దూరానికి పల్లె వెలుగు బస్సులో 10 రూపాయలు వసూలు చేస్తే, మెట్రో బస్సులో మాత్రం టికెట్ చార్జీ కింద 30 రూపాయలు వసూలు చేయడం పట్ల పలువురు ప్రయాణీకులు వ్యతిరేకిస్తున్నారు. అలాగే శంకరపల్లి నుండి మోహీదీపట్నం 34కిలో మీటర్ల దూరం ఉంది. ఆర్టీసీ బస్ టికెట్ ధర 45 రూపాయలుగా ఉంది. అంటే నాలుగు కిలోమీటర్లకు 30 రూపాయలు, 34 కిలోమీటర్లకు 45 రూపాయలు వసూలు చేస్తున్నారు. దీనికి తగినట్లుగా అధిక చార్జీల ఉన్న మెట్రో బస్సు ప్రతీ 15 నిముషాలకు ఒకటి ఉండగా, సామాన్యులు, పేదలకు అందుబాటులో ఉండే పల్లె వెలుగు బస్సు సర్వీసులు రోజుకు నాలుగు మాత్రమే నడపడం విశేషం. దీంతో పేదలు, సామాన్యుల గత్యంతరం లేక అధిక ధరలు చెల్లించి మెట్రోఎక్కాల్సి వస్తోందని వాపోతున్నారు. ఈ విధంగానే హైదరాబాద్ నగరంతో పాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఈ రకమైన చార్జీలు వసూలు చేస్తున్నారు. బస్సుకు బస్సుకు మధ్య టికెట్ చార్జీల్లో భారీ వ్యత్యాసం లేకుండా తగ్గించాలని, అదే సమయంలో పల్లె వెలుగు సర్వీసులను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

## తెలంగాణలో 3 రోజులు మోస్తరు వర్షాలు

### 18 నుండి భారీ వానలకు అవకాశం

### నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** తెలంగాణలో మూడు రోజుల పాటు తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఆదివారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు అక్కడక్కడ పడే వీలుందని వాతావరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ నాగరత్న శనివారం మీడియాకు తెలిపారు. శనివారం బంగాళాఖాతం వాయువ్య ప్రాంతంలోని ఒడిస్సా, పశ్చిమ బెంగాల్ తీరాల్లో సగటు సముద్ర మట్టం నుండి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకూ ఒక ఆవర్తనం ఏర్పడి, అది ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణ దిశ వైపుగా వంగి ఉందని వివరించారు. ఈ ఆవర్తనం రాగల 2 నుండి 3 రోజుల్లోను పశ్చిమ వాయువ్య దిశగా ఉన్న ఉత్తర ఒడిస్సా, దాని పరిసరాల్లోని పశ్చిమ బెంగాల్, ఝార్ఖండ్ మీదుగా వెళ్లే అవకాశం ఉందన్నారు. మరోవైపు ఈ నెల 18వ తేదీన బంగాళాఖాతం వాయువ్య ప్రాంతంలో కూడిన ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇది తీవ్రమైతే తెలంగాణలో భారీగా వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లుగాన వెల్లడించారు. కాగా శుక్రవారం నాడు ఉత్తర కోస్తాంధ్ర పై 5.8 కిలోమీటర్ల ఎత్తున గాలులతో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ఫలితంగా పశ్చిమ భారత ప్రాంతాల నుండి తక్కువ ఎత్తులో తెలంగాణాలో గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో ఆదివారం అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి.

## ఖాతాదారులకు ఎస్‌బిఐ షాక్: అమల్లోకి పెరిగిన రుణ రేట్లు

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** ఖాతాదారులకు ఎస్‌బిఐ షాక్ ఇచ్చింది. రుణ రేట్లను శనివారం నుండి పెంచుతున్నట్లు ప్రకటించింది. బ్యాంక్ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ (ఎంసీఎల్ఆర్ ఆధారిత రుణ రేటు)ను 5 బేసిస్ పాయింట్లు పెంచింది. ఈ పెరుగుదల ఈ నెల 15వ తేదీ నుండి అమల్లోకి వచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో ఎస్‌బిఐ నుండి రుణాలు తీసుకున్న వారికి ఎక్కువ వడ్డీ పడుతుంది. దీంతో ఈఎంఐలు భారం అవుతాయి. రుణ రేట్లను పెంచడం వల్ల గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు పెరిగాయి. ఈ పెంపు కొత్త రుణాలు తీసుకునే వారితో పాటు, ఇంతకు ముందు రుణాలు తీసుకున్న వారికి కూడా వర్తిస్తాయని వెల్లడించింది. బ్యాంకు వెల్లడించిన వివరాల ప్రకారం ఓవర్ నైట్ నిధుల ఆధారిత రుణ రేటును 7.95 శాతం నుండి 8 శాతానికి పెంచింది. ఒక నెల కాలానికి 8.10 శాతం నుండి 8.15 శాతానికి పెరిగింది. మూడు నెలల నిధుల ఆధారిత రుణ రేటును ఇంతకు ముందు 8.10 శాతం ఉండగా, అది ఇప్పుడు 8.15 శాతానికి చేరింది. ఏడాది కాలానికి అయితే 8.50 శాతం నుండి 8.55 శాతానికి చేరింది.

## అంగన్వాడీలకు నాణ్యమైన బాలామృతం

### తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ రాజీవ్‌సాగర్

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అంగన్వాడీలకు సరఫరా చేసే బాలామృతం నాణ్యతను మరింత పెంచుతామని తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఎం రాజీవ్‌సాగర్ అన్నారు. తెలంగాణ ఫుడ్ బృందం గుజరాత్‌లో రెండు రోజుల పాటు పర్యటించింది. ఈ పర్యటనలో ఖైరా జిల్లా ఆనంద్‌లోని అమూల్ టెక్ హోం రేషన్ ఫ్యాక్టరీని తెలంగాణ ఫుడ్స్ అధికారుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా రాజీవ్‌సాగర్ మాట్లాడుతూ అమూల్ ఫ్యాక్టరీలో వినియోగిస్తున్న యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం అధునాతనమైనవన్నారు. ఆనంద్‌లోని తెలంగాణ ఫుడ్స్‌కు అతి పెద్ద ప్లాంట్ ఉందని, దీని ద్వారా బాలామృతాన్ని ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు. గుజరాత్ బాల శక్తి పేరుతో అందిస్తున్న బాలామృతం తయారీకే 75 రూపాయలు ఖర్చవుతోందని తెలిపారు. తెలంగాణలో మాత్రం 50 రూపాయలు మాత్రమే వ్యయం అవుతుందని వెల్లడించారు. కాగా గుజరాత్‌లో వినియోగించే రొట్టెలను తెలంగాణలో ప్రవేశపెడితే నాణ్యమైన పౌష్టికాహారాన్ని ఉత్పత్తి చేసి అందించవచ్చన్నారు. ఈ బృందంలో జీఎం విజయలక్ష్మి, ఏజీఎంలు ఎలమంద, శ్రీనివాసనాయక్ తదితరులు ఉన్నారు.

## కరెంటు కోతలపై రోడ్డెక్కిన రైతన్న

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కరెంటు సరఫరాలో కోతలు విధిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు లేక ప్రతికూల పరిస్థితుల మధ్య మోటార్ల బోర్ల మీద ఆధారపడి రైతులు వానాకాలం సాగు చేపట్టారు. అయితే వివిధ జిల్లాల్లో వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్‌లో అధికారులు అనధికారిక కోతలు విధిస్తుండటంతో పంటలకు సాగు నీరందక ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విద్యుత్ కోతలకు నిరసనగా రైతులు రోడ్డెక్కుతున్నారు. ఈ విధంగానే కరెంటు కోతలకు నిరసనగా సూర్యాపేట జిల్లాలోని రైతులు రోడ్డెక్కారు. నూతనకల్ మండలంలో గత నాలుగు రోజులుగా రోజుకు కనీసం నాలుగు గంటలు కూడా కరెంటును సరఫరా చేయడంలేదని పలువురు రైతులు రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేశారు. విద్యుత్‌సబ్ స్టేషన్‌కు వచ్చి అధికారుల కోసం ప్రయత్నించినా లేకపోవడంతో అక్కడున్న ఆపరేటర్‌ను రైతులు ప్రశ్నించారు. అయితే పై నుండే కోతలు సరఫరా కావడంలేదని సమాధానం చెప్పడంతోఆగ్రహించిన రైతులు రోడ్డుపై ధర్నాకు దిగారు. అక్కడ బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## సంక్షేమ గురుకులాలకు పెరిగిన డిమాండ్

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమ శాఖకు చెందిన గురుకులాలకు డిమాండ్ పెరిగింది. తెలంగాణ ప్రభుత్వం గురుకులాలకు పెద్ద పీట వేయడంతో వివిధ కార్పొరేషన్ల పరిధిలోని సంక్షేమ హాస్టళ్లకు డిమాండ్ తగ్గింది. సంక్షేమ గురుకులాల వైపు విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపడంతో సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఆశించినంత మేర లేక వెలవెలబోతున్నాయి.

## రుణాలు ఇప్పిస్తామని చెప్పి రూ.60 లక్షల టోకరా

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** జాతీయ బ్యాంకుల్లో తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పిస్తామని నమ్మించి రాజస్థాన్‌కు చెందిన ఓ ముఠా హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తిని 60 లక్షల రూపాయలు మోసగించి ఉడాయించింది. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు రాజస్థాన్‌లోని భరత్‌పూర్ ఉదాకకు చెందిన కైజర్ ఖాన్ అనే నేరగాడిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. కైజర్ ఖాన్ తన అనుచరులు ఇద్దరితో కలిసి హైదరాబాద్‌లోని కాల్ సెంటర్ నిర్వహించి ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నట్లు తేలింది. వెబ్‌సైట్లలో టోకెన్ వేలాది మంది సెల్‌ఫోన్ నంబర్లు తీసుకుని వారికి వరుసగా ఫోన్లు చేస్తూ రుణాలు అవసరం ఉన్న వారిని టార్గెట్ చేసి వారిని నిండా ముంచుతున్న ఈ ముఠాపై నిఘా ఉంచిన సైబర్ క్రైం పోలీసులు కైజర్ ఖాన్‌ను పట్టుకున్నారు. మిగతా ఇద్దరి కోసం గాలిస్తున్నారు.

# జగిత్యాల ప్రభుత్వ మాతా శిశు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి హరీష్‌రావు

### సూపరింటెండెంట్ సహా 13 మంది వైద్యులు లేని వైనం

### ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి హరీష్‌రావు

### విచారణ చేపట్టి వైద్యులకు మెమోలు ఇవ్వాలని డిఎంఇ రమేష్‌రెడ్డికి ఆదేశాలు



ఆసుపత్రిలో పేషంట్లను,అధికారులను,వార్డులను,పరిశీలించిన మంత్రి హరీష్‌రావు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక,వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రికి మధ్యాహ్నం 1.43 గంటలకు చేరుకొని ప్రతి వార్డు తిరిగి అక్కడ ఉండే గర్భిణీలతో,వారి అటెండ్లతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సదుపాయాల వివరాలను తెలుసు కున్నారు. ప్రభుత్వమే అన్ని రకాల మందులతో పాటు టెస్టులను కూడా చేస్తుందని బయట ప్రైవేటులో చేయించుకోవద్దని మంత్రి వారి తల్లిదండ్రులకు సూచించారు. కెసిఆర్ కిట్టు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఇవ్వడం లేదు పాత బస్టాండ్ సివిల్ ఆసుపత్రిలో ఇస్తున్నారు అని చెప్పడంతో ప్రసూతి ఐన బెడ్ వద్దనే కెసిఆర్ కిట్ ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం వైద్యుల హాజరు పట్టికను, తంబూ వివరాలు తెప్పించుకొని తనిఖీ చేశారు. సూపరింటెండెంట్,వైద్యు లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు 1 గంట ఆలస్యంగా రావడంతో ఎటు వెళ్లావని అడుగగా వీకెండ్ ఇంటికి వెళ్తున్నానని చెప్పాడు నీవు ఇక్కడ ఉండడం లేదని చెప్తే పనిచేయు లేదా వెళ్లిపో ఇతర సీనియర్ల సూపరింటెండెంట్ ఇస్తని తెలిపాడు. విధులు నిర్వహించే 13 మంది వైద్యులు ఎటు వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎంఈ రమేష్‌రెడ్డికి ఫోన్ చేసి జగిత్యాల ఆసుపత్రిలో ఏమి జరుగుతుందో తెలుసుకొని విచారణ చేపట్టి 6 నుంచి 8 మంది వైద్యులకు మెమోలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు,జగిత్యాల జిల్లా జెడ్పి చైర్‌పర్సన్లలు ఉన్నారు. డాక్టర్లు విధులు నిర్వహించే తొమ్మిది నుండి నాలుగుగంటల సమయం వరకు విధుల్లో లేని డాక్టర్లపైన తగిన చర్యలుతీసుకోవాలనికలెక్టర్,సూపరింటెండెంట్‌లకు మంత్రిఆదేశాలు ఇచ్చారు.

# రైతుల కొంపలు ముంచటానికేనా ధరణి?

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్



పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**శామీర్‌పేట, జూలై 15, ప్రభాతవార్త:**రైతుల కొంపలు ముంచటానికే రాష్ట్ర ప్రభుత్వం ధరణిని తెచ్చిందని, టబొమ్మరాసిపేట్‌లో రైతులు సుమారు 50ఏళ్ల నుంచి భూములు సాగుచేసు కుంటున్న రైతుల భూములను కాజేయటానికి రెవెన్యూ అధికారులతో కొందరు కుమ్మకై కుట్రలు పన్నుతున్నారని, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే,బిజెపి ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామ బాధిత రైతులు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేయటానికి వెళ్లగా అక్కడ శామీర్‌పేట పోలీసులు అడ్డుకుని శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు వాహనాల్లో తరలించటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శనివారం మధ్యాహ్నం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. పోలీసుల అదుపులో ఉన్న బాధిత రైతులను కలిసి మద్దతు తెలిపి భూముల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ నీ భరతం పడతామని అన్నారు. 50ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన 1050ఎకరాల భూమిని కబ్జా చేస్తున్నారని, కెసిఆర్ బంధువుల పేరిట రిజిస్ట్రేషన్ చేస్తున్నారని రైతులు ఆందోళన చేస్తున్నారని, కలెక్టరేట్ ముందు ధర్నాకు వెళ్లితే ప్రభుత్వం పోలీసులు అడ్డుకుని పిఎస్‌కు తరలించి అరెస్ట్ చేయటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణిలో లక్షల మంది రైతుల ధరఖాస్తులు చేసుకున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఈటల రాజేందర్‌తో పాటు మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి హైమారెడ్డి,మండల అధ్యక్షులు యాదగిరి, ఎంపిటిసి ఎస్.ఇందిర, నాయకులు, పలువురు బాధిత రైతులు పాల్గొన్నారు.

# హైకోర్టుకు ముగ్గురు కొత్త న్యాయమూర్తులు

### కేంద్రానికి కొలీజియం సిఫారసు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై15:** తెలంగాణ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అందులో అడ్వొకేట్ కోటా నుంచి అలిశెట్టి లక్ష్మీనారాయణ, జూకంటి అనిల్‌కుమార్, న్యాయాధికారుల కోటా నుంచి కలసికం సుజన ఉన్నారు. ఈనెల 12న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో సమావేశమైన జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నాలతో కూడిన కొలీజియం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో సంప్రదించిన అనంతరం న్యాయవాదుల కోటా నుంచి ఎంపిక చేసిన ఇద్దరి పేర్లను 2022 డిసెంబర్ 22న ప్రతిపాదించారని ఓ ప్రకటనలో తెలిపింది. న్యాయదాధికారి కోటాలో ఎంపిక చేసిన పేరును అదే ఏడాది అక్టోబర్ 23న సిఫార్సు చేశారని, ఈ పేరన్లకు రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి కూడా ఆమోద ముద్ర వేశారని పేర్కొంది. న్యాయవాద వృత్తిలో లక్ష్మీనారాయణకు 26 ఏళ్లు, అనిల్‌కుమార్‌కు 20 ఏళ్ల అనుభవం ఉందని, లక్ష్మీనారాయణకు అర్బిట్రేషన్‌లో, రిట్, సివిల్, కమర్షియల్ లిటిగేషన్ కేసుల్లో నైపుణ్యం ఉందని, అనిల్‌కుమార్‌కు ట్యాక్సేషన్‌లో ప్రావీణ్యం ఉందని, ఆయన సివిల్, క్రిమినల్, సర్వీస్, లా, కాన్స్టిట్యూషనల్ కేసులు వాదించారని వివరించింది. న్యాయాధికారి సుజన పేరును పరిశీలించేటప్పుడు కొందరు సీనియర్ న్యాయాధికారుల పేర్లను హైకోర్టు సిఫార్సు చేయలేదన్న విషయాన్నీ పరిగణలోకి తీసుకున్నామని, ఆమెకంటే సీనియర్ల పేర్లను ఎందుకు సిఫార్సు చేయలేదో చెబుతూ హైకోర్టు కొలీజియం చెప్పిన కారణాలను పరిశీలించి, వాటితో ఏకీభవించామని పేర్కొంది. సుప్రీంకోర్టులో తెలంగాణ అంశాలపై అవగాహన ఉన్న సహచర న్యాయమూర్తులు, కేంద్ర న్యాయశాఖ అభిప్రాయాలను క్రోడీకరించాక న్యాయవాదులు లక్ష్మీనారాయణ, అనిల్‌కుమార్, సుజన హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించడానికి తగిన వారన్న నిర్ణయానికి వచ్చి, వారి పేర్లను సిఫార్సు చేయాలని నిర్ణయించినట్లు సుప్రీంకోర్టు కొలీజియం ప్రకటించింది. మొత్తగా 49 మంది న్యాయమూర్తులు ఉండాల్సిన తెలంగాణ హైకోర్టులో ప్రస్తుతం 25 మంది పనిచేస్తున్నారు. వారిలో మహిళా న్యాయమూర్తుల సంఖ్య ఎనిమిది. కొత్తవారి నియమానికి కేంద్రం ఆమోదిస్తే మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 28కి, మహిళా న్యాయమూర్తుల సంఖ్య 9కి చేరుతుంది.

# రాష్ట్రంలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదలీలు

### ఉత్తర్వులు జారీ చేసిన సెక్రటరి సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న పలువురు మున్సిపల్ కమిషనర్లు బదిలీ అయ్యారు. దాదాపు 22 మంది మున్సిపల్ కమిషనర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం పురపాలక శాఖ సెక్రటరీ సుదర్శన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సిడిఎంఎతో పాటు మున్సిపాలిటీలలో బదిలీలు అయ్యాయి. బి.గీత జాయింట్ డైరక్టర్ సిడిఎంఎజిహెచ్‌ఎంసి, కృష్ణమోహన్‌రెడ్డి బడంగ్‌పేట కమిషనర్ జాయింట్ డైరక్టర్ సిడి ఎంఎ, సుమన్‌రావు రామగుండం బడంగ్‌పేట, నాగేశ్వర్ రావు వీ ం ర్ పే ట, రామగుండం, వాణి నాగారం మున్సిపాలిటీ మీర్‌పేట్ మున్సి పల్ కార్పోరేషన్, శ్రీకాంత్ పాల్వంచ తుర్కయాంజాల్ కె.నారాయణరావు రామగుండం జిహెచ్‌ఎంసి, ఎ.స్వామి దమ్ములగూడ పాల్వంచ, రవీంద్రసాగర్ మిర్యాలగూడ, ఇబ్రహింపట్నం, రాజేంద్రకుమార్ వెయిటింగ్ నాగారం మున్సిపాలిటీ ఎ.సురేష్ పోచారం, జిహెచ్‌ఎంసి, సాబేర్ అలీ తుర్కయాంజాల్ ఘట్‌కేసర్ పూర్ణచందర్ వెయిటింగ్ మిర్యాలగూడ, రవీందర్‌రెడ్డి , నండికొండ పెద్దంబర్‌పేట, సత్యనారాయణరెడ్డి పెద్దంబర్‌పేట ఖమ్మం వేణమాధవ్ కొత్తపల్లి నందికొండ, వేమన్‌రరెడ్డి ఘట్‌కేసర్, పోచారం త్రియంబకేశ్వర్‌రావు కరీంనగర్ రామ గుండం, రాచ మల్లయ్య హుస్నాబాద్, దమ్మాయిగూడ, మహ్మద్‌హుస్సెన్‌ఇబ్రహింపట్నం జిహెచ్‌ఎంసి, రాజశేఖర్ సుల్తానాబాద్ హుస్నా బాద్ ఎ.వెంకటేష్ లక్షిట్‌పేట్ కొత్తపల్లి.

## తిరుగుబాటు తర్వాత మొదటిసారి శరద్‌పవార్ ఇంటికి అజిత్!



**ముంబయి, జులై 15:** మహారాష్ట్రలో ఎన్సీపీ తిరుగుబాటునేత, డిప్యూటి సిఎం అజిత్‌పవార్ కేబినెట్ విస్తరణ జరిగిన తర్వాత మొదటిసారి ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ నివాసానికి వెళ్లారు. శరద్‌పవార్ అధికారిక నివాసమైన సిల్వర్ ఓక్‌కువెళ్లడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వంలో చేరి తిరుగుబాటు తర్వాత మొట్టమొదటిసారి పవార్ ఇంటికి అజిత్ వెళ్లారు. శరద్‌పవార్‌భార్య ప్రతిభా పవార్‌ను పరామర్శించడానికే అజిత్ ఇంటికి వచ్చారని, అధినేత వర్గీయులు వెల్లడించారు. శరద్‌పవార్ సతీమణిప్రతిభకు దక్షిణ ముంబయిలోని బ్రీచ్‌కాండీ ఆసుపత్రిలో చేతికి సంబంధించిన శస్త్రచికిత్స జరిగింది. అనంతరం ఆమె ఆసుపత్రినుంచి డిశ్చార్జి కాగా చిన్నమ్మను చూసేందుకు అజిత్ శరద్‌పవార్ నివాసానికివెళ్లారు. అజిత్‌పవార్ తన చిన్నమ్మ ప్రతిభతో మంచి సాన్నిహిత్యం ఉంది. 2019లో పవార్ దేవేంద్ర ఫడ్నవిస్ స్వల్పకాలిక ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత తిరిగి ఎన్సీపీలోనికి తీసుకురావడంలో ప్రతిభా పవార్ కీలకంగా వ్యవహరించారు. కాగా జులై 2న ఎన్సీపీని రెండుగా చీల్చిన అజిత్‌పవార్ 35 మంది ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని బిజెపి షిండే ప్రభుత్వంలోచేరారు. అజిత్‌పవార్‌కు డిప్యూటీ సిఎం కాగా మరో ఎనిమిది మందికి కేబినెట్‌మంత్రిపదవులు దక్కాయి. కాగా ఇప్పటివరకూ షిండే, ఫడ్నవిస్‌లు 20 మందితోనే కేబినెట్‌ను నెట్టుకొచ్చారు. ఇపుడు అజిత్‌వర్గంకూడా చేరడంతోకేబినెట్‌లోమంత్రుల సంఖ్య 29కి పెరిగింది. ఇదిలా ఉంటే శరద్‌పవార్ నివాసానికి అజిత్‌పవార్ రావడం ఇపుడు మహారాష్ట్ర రాజకీ యాల్లో సంచలనం కలిగించింది. అయితే అదేమీలేదని శరద్‌వర్గీయులు కొట్టిపారేసారు.

## ఉమ్మడి పౌరస్మృతిపై కాంగ్రెస్ రహస్య సమావేశం

**న్యూఢిల్లీ, జులై15:** ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ అగ్రనేతలు అత్యంత రహస్యంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నేతలు పి.చిదంబరం, సల్మాన్‌ఖుర్షీద్, వివేక్ తనఖా, కెటిఎస్ తులసి, మనీష్‌తివారీ, ఎల్.హనుమంతయ్య, అభిషేక్ మనుసింఘ్వి పాల్గొన్నారు. ముసాయిదా యూసిసి బిల్లును కేంద్ర ప్రభుత్వం బయటపెట్టే వరకు తన వైఖరిని వెల్లడించేది లేదని కాంగ్రెస్ తెలిపిన సంగతి తెలిసిందే. మరోవైపు దేశవ్యాప్తంగా యూసిసిని అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయతిననంచాలని భారత్ రాజ్యాంగంలోని అధికరణ 44 చెపుతోంది. యూసిసి అమల్లోకి వస్తే పెళ్లి, వారస్తవం, దత్తత స్వీకారం వంటి వ్యక్తిగత అంశాలకు సంబంధించిన నిబంధనలు దేశంలోని ప్రజలందరికీ ఒకే విధంగా వరిస్తాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇటీవల భోపాల్‌లో బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ యేసిసి అమలు గురించి ప్రస్తావించారు. ఒకే కుటుంబంలో వేర్వేరు వ్యక్తులకు వేర్వేరుచట్టాలు అమలవడం మంచిదేనా? అని ప్రశ్నించారు. 22వ శాసన పరిశీలన సంఘం యూసిసిపై వివిధ వర్గాల అభిప్రాయాలను కోరింది. అభిప్రాయాలను సమర్పించేందుకు ఇచ్చిన గడువు జులై 14తో ముగిసింది. అయితే ఈ సంఘం యూసిసిపై ప్రభుత్వానికి కేవలం ఓ నివేదికను మాత్రమే సమర్పించగలదు. దీనికి కట్టుబడి ఉండవసిన అవసరం ప్రభుత్వానికి లేదు. యూసిసిని అమలు చేయడానికి ఇదే సరైన సమయమని ప్రభుత్వం భావిస్తే, వెంటనే పార్లమెంటు అనుమతిని కోరవచ్చు. ఇదిలా ఉండగా ప్రతిపాదిత ఉమ్మడి పౌరస్మృతిని శిరోమణి అకాలీదళ్ వ్యతిరేకించింది. ఇది దేశ ప్రయోజనాలకు తగినది కాదని చెప్పింది. ఈ మేరకు లా కమిషన్‌కు ఓ లేఖ రాసింది.





శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతున్న మేడ్చల్ జోన్ డిసిపి సందీప్, కాల్పులకు వాడిన ఎయిర్‌గన్

## సెలబ్రిటి క్లబ్ (రిసార్టు)లోని విల్లాస్‌లో కాల్పుల కలకలం

**శామీర్‌పేట, జూలై 15, ప్రభాతవార్త:** సెలబ్రిటీ క్లబ్ (రిసార్టు) ప్రాంతంలోని విల్లాస్‌లో కాల్పుల కలకలం జరిగింది. శనివారం ఈ విషయం చర్చనీయాంశంగామారింది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట సిలబ్రిటీ రిసార్టులోని విలాస్‌లో ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో మేడ్చల్ జోన్ డిసిపి సందీప్ విలేకరులకు ఈ సంఘటన వివరాలను వెల్లడించారు. ఒరిస్సా రాష్ట్రం కు చెందిన సిద్దార్థదాసు (42), అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇతనికి 2009సంవత్సరంలో వివాహం జరిగింది. గత మూడేళ్ల కిందట భార్యభర్తలకు మనస్పర్దలు వచ్చినట్లు తెలిపారు. భార్య భర్తలు గత మూడేళ్ల నుంచి వేరువేరుగా ఉంటున్నారు. వీరికి ఒక కుమారుడు,ఒక కూతురు ఉన్నారు. భార్యభర్తలు విడిపోయిన తరువాత కోర్టులో విడాకుల కోసం కేసు కొనసాగుతుంది. అయితే సిద్దార్థదాసు భార్య అతనితో విడిపోయి భార్య ఇద్దరు పిల్లలు ఉంటున్నారు. సిద్దార్థదాసు భార్య వివాహేతర సం బంధం పెట్టుకుని మనోజ్‌కుమార్‌తో కలిసి శామీర్‌పేటలోని సిలబ్రిటీ విలాస్‌లో సహజీవనం చేసుకుంటూ ఉంటున్నారు. అయితే శనివారం ఉదయం సిద్దారదాసు పిల్లలను చూడటానికి శామీర్‌పేటలోని సిలబ్రిటీ విలాస్‌కు చేరుకున్నారు. అయితే సిద్దార్థదాసు భార్య వివాహేతర సంబంధంతో ఉంటున్న ప్రియుడు మనోజ్‌కుమార్ ను చూసి ఇద్దరి మధ్యలో మాటలు పెరిగినట్లు, మనోజ్‌కుమార్ ఆగ్ర ఆవేశంతో ఉండి అతని వద్ద ఉన్న ఎయిర్‌గన్ తీసుకుని సిద్దార్థదాసుపై దాడి చేసి కాల్పులు జరిపినట్లు, ఈ కాల్పుల ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదన్నారు. అయితే సిద్దార్థదాసు నుంచి విడాకులు కావాలని అతని భార్య ఫ్యామిలీ కోర్టులో కేసు కూడ వేసినట్లు తెలిపారు. అయితే సిద్దార్థదాస్‌కు చెందిన పిల్లలు అతని భార్య వద్దనే ఉంటున్నారని, ప్రియుడు మనోజ్‌కుమార్ పిల్లలను వేధిస్తున్నట్లు, చిత్రహింసలు పెడుతున్నారని ఈ విషయంపై చైల్డ్ వెల్ఫేర్ వారికి పిల్లలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మాకు మనోజ్‌కుమార్‌తో ప్రాణభయం ఉందని తమకు చైల్డ్ వేల్ఫేర్ అధికారులు జోక్యం చేసుకుని ఆశ్రయం కల్పించాలని కోరటం జరిగిందన్నారు. బాధితుడు సిద్దార్థదాసు ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మేడ్చల్ జోన్ డిసిపి సందీప్‌తో పాటు పేట్‌బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు, ఇన్‌చార్జి సిఐ రాజు, ఈ కేసుకు సంబందించి వివరాలను మరిన్ని ఆరా తీస్తున్నారు.

## రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన విద్య అందడం లేదు

### సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ అకునూరి మురళి

**హైదరాబాద్,జూలై 15,ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్‌కు ఎవరైనా సమస్యలపై ప్రశ్నిస్తే నచ్చదని సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అకునూరి మురళి విమర్శించారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణలో విద్యా వ్యవస్థ ఎలా ?అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మురళీ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన విద్యా అందించట్లేదని ఆరోపించారు. ప్రస్తుతం అమలులో ఉన్న విద్యాహక్కు చట్టాన్ని మొక్కుబడిగా అమలు చేస్తున్నారని విద్యా నాణ్యతలో రాష్ట్రం దేశంలోనే చివరి నుంచి రెండోస్థానంలో ఉందన్నారు. బాలలహక్కుల కమిషన్ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ శాంతా సిన్హా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం చూసు తుందని కొత్తగా తీసుకురావాల్సిన సంస్కరణలపై వివరించారు.

## సిఎం కెసిఆర్ మామూలు వ్యక్తి కాదు: అసదుద్దీన్ ఓవైసీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై15:** ఉమ్మడి పౌరస్మృతిని తమ పార్టీ వ్యతిరేకిస్తున్నట్లు ఎంఐఎం అధినేత,ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు. హిందూ వివాహ చట్టాన్ని పూర్తిగా మార్చలేని వారు, ఎలా యూసీసీని అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. బిజెపిని ఓడించాలనుకుంటున్న విపక్ష పార్టీలు, భిన్నమైన అజెండాతో ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. విపక్ష పార్టీల కూటమి చౌదరీల క్లబ్‌గా తయారైందన్నారు. విపక్ష పార్టీల భేటీకి తెలంగాణ సిఎంను ఎందుకు ఆహ్వానించలేదని ఆయన ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ మామూలు వ్యక్తి కాదని, దేశ రాజకీయాల్లో ఆయన ముఖ్య పాత్ర పోషిస్తున్నారని ఓవైసి తెలిపారు.

## స్వదేశంలో పెట్టుబడులు పెట్టండి

### అస్ట్రేలియాలో బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై15:** స్వదేశానికి తిరిగి వచ్చి తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ప్రవాసీ భారతీయులకు బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. భారత్‌లో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామంగా నిలిచిందని, గత 9 ఏళ్లలో 47 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అన్ని సదుపాయాలను రాష్ట్రప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు. అస్ట్రేలియా బ్రిస్ బేన్‌లో భారత్ జాగృతిఆధ్వర్యంలో జరిగినబోనాలఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌కు జర్మనీ సంస్థ ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై15:** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారాక రామారావుకు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం లభించింది. బెర్లిన్‌లో జరిగే వార్షిక శిఖరాగ్ర సమావేశానికి సైన్స్ అండ్ టెక్ పాలసీ కోసం ప్రపంచంలోని ప్రముఖ థింక్ ట్యాంక్ సంస్థ మంత్రి కెటిఆర్‌కు ఆహ్వానం అందించింది. సెప్టెంబర్ 14న జర్మనీలోని బెర్లిన్‌లో జరగనున్న గ్లోబల్ ట్రేడ్ అండ్ ఇన్నోవేషన్ పాలసీ అలయెన్స్ 2023 వార్షిక సదస్సులో మంత్రి కెటిఆర్ కీలక ప్రజంటేషన్‌ను అందించనున్నారు. విదేశీ,స్వదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ సాధించిన విజయం ప్రస్తావించాలని... గ్లోబల్ ఇన్నోవేషన్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ స్టీఫెన్ ఎజెల్ సంతకం చేసిన ఆహ్వాన లేఖలో మంత్రిని అభ్యర్థించారు. అంతర్జాతీయంగా దేశాలు ఎదుర్కొంటున్న కష్టతరమైన ఆర్థిక,వాణిజ్య సవాళ్లకు సృజనాత్మక పరిష్కారాలు అన్వేషించాలని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ సవాళ్లను అన్వేషించడంలో సులభతరం చేయడమే శిఖరాగ్ర సమావేశం లక్ష్యమని తెలిపారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

## 23న 450 డ్రోన్లతో ప్రదర్శన..

### మహబూబ్‌నగర్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాట్లు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 15, ప్రభాతవార్త:** ఈ నెల 23న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్‌పై ఉన్న ఐలాండ్‌లో 450 డ్రోన్లతో పెద్ద ఎత్తున ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. శనివారం మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని బైపాస్ రోడ్డులో ఎదిర క్రాస్ రోడ్డు వద్ద రూ.కోటీ67లక్షలతో చేపట్టనున్న సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కలెక్టర్ జి రవినాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న పాల్గొన్నారు.

# 'బేబి'ని సక్సెస్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు

## -థాంక్స్ మీట్‌లో యూనిట్

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కెఎన్ నిర్మించిన చిత్రం బేబి.. ఈచిత్రానికి సాయిరాజేష్ దర్శకత్వం వహించారు. ఈసినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించారు. ఈమూవీ జూలై 14 రిలీజ్ అయ్యింది. ప్రీమియర్ షోల నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది.. ఈ సినిమా మొదటి రోజు రికార్డు కలెక్షన్లు రాబట్టింది.. ఈసినిమా గ్రాండ సక్సెస్ అయ్యింది. దీంతో సినిమాను ఇంత పెద్ద హిట్‌చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ చెప్పేందుకు యూనిట్ థాంక్యూమీట్ నిర్వహించింది.. సాయి రాజేష్ మాట్లాడుతూ, నేను సాధారణంగా చకాచకా పరిగెత్తేలా స్క్రిప్టు రాస్తానని, కానీ ఈ బేబి కథ రాస్తున్నపుడు మాత్రం ఈకథను పాత్రని మెల్లిగానే చూపించాలని అనుకున్నానని అన్నారు. ఇలా స్లో నేరేషన్‌తో సినిమా తీస్తే ఆడుతుందో లేదో అని అనుకున్నానని, కానీ ప్రేక్షకులు మాత్రం ప్రతి సీన్‌ను ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. ఇరవై ఏళ్ల క్రితం నేను ప్రేమించాను.. ఓ ఎనిమిది నెలలు నేను నరకం అనుభవించాను.. ఆ బాధను తెలియజేయాలని ఈ కథ రాసుకున్నానని అన్నారు. నేను వైష్ణవి కోణంలో కథ రాయలేదని అన్నారు.. ఆనంద్ కోణంలోంచి కథ రాశానని తెలిపారు.. నాతొలిప్రేమ సక్సెస్ అయ్యింది. కానీ ఆ బాధ నాకు తెలుసు అన్నారు.. ఆ బాధ ఎలా ఉంటుందో చూపించాలని అనుకున్నానని అన్నారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, ఈ సినిమాను అందరూ అద్భుతంగా ఉందన్నారు. మంచి సినిమా తీశావంటూ అభినందిస్తున్నారని అన్నారు. నేలను మొక్కానని, ఎన్నో కష్టాలుపడి సినిమాను తీశామన్నారు. మంచి సినిమా చేశామనే సంతృప్తి ఉందన్నారు. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, చిన్న సినిమాల్లో హయ్యస్ట్ ఓపెనింగ్స్ వచ్చిన సినిమాగా బేబి నిలిచిందన్నారు. ఇంత పెద్ద విజయం అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు. కార్యక్రమంలో వైష్ణవి చైతన్య, కెమెరా మెన్ బాల్‌రెడ్డి, కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని, విరాజ్ అశ్విన్ తదితరులు మాట్లాడారు.



# తొలి పారితోషికాన్ని ఛారిటీకి అందించిన సితార



తొలిసారిగా వాణిజ్య ప్రకటనలో నటించినందుకు అందిన తొలిపారితోషికాన్ని చారిటీ కోసం వెచ్చించానని సూపర్‌స్టార్ మహేష్ బాబు, నమ్రత కుమార్తె సితార ఘట్టమనేని పేర్కొన్నారు. ఆమె నటించిన పిఎంజె జ్యువెల్స్ షార్ట్ స్వీట్ ఫీచర్‌ఫిల్మ్ 'ప్రిన్సెస్' ప్రివ్యూతోపాటు ఆమె తన తల్లి నమ్రతతో కలిసి బంజారా హిల్స్ లోని పార్క్ హయత్ హోటల్‌లో లుక్ బుక్ సితార కలెక్షన్‌ను ప్రారంభించారు. దేశంలో తన పేరుమీద సిగ్నేచర్ కలక్షన్స్ స్టార్ సితార ఈసం దర్భంగా కాసేసు మీడియాతో ముచ్చటించారు. తనకు సినిమా లంటే ఇష్టమని, సినిమాల్లో నటించటం అంటే ఆసక్తి అని తెలిపార. తన తల్లి నుంచి ఎంతో ఆత్మవిశ్వాసం నేర్చుకున్నట్టు తెలిపారు. న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్‌లో పిఎంజె జ్యువెల్స్ ద్వారా సితార సిగ్నేచర్ కలెక్షన్స్ ప్రారంభిం చటం పట్ల తన త ండ్రి సూపర్‌స్టార్ మహేష్‌బాబు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. యాడ్ చూస్తూ ఆయన చాలా ఎమోషనల్ అయ్యారని తెలిపారు..

# ప్రముఖుల సమక్షంలో 'రజాకర్' పోస్టర్ విడుదల

బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి,ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్‌పాండే నటీనటులుగా సమర్‌వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మిస్తున్న చిత్రం రజాకర్.. ఈసినిమా పోస్టర్‌ను తాజాగా యూనిట్ విడుదల చేసింది.. ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర మాజీ గవర న్నర్ విద్యాసాగర్‌రావు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్, జితేందర్‌రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, విఠల్, కెఎల్ నారాయణ, కెఎస్ రామారావు, సుద్దాల అశోక్‌తేజ, బాబీ సింహా, వేదిక హాజరయ్యారు. సిహెచ్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, మనదేశానికి స్వాతంత్ర్యం




వచ్చిన 17 నెలల తర్వాత హైదరాబాద్‌కు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.. అపుడు ప్రజలంతా ఏకం కావటంతోనే స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. ఇస్లాం వేరు, రజాకర్లు వేరు, రజాకర్లకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో ముస్లీం సోదరులు చాలా మందే ఉన్నారని అన్నారు.. మౌలానా, తురేబాజ్ ఖాన్ వంటి ఎందరో హైదరాబాద్ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని అన్నారు. ఇలాంటి చరిత్ర భావితరాలకు తెలియాల్సి న అవసరం ఉందన్నారు.. ఇలాంటి చరిత్రతో చేసిన రజాకర్ సినిమాను చూసి ప్రోత్స హించాలన్నారు. కార్యక్రమంలో నిర్మాత గూడూరు నారాయణరెడ్డి, చిత్ర దర్శకుడు యాలా సత్యనారాయణ, హీరోయిన్ వేదిక తదితరులు ప్రసంగించారు. రజాకర్ సినిమాను అందరూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎపి డిప్యూటీ సిఎంచే 'కలియుగ పట్టణంలో' టైటిల్ పోస్టర్ రిలీజ్

నాని మూవీ వర్క్స్ అండ్ రామా క్రియేషన్స్ పతాకంపై విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్ హీరో హీరోయిన్లుగా రమాకాంత్‌రెడ్డిని దర్శకుడిగా పరిచయంచేస్తూ డాక్టర్ కె.చంద్ర ఓబుల్‌రెడ్డి, జి. మహేశ్వరరెడ్డి, కాటం రమేష్ కలిసి సంయుక్తంగా ప్రొడక్షన్ నెం1గా కలియుగ పట్టణంలో సినిమాను నిర్మిస్తున్నారు.. శనివారం టైటిల్ లోగో పోస్టర్‌ను లాంచ్ చేశారు.ఎపి డిప్యూటీ సిఎం అంజాద్




బాషా చేతులమీదుగా ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ప్రముఖ పొలిటీషియన్ రెడ్డప్పగిరి శ్రీనివాసులరెడ్డి, ఎపి ఇండస్ట్రీస్ అడ్వైజర్ రాజోలి వీరరెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, నాగార్జున స్కూల్ చైర్మన్ శివశంకరరెడ్డి, ఆర్‌ఎల్‌టీ గ్రూప్ చైర్మన్ అమీర్‌బాబు, ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, ఏకే జెడ్ జువెల్లర్స్ చైర్మన్ అఫ్జల్‌ఖాన్, చిన్నప్పరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈచిత్రానికి అజయ్ అరసాద సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

**యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరోఅశ్విన్‌బాబు హీరోగా అనీల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ పతాకంపై గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్న చిత్రం హిడింబ.. నందితా శ్వేత హీరోయిన్‌గా నటిస్తోంది.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈచిత్రం ఈనెల 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ నందితా శ్వేత మీడియాతో మాట్లాడారు.**

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు; ఇందులో ఆకర్షించిన అంశాలేంటి?**
దర్శకుడు అనీల్‌గారు చెప్పిన కథ ఇంట్రెస్టింగ్‌గా అన్పించింది.. ఇదివరకు నేనుకొన్ని థ్రిల్లర్స్ చేశాను. కానీ ఇది చాలా డిఫరెంట్.. ఇందులో పోలీసు రోల్‌లోకన్పిస్తా.. ఇది వరకే ఓ తమిళ సినిమాలో పోలీసు రోల్ చేశాను.. పోలీసు రోల్ చేయాలంటే ఫిట్నెస్ కావాలి.. మొదటిసారి యూనిఫామ్ వేసుకున్నపుడు నాకు ఎలా ఉంటుందో అనే సంకోచం, సిగ్గు ఉండేది.. అయితే హిడింబ లుక్ టెస్ట్‌చేసినపుడు ఫుల్ కాన్ఫిడెన్స్ ఉంది. హిడింబ చాలా యూనిక్ డిఫరెట్ థ్రిల్లర్.. ఇందులో నాది హీరోకి ఈక్వల్‌గా ఉండే చాలా బలమైన పాత్ర.. నాచురల్‌గా ఉండే చాలా సీరియస్‌క్యారెక్టర్.ఈచిత్రం సూపర్‌హిట్ అవుతుందనే నమ్మకం ఉంది.



## హిడింబ..కోసం స్పెషల్‌గా వర్కవుట్స్ చేశా

**ఈ పాత్ర కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?**
మెంటల్‌గా, ఫిజికల్‌గా ఇది సవాల్‌తో కూడిన పాత్ర.. నిజానికి నాది స్మైలీ ఫేస్.. అందులో ఎక్కడ కూడ ఇలాంటి ఎక్స్ పెషన్ చూడరు.. ఇందులో హీరోకి నేను సీనియర్ .నా పాత్రలో కమాండింగ్ ఉంటుంది.. ఇంత స్ట్రాంగ్ రోల్ చేసినపుడు బాడీ లాంగ్వేజ్, డైలాగుల్లో చాలా జాగ్రత్తలు తీసు కోవాలి.. అలాగే దర్శకుడు ఐపిసి సెక్షన్సగురించి కొన్ని డైలాగులు రాశారు..వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ పాత్ర చేయటం ఛాలెంజింగ్‌గా అన్పించింది.. దర్శకుని సూచనలు, సలహాలతో ఈ పాత్రను చేయటం సులువైంది.. ఈ సినిమా కోసం స్పెషల్‌గా వర్కవుట్స్ చేశాను.

**ట్రైలర్‌ను చూస్తుంటే పాత్రలు, నేపథ్యం కొత్తగా ఉంది. దీని ఇంపాక్ట్ ఎలా ఉంటుంది?**
ఫిల్మ్ మేకింగ్ పరంగా చాలా క్వాలిటీగా ఉంటుంది.. చాలా డిఫరెంట్ లొకేషన్స్‌లో షూట్‌చేశాం... నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. ఈచిత్రానికి దర్శకుడు అనిల్‌గారు చేసిన పనితీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది.. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు.

**అశ్విన్‌తో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
అశ్విన్ చాలా హార్డ్ వర్క్‌చేస్తారు.. ఆ కష్టం ట్రైలర్‌లోమీకు కన్పిస్తుంది.. ఇందులో మా మధ్య చాలా కాంబినేషన్ సీన్లు ఉంటాయి.. తనతో వర్క్ చేయటం మంచి అనుభవం.

**డ్రీమ్ రోల్స్ ఏమైనా ఉన్నాయా?**
లేదండీ.. అసలుసినిమా పరిశ్రమలోకి వచ్చి ఇన్ని పాత్రలు చేస్తానని అనుకోలేదు.. ఇలాంటి పాత్రలే చేయాలని ప్రత్యేకంగా ఏమీ అనుకోలేదు.. ఆశించలేదు.. ఈ ప్రయాణంలో నాకు వచ్చిన పాత్రకు ఎంత న్యాయంచేయాగలననే దానిపైనే దృష్టిపెట్టాను.. హిడింబతో స్టార్‌డమ్ వస్తుందనే నమ్మకం ఉంది.

**ప్రస్తుతం చేస్తున్న చిత్రాలు గురించి చెప్పండి?**
అజయ్ భూపతిగారి 'మంగళవారం' సినిమా చేస్తున్నా.. అలాగే తమిళ్‌లో మూడు చిత్రాలు, తెలుగులో మరో రెండు చిత్రాలు చేస్తున్నా.

# 'ఒక్కరోజు...48 గంటలు..'



ఇందిరా ఆర్ట్ క్రియేషన్స్, వంశీ రాజు సమర్పణలో ప్రీతి క్రియేషన్స్ నిర్మిస్తున్న చిత్రం 'ఒక్కరోజు..48 గంటలు'.. ఈచిత్రంసెన్సా ర్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైందని నిర్మాత కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు.. ఆదిత్య, రేఖ నిరోషా జంటగా నటిస్తున్నారు. ఈచిత్రానికి నిరంజన్ దర్శకత ్వం వహిస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్ లాంచ్ త్వరలో ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్‌గారి చేతులమీదుగా జరుగుతుందని తెలిపారు. ఈనెలలోనే ఈచిత్రాన్ని ప్రేక్షకులముందుకు తీసుకురావటానిక సన్నాహాలు చేస్తునట్టు తెలిపారు. డైమండ్‌ను రక్షించటానికి హీరో టైంట్రావెలింగ్‌ను ఎలా వాడుకుని ఎలా విజయం సాధించాడు అనేది సినిమా కథాంశంగా ఉంటుందని నిర్మాత కిరణ్‌రెడ్డి, దర్శకుడు నిరంజన్ తెలిపారు.

# 'బ్రో' నుంచి గుర్తుండిపోయే యుగళగీతం... జాణవులే..

తెలుగు సినీ పరిశ్రమలో అగ్రనిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియాఫ్యాక్టర్, పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ ద్వయం మొదటిసారిగా కలిసి నటిస్తున్న చిత్రం 'బ్రో'. ఈచిత్రంకోసం జీ స్టూడియోస్‌తో చేతులు కలిపింది.. సముద్రఖని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 28న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రోమోలు, టీజర్, మొదటిపాట మై డియర్ మార్కండేయ..కు మంచి స్పందన వచ్చింది.తాజాగా శనివారం ఈచిత్రం నుంచి రెండో పాట జాణ వులే.. విడులైంది..థమన్ సంగీతం అందించారు.. స్వరకర్త స్వయంగా కె.ప్రణతితో కలిసి ఆలపించారు. కాసర్ల శ్యాం సాహిత్యం అందించారు. ఈ పాట విడుదల కార్యక్రమం తిరుపతిలో అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగింది. సాయిధరమ్‌తేజ్, సముద్రఖని, ప్రముఖ నిర్మాత ఎస్‌వి ప్రసాద్ తదితరులున్నారు. అభిమానుల కేరింత మధ్య ఎంతో ఆహ్లాదక రంగా ఈవేడుక సాగింది. సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ, మా గురు వు, మేనమామ పవన్ కల్యాణ్‌గారి ప్రేమ, ఆశీస్సు లు మాపై ఎల్లప్పుడూ ఉంటా యన్నారు.. ఆయనతో కలిసి నటించే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో సముద్రఖని మాట్లా డారు.. ఈపాటను సాయిధరమ్‌తేజ్, కేతికశర్మపై చిత్రీకరించారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ, అద్భుతమైన లొకే షన్ల మధ్య చాలా బాగా వచ్చింది.. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలను శరవేగంగా జరుపుకుం టోంది.. కేతికశర్మ, ప్రియాప్రకాష్‌వారియర్, సముద్రఖని, రోహిణి, రాజేశ్వరి నాయర్, రాజా,తనికెళ్ల భరణి, వెన్నెల కిశోర్, సుబ్బరాజు, పృథ్వీరాజ్, నర్రా శ్రీను, యువలక్ష్మి, దేవిక, ఆలీ రెజా, సూర్య శ్రీనివాస్ ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# అమ్మాయిలు ధైర్యంగా వచ్చి ఆడిషన్స్ ఇవ్వండి:

## -డ్యాన్సర్ల అసోసియేషన్ మెంబర్‌షిప్ కార్యక్రమంలో యానీ మాస్టర్

తెలుగు ఫిల్మ్ అండ్ టివి డ్యానర్సర్ అసోసియేషన్ మీడియా సమావేశాన్ని తాజాగా నిర్వహించారు. డ్యాన్సర్ల కొరత ఉందని, ప్రతిభగల డ్యాన్సర్లంతా కూడ ఆడిషన్స్ ఇవ్వాలని యూనియన్ పేర్కొంది.. ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈనెల 20,21,22 తేదీల్లో ఆడిషన్స్ జరుగుతాయని తెఇలపారు. 33 ఏళ్లుగా తెలుగు ఫిల్మ్ అండ్ టివి డ్యానర్సర్ అసోసియేషన్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ అసోసియేషన్ ఇపుడు డ్యాన్సర్లకు కొత్తగా మెంబర్‌షిప్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో సత్య మాస్టర్ మాట్లాడుతూ, కష్టపడేవారికి ఎప్పటికైనా ఫలితం దక్కుతుందన్నారు. అలాగే నిజాయితీగా పనిచేస్తే డ్యాన్స్ మాస్టర్‌గా అద్భుతాలు సృష్టించవచ్చున్నారు. అలాంటి వాళ్లకోసమే ఈ



ఆడిషన్స్ అన్నారు. ఇంట్రెస్ట్ ఉన్నవారు అందరూ పాల్గొనాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. యానీ మాస్టర్ మాట్లాడుతూ, తాను ఇక్కడునన ఎంతోమంది వద్ద అసిస్టెంట్‌గా పనిచేశానని, ఈనెల 20 నుంచి ఇక్కడ ఆడిషన్స్ చేస్తున్నామని తెలిపారను. ఆసక్తిఉన్నవారు మెంబర్లు జాయిన్ కావాలని కోరారు..ఇపుడు మన మాస్టర్లు జాతీయస్థాయిలో రాణిస్తున్నారని, ఈ ఇండస్ట్రీఅంటే అమ్మాయిలు భయపడతారని, కానీ భయపడాల్సి న అవసరం లేదన్నారు. కార్యక్రమంలో డ్యాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్.చంద్రశేఖర్ మాట్లాడుతూ టాలెంట్ ఉన్న ప్రతి ఒక్కరూ ఆడిషన్స్ ఇవ్వండని పేర్కొన్నారు. తెలుగు ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్ మాట్లాడుతూ, మన డ్యాన్సర్లు జాతీయస్థాయిలో రాణిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఫౌండర్ సోమరాజు, పాల్ మాస్టర్,ప్రకాష్ మాస్టర్, శ్రీధర్‌రెడ్డి, భాను మాస్టర్,యశ్ మాస్టర్ తదితరులు ప్రసంగించారు.

# క్రిస్టోఫర్ నోలన్ దర్శకత్వంలో 'ఓపెన్ హైమర్' రెడీ

ఎపిక్ బయోగ్రాఫికల్ థ్రిల్లర్ ఓపెన్ హైమర్.. ఇది క్రిస్టోఫర్ నోలన్ రచన, నిర్మాణం, దర్శకత్వంలో రూపొందింది.. యూనివర్సల్ పిక్చర్స్ ద్వారా ఇంగ్లీషులో మాత్రమే ఈనెల 21న విడుదల అవుతుంది.. ఇది 2005లో కైబర్డ్, మార్టిన్‌జె రచించిన అమెరికన్ ప్రోమేథియస్ జీవిత చరిత్ర ఆధారంగా మాన్‌హట్టన్ ప్రాజెక్టులో మొదటి అణ్వాయుధాలను అభివృద్ధి చేయటంలో



సహాయ పడిన సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త జె.రాబర్ట్ ఓపెన్‌హైమర్ గురించి ఈచిత్రంలో సిలియన్ మర్ఫ్ టైటిల్ క్యారెక్టర్‌గా నటించారు.. ఎమలీ బ్లంట్, మాట్ డామన్, రాబర్ట్ డౌనీ, జూనియర్, ఫ్లోరెన్స్ ఫగ , జోష్ హార్ట్‌నెట్, కేసీ అప్లెక్, రామి మాలెక్ , కెన్నెత్ బ్రానాగ్ వంటి సహాయక బృందం ఉంది. లుడ్విన్ గోరాన్సన్ సంగీతం అందించారు. 65 ఎంఎం లార్జ్ ఫార్మాట్ ఫిల్మ్ ఫొటోగ్రఫీతో కలిపి ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరించారు. కాలాన్ని బట్టి కొన్ని భాగాలు బ్లాక్అండ్ వైట్‌లో కన్పిస్తాయి.. ఫొటోగ్రఫీలో గుగుర్పాటు కల్గించే సన్నివేశాలు, యాక్షన్ సీన్స్ ఎన్నో ఉన్నాయి.

# నగలు ధరించేటప్పుడు..

నగల ఎంపిక విషయంలో జాగ్రత్త తీసుకోవాలంటున్నారు నిపుణులు. సమయం, సందర్భాలకు తగినట్లుగా ధరించాలని సూచిస్తున్నారు. లేదంటే అలర్జీలొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

సాధారణంగా పార్టీలు, శుభకార్యాలు, పర్యటనలకు ఎక్కువగా వెళ్తుంటారు. టూర్స్‌కు వీలైనంత సాధారణంగా అనిపించే మినిమల్ జ్యూవెలరీని ఎంపిక చేసుకోవాలి. పెళ్లిళ్లకు ప్రయాణంలో తేలికైనవి ఎంచుకొని, వివాహ సమయంలో గ్రాండ్‌గా ఉన్నవి కాసేపు ధరించి తీసి భద్రపరచాలి. బంగారం కాకుండా వేరే లోహాలతో చేసినవి కొనాలనుకుంటున్నారా? అయితే వాటితో అలర్జీలొచ్చే అవకాశం ఉంటుందన్నది గుర్తు పెట్టుకోవాలి.



**అందంతోపాటు..** నగలు అందాన్ని పెంచొచ్చు. అయితే వీటిని ధరించడం ద్వారా చర్మానికి హాని కలగ కూడదు. తక్కువ ధరకు వచ్చే నకిలీ నగలు చూడటానికి ఆకర్షణీయంగా ఉండొచ్చు. అయితే వీటి వల్ల చర్మంపై దురద, మంట, మచ్చలు వంటి ఇంకేవైనా ఎలర్జీలు వచ్చే ప్రమాదం ఉంది. ప్లేటెడ్ బ్రాస్, కాపర్ వంటివి కొందరికి పడకపోవచ్చు. వీటిని ధరించాక చెమ్మలతో తడిసి చర్మంపై ప్రభావం ఊపిస్తాయి. కొన్ని సార్లు వీటి వల్ల వచ్చే మచ్చలు చాలాకాలం బాధిస్తాయి. అలాకాకుండా స్టెర్లింగ్ సిల్వర్ లేదా బంగారం, ముత్యాల నగలు చూడటానికి హుందాగా ఉంటాయి. అలాగే చర్మంపై ఎటువంటి ప్రభావాన్నీ చూపవు.

**జాగ్రత్తలు ...** నగలను ధరించిన తర్వాత సరైన రీతిలో భద్ర పరచకపోతే మురికిపట్టడం, నల్లబడటం జరుగుతాయి. కళాహీనంగా కనిపిస్తాయి. బయటికి వెళ్లి వచ్చిన తర్వాత బంగారం, వజ్రాలు, వెండి, ముత్యాల నగలను కాసేపు గాలికి ఆర నివ్వాలి. ఆ తర్వాత మెత్తని వస్త్రంలో విడివిడిగా చుట్టి చెక్క లేదా గాజు బాక్సులో భద్రపరిస్తే సహజ కళను కోల్పోవు. ❑

# బోనాలు మన సంస్కృతి, సంప్రదాయం



బోనం అంటే భోజనమే. గత యేడాది తమ ఊరిని పంటపొలాలను, పిల్లాపాపలను రక్షించుకునేందుకు గ్రామస్తుందరూ సామూహికంగా గ్రామదేవతలకు భోజనాలు సమర్పించడమే బోనాల పండుగ. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో జరిపే బోనాల పండుగకు గ్రామ ప్రాంతాల్లో జరిపే బోనాల పండుగకు కొంత తేడా ఉంటుంది. ప్రాంతాలను బట్టి కూడా బోనాల పండుగ నిర్వహించే పద్ధతుల్లో చిన్న చిన్న తేడాలుంటాయి. గ్రామదేవతల ప్రీతికోసమే బోనాలు నిర్వహిస్తారు. ఈ తంతును ఊరడి అంటారు.

కొన్ని ప్రాంతాల్లో దీన్ని పెద్ద పండుగ అని కూడా అంటారు. ఈ ఊరడే పట్టణాల్లో బోనాలుగా మారింది. సాధారణంగా ఊరి మధ్యలో బొడ్రాయి ఉంటుంది. బొడ్రాయి ఉన్న ప్రాంతం ఊరికి నాభి స్థానంలో ఉంటుంది. ఊరి చివరలో పంటపొలాలకు వెళ్లేదారిలో పోచమ్మ, ఊరి చెరువు గట్టుమీద కట్టమైసమ్మ, పచ్చికబీళ్ల వద్ద ఉప్పలమ్మ ఆలయాలు ఉంటాయి. బోనాల ఊరేగింపు బొడ్రాయి దగ్గర ప్రారంభమై, పోచమ్మ ఆలయానికి చేరుకుని కట్టమైసమ్మ ఆలయం దిశగా సాగిపోతుంది. ఇలా ఆ ఊరేగింపు డప్పుశబ్దాలు, పూనకాలతో గ్రామదేవత దగ్గరికి వెళుతుంది. అక్కడ బలి కార్యక్రమం ఉంటుంది. గ్రామదేవతలు శక్తి ఆరాధనకు ముందరి ఆదిమదేవతారూపాలు. కాలక్రమేణా గ్రామదేవతకో స్పష్టమైన రూపాన్ని, భావాన్ని నిర్మించారు. ఆ భావజాలం బలపడుతూ దాని చుట్టూ అనేక క్రతువులు, నమ్మకాలు వచ్చి చేరాయి. అలా గ్రామదేవతల వ్యవస్థ బలపడింది. సాధారణంగా ప్రతి గ్రామదేవత ఆలయం ప్రాంగణంలో వేపచెట్టు తప్పక ఉంటుంది. హైదరాబాద్‌లో గోల్కొండ మొదలుకుని చాలా చుట్టుపక్కల చాలా ప్రాంతాల్లో ఒక్కో ప్రాంతానికి ఒక్కో చెరువు ఉండేది. గ్రామదేవతలు కూడా ఉండేవారు. ఈ గ్రామదేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, కట్టమైసమ్మలను కలిపి చేసే పండుగే బోనాల పండుగ. ఇప్పుడు చెరువులు లేవు. గ్రామాలు లేవు కానీ బోనాలున్నాయి. మారుతున్న నగర జీవితంతో పాటే బోనాల పండుగ నిర్వహణ రీతులు కూడా కొన్ని మార్పులు చెందాయి. కుమ్మరి ఇంటి నుంచి కొత్త కుండ తెచ్చి కుండకు సున్నం రాసి పసుపు రాసి కుంకుమతో బొట్టు పెడతారు. కొందరు జాజుతో కుండపై జానపద చిత్రాలను డిజైన్లుగా చిత్రీకరిస్తారు. కుండ చుట్టు వేపాకులు కడతారు. తెల్లని వస్త్రంలో నవధాన్యాలు పోసి చిన్న ముల్లెగా కట్టి ఆ గుడ్డ నాలుగు అంచులను పైకి ఒత్తిగా పేనుతారు. మట్టి మూతలో నూనె పోసి ఆ వత్తిని అందులో పెడతారు. బోనం ఎత్తే ముందు వత్తిని వెలిగిస్తారు. కుండలో అమ్మవారి కోసం చేసిన ప్రత్యేక భోజనం పెడతారు. కింది కుండలో నీరు, పై ముంతలో నైవేద్యం ఉంటుంది. ఆ నీటితో అమ్మవారికి అభిషేకం చేసి, నైవేద్యాన్ని అర్పించి కల్లుతో సాకపెడతారు. కొందరు నైవేద్యంగా తీపి వంటకాలనే పెడుతున్నారు. కల్లు, సారా సాకలు కూడా తగ్గాయి. బోనాలకు కూతుర్లను, అల్లుళ్లను ఇంటికి పిలుచుకుంటారు. ప్రతి ఇంటికి వేపాకు, మామిడి తోరణాలు కడతారు. ముంగిట్లో పసుపు నీళ్ల చల్లుతారు. కళ్లాపి చల్లి ముగ్గులు పెడతారు. ఎవరి తాహతును బట్టి వారు అమ్మవారికి కోడినో, పొట్టేలునో హారం ఇస్తారు. హారంగా ఇచ్చిన మాంసంతో కూర, బగారా అన్నం వండి అమ్మవారికి బోనంగా సమర్పిస్తారు. కల్లుతోగాని సారాయితోగాని సాక పెడతారు. కొత్తగా తల్లిదండ్రులైన దంపతులు అమ్మవారికి తొట్టెలను సమర్పిస్తారు. ఘల్లుఘల్లుమనే పెద్ద మువ్వలు, కాళ్లకు చిరుగజ్జెలు, నోటిలోపల, దవడలకు రెండు నిమ్మపండ్లు చేతిలో పెద్ద కొరడా, కంటికింద నల్లటి కాటుక, జులపాల జుట్టు, ఒళ్లంత బండారు



పూసుకుని పోతురాజులు ప్రత్యేకంగా నృత్యాలు చేయడం హైదరాబాద్ బోనాల్లో ప్రత్యేకంగా ఉంటుంది. ఒకప్పటి బైండ్ల పూజారి ప్రతిరూపమే ఈ పోతురాజు. గ్రామదేవతల సోదరుడు పోతురాజు. పోతురాజె నృత్యం దరువు ప్రత్యేకంగా ఆకర్షణీయంగా ఉంటాయి. ఆడపడుచులు, కొత్తకోడళ్లు నూతన వస్త్రాలు ధరించి నగలు అలంకరించుకుని బోనం ఎత్తుకుంటారు. బోనాలతో గుంపులు గుంపులుగా బయలుదేరతారు. బోనాలు ముందు డప్పులు, బ్యాండుమేళం ఉంటుంది. వీరితో పాటే పూనకంతో ఊగిపోతూ పోతురాజులు ఉంటారు. పోతురాజులతోపాటు నెత్తిమీద బోనం పెట్టుకుని రెండు చేతుల్లో వేపమండలు పట్టుకుని కొందరు మహిళలు లయబద్ధంగా పూనకంతో ఊగిపోతూ ఊరేగింపుతో



సాగిపోతుంటారు. పోతురాజులతో పాటు పాదం కలుపుతూ యువకులు తీన్‌మార్ దరువుకు అనువుగా నృత్యం చేస్తారు. మొత్తం మీద బోనాల ఊరేగింపు ఉత్సాహవంతమైన ఉత్సవంగా సాగిపోతుంది. ఏ బస్తీ వరాఉ ఆ బస్తీలో పూర్వం నుంచి ఉన్న ఎల్లమ్మ, పోచమ్మల గుడి దాకా వెళ్లి బోనం సమర్పించి అంతే ఉత్సాహంగా వెనక్కి తిరిగి వస్తారు. బోనాల పండుగకు మాంసాహారంతో పాటు మద్యం కూడా ఉం టుంది. వర్షాకాలం ఆరం భంలో వచ్చే అంటు వ్యాధుల నుండి కాపాడుతూ పాడిపంటలు బాగుండాలని గ్రామదేవతల ప్రీత్యర్థం గ్రామస్తులందరూ కలిసి చేసే పండుగ ఇది. జంటనగరాల్లో మొదటి బోనాల పండుగ ఆషాఢమాస ఆరంభంలో గోల్కొండలో జరుగుతుంది. ఆ తర్వాత ఎవరి వీలుని బట్టి ఆ మాసంలో వారు ఒక్కో వారం ఒక ప్రాంతంలో బోనాల పండుగను జరుపుకుంటారు. సంస్కృతి కరణ ప్రభావం క్రమంలో పోచమ్మ స్థానంలో పార్వతి, మైసమ్మ స్థానంలో మహేశ్వరి ఇతర గ్రామదేవతల స్థానాల్లో కాళిమాత వచ్చి చేరుతున్నాయి. జంటనగరాల్లో జరిపే బోనాల పండుగనే గ్రామాల్లో ఊరపండుగ లేదా పెద్ద పండుగగా నిర్వహిస్తారు. నెత్తిమీద ఫలహారం గంప పెట్టుకుని ఊరంతా ఫలహారం చల్లుతూ తిరుగుతారు. ఊరిలో ఊరి పొలాల్లో ఫలహారం చల్లుతూ తిరుగుతారు. సికింద్రాబాద్ మార్కెట్‌లో ఉన్న మహంకాళి ఆలయంలో పూర్వం అమ్మవారి దారు శిల్పం ఉండేది. సుమారు 1815కి క్రితం ఉజ్జయిని నుంచి ఒక సైనికోద్యోగి తెచ్చిన కాళికా దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి నిర్మించిన గుడి ఇది. నర్సయ్య అనే సైనికుడు 1813లో మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినికి బదిలీపై వెళతాడు. అప్పుడు అక్కడ కలరా వ్యాపించి ఉంటుంది. ఆ కలరా బారిన పడకుండా తనను సికింద్రాబాద్‌కు క్షేమంగా చేరిస్తే అక్కడ అమ్మవారి గుడి కడతానని ఉజ్జయినిలోని కాళికాలయంలో మొక్కు కుంటాడు. ఆ మొక్కు ఫలితమే నేటి డి. కాలక్రమంలో బాగా అభివృద్ధి చెందిన మహంకాళి గుడిలో ఇప్పుడు బోనాల ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మహంకాళి బోనాలకు కనీసం నాలుగైదు రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారు. సికింద్రాబాద్ బోనాలను ఇక్కడ స్థిరపడిన అన్ని కులాలవారు, అన్ని ప్రాంతాల వారు జరుపుకుంటారు. ఇప్పుడు జరుగుతున్న ఉత్సవాలు గ్రామదేవతల ఆరాధన పద్ధతులతో పాటు ఉత్తరాది శాక్తేయ ఆచారాలు, శిష్టదేవత ఆరాధన రీతులలో కలగలసి ఉంటుంది.

**- బూర మీనాక్షి**

# కలుపు తొలగింపు ఇలా..

చినుకులు పడుతున్నాయి. గార్డెనింగ్‌ని ఇష్టపడేవారు రకరకాల విత్తనాలు, మొక్కలతో సిద్ధమైపోతారు. సమస్యల్లా కలుపు మొక్కలతోనే ! వీటినీ ఇప్పుడే తీసేస్తే మేలు కదా! రసాయనాలొద్దంటే సహజంగానూ ప్రయత్నించొచ్చు ఇలా..



▸ చినుకులు పడగానే పాదులు చేసుంటారుగా ! ఆ మట్టితో కలుపు మొక్కలను కప్పేయండి. ఎదగడానికి వాటికి సూర్యరశ్మి కావాలి. అది దొరక్కపోతే చనిపోతాయి. అయితే కాస్త మందంగా మట్టితో కప్పగలాలి మరి లేదా మందమైన పేపర్లతో కపినా మంచిదే. ▸ జిడ్డు, నూనె మరకలకు వెనిగర్‌పై ఎక్కువగా ఆధారపడుతుంటాం. పిచ్చి మొక్కల విషయంలోనూ దీని సాయం తీసుకోవచ్చని తెలుసా? దీనలిఓని ఎసిటిక్ యాసిడ్ కలుపు మొక్కల్లోని తేమను తీసేసి, చనిపోయేలా చేయగలవు. బాగా ఎండగా ఉన్నప్పుడు ఈ మొక్కలపై వెనిగర్‌తో పిచికారీ చేయండి. కొన్ని రోజుల్లోనే చనిపోతాయి. ▸ సమాన పరిమాణాల్లో లిక్విడ్ డిష్‌వాష్, వెనిగర్, ఉప్పు తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కలుపు మొక్కలపై పిచికారీ చేసి కూడా వాటి బాధ వదిలించుకోవచ్చు. ▸ ఉప్పు తీసుకొని కలుపు మొక్కలపై కాస్త మందంగా చల్లి చూడండి. సమస్య దెబ్బకు దూరం. అసలే వర్షాకాలం. కరిగి వేరే మొక్కకీ ఉప్పు నీరు చేరొచ్చు. ఇది వాటిపైనా దుష్ప్రభావం చూపగలదు. కాబట్టి.. నీరు పారినా వేరే మొక్కలపై ప్రభావం పడదన్నప్పుడే దీన్ని పాటించడం మేలు. ❑

# వానల్లో వేడివేడిగా..

కాస్త వర్షం పడితే చాలు.. వేడివేడి పకోడీనో సమోసానో తినాలనిపిస్తుంటుంది ఎవరికైనా. అయితే ఎప్పుడూ ఒకేరకమైన స్నాక్స్ కాకుండా వెరైటీఆ ట్రై చేస్తేనో...

## కార్న్ ఫ్రిట్టర్స్..



**కావలసినవి :** మొక్కజొన్న గింజలు : 2 కప్పులు, ఉల్లిపాయ్ ఒకటి, వెల్లుల్లి రెబ్బలు: రెండు, పచ్చిమిర్చి: రెండు, బేకింగ్ పౌడర్ టీస్పూను, బేకింగ్ సోడా, అరటీస్పూను, సెనగపిండి: టేబుల్‌స్పూను, మైదా, టేబుల్ స్పూను, జీలకర్ర పొడి, అరటీస్పూను, కొత్తిమీర తురువు: టేబుల్‌స్పూను, పాలు: 2 టేబుల్ స్పూన్లు, కారం: టీస్పూను, నూనె వేయించడానికి సరిపడా.

**తయారు చేసే విధానం....** ●. పాన్‌లో ఉల్లిముక్కలు, వెల్లుల్లిరెబ్బలు, మొక్కజొన్న గింజలు, పచ్చిమిర్చి వేసి రెండు నిమిషాలు వేయించాలి.
● చల్లారాక వీటిని మిక్సీలో వేసి రుబ్బాలి. తరవాత అందులో సెనగపిండి, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, జీలకర్ర పొడి, కొత్తిమీర తురుము, ఉప్పు, కారం అన్నీ వేసి కలపాలి. ఇప్పుడు మిశ్రమాన్ని చిన్న ఉండల్లా చేసి కాగిన నూనెలో వేయించి తీయాలి.

## ఆలూ దాల్ టిక్కి



**కావలసినవి :** బంగాళాదుంపలు, అరకిలో, బ్రెడ్ స్లైసెస్ :మూడు, ఉప్పు, తగినంత, కారం:2 టీస్పూన్లు, జీలకర్ర పొడి, టీస్పూను, ధనియాలపొడి అరటీస్పూను, సెనగపప్పు: కప్పు, పచ్చిమిర్చి, నాలుగు, నిమ్మరసం: కొద్దిగా, కొత్తిమీర తురుము:2 టేబుల్‌స్పూన్లు, నూనె: వేయించ డానికి సరిపడా.

**తయారు చేసే విధానం : 1.** బంగాళాదుంపలు ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. సెనగపప్పుని మెత్తగా కాకుండా కచ్చాపచ్చాగా ఉడికించి ఉంచాలి.
▸ బ్రెడ్ స్లైసెస్‌ని చిదమాలి.
▸ చిదిమిన బంగాళాదుంపలో ఉడికించిన సెనగపప్పు, కొత్తిమీర తురుము, నిమ్మరసం, సన్నగా తరిగిన పచ్చిమిర్చి వేసి కలపాలి. తరవాత జీలకర్ర పొడి, ధనియాల పొడి, కారం, ఉప్పు, రెండు చుక్కల నూనె వేసి కలపాలి. ఇప్పుడు మిశ్రమాన్ని గుండ్రని బిళ్లల్లా చేసికాగిన నూనెలో బంగారు రంగులోకి మారేవరకూ వేయించి తీయాలి.

## మిక్స్‌డ్ వెజిటబుల్ పకోడా...



**కావలిసినవి :** సెనగపిండి, పావుకిలో, బంగాళాదుంప: ఒకటి, క్యాబేజి తురుము: కప్పు, కొత్తిమీర తురుము:కప్పు, కాలీఫ్లవర్ ముక్కలు: కప్పు, పచ్చిమిర్చి:రెండు, అల్లంవెల్లుల్లి ముద్ద: టీస్పూను, ఉప్పు: రుఇకి సరిపడా, కారం: 2 టీస్పూన్లు, బేకింగ్ పౌడర్, టీస్పూను, చాట్‌మసాలా: కొద్దిగా, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారు చేసే విధానం : 1.** ఓ గిన్నెలో సన్నగా తరిగిన క్యాబేజీ తురుము: కొత్తిమీర తురుము, కాలీఫ్లవర్ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, ఉడికించి మెదిపిన బంగాళాదుంపలు అన్నీ వేసికలపాలి. తరవాత అల్లంవెల్లుల్లి, ఉప్పు, కారం, బేకింగ్ పౌడర్, సెనగపిండి వేసి కలపాలి. తరవాత తగినన్ని నీళ్ల పోసి పకోడీల పిండిలా కలిపి కాగిన నూనెలో వేయించి తీశాక చాట్ మసాలా చల్లి వేడివేడిగా అందించాలి.

## బ్రెడ్ కట్‌లెట్స్..



**కావలసినవి :** బ్రెడ్ స్లైసెస్ : రెండు, అల్లం తురుము: టీస్పూను, వెల్లుల్లి తురుము : 2 టీస్పూన్లు, పచ్చిమిర్చి తురుము: ఒకటిన్నర టీ స్పూన్లు, బంగాళా దుంపలు: రెండు, ఉల్లిముక్కలు: 4 టేబుల్‌స్పూన్లు, క్యారెట్ తురుము: పావుకప్పు, కొత్తిమీర తురుము: టేబుల్‌స్పూను, ఉప్పు: తగినంత, బ్రెడ్ పొడి: అరకప్పు, నూనె: తగినంత

**తయారు చేసే విధానం ...**
▸ బంగాళాదుంపలు ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి.
▸ బ్రెడ్ స్లైసెస్‌ని నీళ్లలో ముంచి తీయాలి. నీళ్ల పిండేసి అందులో ఉడికించి మెదిపిన బంగాళాదుంపలు, ఉల్లిముక్కలు, క్యారెట్ తురుము, కొత్తిమీర తురుము, ఉప్పు వేసి బాగా కలపాలి. తరవాత మిశ్రమాన్ని చిన్న ఉండల్లా చేసి గుండ్రని పట్టీల్లా చేయాలి. వీటిని బ్రెడ్ పొడిలో దొర్లించి పెనంమీద కొంచెం కొంచెంగా నూనె వేస్తూ రెండువైపులా వేయించి తీయాలి. ❑

## చెలి చిట్కా

ప్లాస్టిక్ వస్తువులకు అంటిన నూనె మరకలు వదలాలంటే వంటసోడాలో నీళ్ల కలిపి ఆ మిశ్రమంతో రుద్ది కడిగితే సరి. ❑

# వారి క్షేమం కోసం ప్రార్థిద్దాం

అంతర్వాణి

'రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య ఏడాదిన్నర నుంచి యుద్ధం జరుగుతూనే ఉంది. ఉక్రెయిన్‌లో డ్యామ్‌లు, ప్రభుత్వ భవనాలు, చర్చిలు, గృహాలు ధ్వంసం అవుతున్నాయి. కోట్లాది రూపాయల ఆస్తులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. అన్నింటికంటే మించి రెండు దేశాలకు చెందిన లక్షలాదిమంది ప్రజలు, సైన్యం మరణిస్తున్నారు. మణిపూర్‌లో గత మూడునెలల నుంచి మైతీస్, కుక్కీలకు మధ్య చిచ్చు రగులు తూనే ఉంది. రెండు జాతుల మధ్య చెలరేగిన విద్వేషాల ఫలితంగా వేలాది ఇళ్ల కాలిపోయాయి, వందలాదిమంది మరణించారు. ప్రజలు తాత్కాలిక పునరావాస కేంద్రాల్లో తల దాచుకుంటున్నారు. సరైన ఆహారం లేక, తాగేందుకు నీరు దొరకక మహిళలు, చంటిబిడ్డల రోదన అరణ్యరోదనగా మారింది. ఉత్తరాఖండ్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లలో తుఫాన్ల బీభత్సం అంతాఇంతా కాదు. ఎక్కడ చూసినా, అతివృష్టి, అనావృష్టి తాండవిస్తోంది. మనచుట్టూ విషాదకరమైన సంఘటనలే జరుగుతున్నాయి. అయినా దేవుడిపై మనకు భయం లేదు. భీతి అంతకన్నా లేదు. దేవుడిని విశ్వసించినవారు సైతం తమ విశ్వాసాన్ని బలపరుచుకునే విషయంలో విఫలమవు తున్నారు. 'మేమందరము అపవిత్రులవంటి వారమైతిమి మా నీతిక్రియలన్నియు మురికిగుడ్డవలెనాయెను. నీ నామమునుబట్టి మొఱ్ఱపెట్టువాడొకడును లేకపోయెను నిన్ను ఆధారము చేసికొనుటకై తన్నుతాను ప్రోత్సాహపరచుకొనువాడొకడును లేదు. నీవు మాకు ముఖము చాటు చేసికొంటివి (యెషయా 64:6,7). మన నీతిక్రియలు అన్నీ మురికిగుడ్డల వంటివే. అతిశయించేగుణం, గర్వం, కోపం, స్వార్థం ఇవన్నీ మనల్ని వెంటాడే దేవుడి వ్యతిరేక క్రియలే. మనల్ని మనం ఎంతగా తగ్గించుకుంటే దేవుడు మనల్ని అంతగా హెచ్చిస్తాడు. ఈ సత్యాన్ని గ్రహించలేకుండా అతిశయించే మనసే మనల్ని సమస్యల వలయంలో చిక్కుకునేలా చేస్తున్నాయి. ప్రభువు నామం బట్టి ప్రార్థించే విషయంలో బలహీనమైపోతున్నాం. మన ఆధ్యాత్మిక జీవితం కూడా తీవ్రమైన వాంఛతో కాకుండా ఏదో సాదాసీదాగా సాగదీస్తున్నాం. అందుకే మనచుట్టూ యుద్ధవాతావరణం, ద్వేషాలతో ఒకరినొకరు హానికలిగించుకుంటున్నాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు.



మణిపూర్ గురించి, రష్యా, ఉక్రెయిల గురించి కోట్లాదిమంది ప్రజలు ప్రార్థిస్తూనే ఉన్నారు. ఈరోజు ఉక్రెయిన్, మణిపూర్ ప్రజలు అల్లాడి పోతున్నారు. ఈ పరిస్థితులు మనకూ రావచ్చు. వారి అవిధేయతను బట్టి వారికి ఈ ఉపద్రవం వచ్చిందని నా భావన కాదు. మనమంతా దారితప్పిపోయిన వారమే. మనలో మంచి అనేది ఏదీయు లేదు. ప్రార్థనలో, పరిశుద్ధతలో, విశ్వాసంలో బలహీనమైపోయిన వారమే. కాబట్టి దేవుడి కరుణాసాయం కోసం మరింత కన్నీటితో, భారంతో ప్రార్థించాల్సిన అవసరం ఉంది. ప్రార్థన ఒక్కటే మన సమస్యలకు పరిష్కారం. ప్రార్థన ఒక్కటే మనల్ని ధైర్యంగా ఉంచుతుంది. ప్రార్థనే మనల్ని బ్రతికిస్తుంది. అదే మన ఊపిరిగా ఉండాలి.

**-పి.వాణిపుష్ప**

# విరామంతో కొత్త శక్తి..

**పరిపూర్ణ ఆరోగ్యం సాధించాలనుకునే వాళ్లకి విరామం ముఖ్యం అంటున్నారు నిపుణులు. దీంతో శారీరకంగానే కాదు మానసికంగా నూతనోత్తేజం వస్తుందంటున్నారు. అందుకేం చేయాలంటే..**

▸ పొద్దున్న లేస్తే.. ఇల్లు, పిల్లలు, ఆఫీసు.. ఇన్ని పనుల మధ్య విరామం దొరకడం కష్టమే. అయితే ఈ పనుల్ని మరింత ప్రభావవం తంగా, సృజనాత్మకంగా, సంతోషంగా చేయాలంటే విరామం అవసరం. విశ్రాంతి అంటే నిద్ర సమయమే అనుకుంటారు చాలామంది. అది మాత్రమే కాదు పని, ఆలోచనలు, వ్యాయామం, భావోద్వేగాలు.. వీటన్నింటినుంచీ విరామం ఉండాలి.



▸ దీని కోసం ప్రకృతిని ఆశ్రయించండి. ఒక పార్కులోనో లేదంటే సరస్సు, సముద్ర తీరాన నడిచి చూడండి. ▸ మీకు సరదానిచ్చే, మీరెంతో ఇష్టపడే హాబీకి కొంత సమయం కేటాయించండి. ఇందులో ఒక రకమైన ఆనందం ఉంటుంది. అది మీ సృజనాత్మకతను పెంచుతుంది. లేదంటే మ్యూజియాలకు వెళ్లి వేరొకరి సృజనాత్మకను పరిశీలించండి. అది స్ఫూర్తినీ కలిగిస్తుంది. ▸ ఏవైనా రెండు పనులు మధ్య ఒద్ది సేపు విరామం ఉండేలా చూసుకోండి. ▸ వీలున్నప్పుడల్లా మీ ఫోన్, దూరంగా ఉండండి. ▸ ఇష్టంలేని పార్టీలకు వెళ్లకండి. ఆ సమయం మీకు ఇష్టమైన పనులకి కేటాయించుకుని రీచార్జ్ అవ్వండి. ▸ ఆర్థిక ప్రయోజనంకంటే మానసికంగా సంతృప్తినిచ్చేలా ఏదైనా సామాజిక కార్యక్రమంలో వాలంటీరుగా పనిచేయండి. ❑

# ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసిన టీమిండియా



## వెస్టిండీస్‌పై 271 పరుగుల ఆధిక్యం

**రోసేరు:** వెస్టిండీస్ వేదికగా జరుగుతున్న తొలతిటెస్టుమ్యాచ్‌లో తటీమిండియా ఆధిపత్యం చూపించింది. వెస్టిండీస్ జట్టును 150 పరుగులకే ఆలౌట్‌చేసిన టీమిండియా జట్టుస్కోరు 421/5 వద్ద డిక్లేర్‌చేసింది. భారత బ్యాటర్లు రాణించడంతో తొలతి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు 271 పరుగుల ఆధిక్యం లభించింది. ఓవర్‌నైట్ స్కోరు 312/2తో మూడోరోజు బ్యాటింగ్ మొదలుపెట్టిన భారత్ మరో 109 పరుగులు జోడించి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. రెండోరోజు సెంచరీచేసిన యశస్విజైస్వాల్ 171 పరుగులుచేసాడు. ఈమ్యాచ్‌లో కేవలంమూడంకెల స్కోరు అందుకుని టెస్టుల్లో 29వ సెంచరీ సాధిస్తాడని అభిమానులు పెట్టుకున్న ఆశలు కోహ్లీ వమ్ముచేసాడు. 76 పరుగులుచేసి వెనుదిరిగాడు.

జట్టుస్కోరు 350వద్ద సెంచరీ హీరో యశస్విజైస్వాల్‌మూడో వికెట్‌గా క్రీజును వీడాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రహానె సైతం అలా వచ్చి ఇలా వెళ్లిపోయాడు. ఈ దశలో అర్ధసెంచరీచేసి జోరుమీదున్న కోహ్లీకి జతకలిసి రవీంద్రజడేజా స్కోరుబోర్డు ముందుకు నడిపాడు. అయితే లంచ్ విరామం పూర్తయిన వెంటనే విరాట్ ఔట్ అయ్యాడు. జట్టుస్కోరు 405 వద్ద విరాట్ 76 పరుగులకు వెనుదిరిగాడు. విరాట్‌కోహ్లీ ఔట్ అయిన కాసేపటికే కెప్టెన్ రోహిత్‌శర్మ ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేస్తున్నట్లుప్రకటించాడు. పలితంగా టీమిండియాకు తొలి ఇన్నింగ్స్‌లో 271 పరుగుల ఆధిక్యం లభించింది. వెస్టిండీస్ బైలర్లలో కీమర్‌రోచ్, అల్జారీ జోసెఫ్, కార్న్‌వాల్, ఆలిక్ అతనాజె తలో వికెట్ తీసారు.




## వింబుల్డన్ సింగిల్స్ విజేతగా వొండ్రుసోవా

**వింబుల్డన్:** మహిళల వింబుల్డన్ సింగిల్స్ విజేతగా చెక్‌రిపబ్లిక్‌క్రీడాకారిణి వొండ్రుసోవా విజయం సాధించింది. ప్రత్యర్థి టునీషియాకు చెందిన జాబెర్‌పై తొలిరెండు సెట్స్‌లోనే 6-4, 6-4 పాయింట్ల తేడాతో గెలిచి గ్రాండ్‌స్లామ్‌లో ఖాతా తెరిచింది. ఇప్పటికే రెండుసార్లు ఫైనల్‌పోరులో ఓటమి చవిచూసిన జాబెర్ తాజా మ్యాచ్‌లోకూడా విఫలం అయింది. రెండుసార్లు ఫైనల్‌కువెళ్లిన జాబెర్ భారీ అంచనాలతో రంగంలోకి దిగింద.ఇ కానీ సెంటర్ కోర్టులో జరిగినీ ఫైనల్ పోరులో తొలిసారి అడుగుపెట్టిన వొద్రుసోవాకు ఏమాత్రంపోటీ ఇవ్వలేకపోయింది. తొలిసెట్‌లో ఆరుపాయింట్లను అవలీలగా కొట్టేసిన వొండ్రుసోవా, రెండో సెట్‌లోమాత్రం కొద్దిపాటిపోటీని ఎదుర్కొన్నది. అయితే పాయింట్లు రాబట్టడంలో ఏమాత్రం వెనకంజవేయలేదురెండుసెట్లలోనూ జాబెర్ నాలుగు పాయింట్లకే పరిమితం అయింది.

## ఆసియా క్రీడలకు రెండుజట్ల ఎంపిక

### మహిళా జట్టుకు హర్మన్‌ప్రీత్‌కౌర్

### పురుషుల జట్టుకు రుతురాజ్ గైక్వాడ్

**న్యూఢిల్లీ:** చైనాలోని హాంగ్‌జౌలో జరిగే ఆసియా క్రీడల్లో భారత పురుషుల క్రికెట్‌జట్టుకుయువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. రుతరాజ్ గైక్వాడ్ సారధ్యంలోని 15 మందితో ఉన్న జట్టును బిసిసిఐ వెల్లడించింది. గత ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ స్టార్ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ ఆసియాగేమ్స్ టీమ్‌కు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అలాగే కెకెఆర్ ప్లేయర్ రింకూసింగ్, పంజాబ్‌కింగ్స్ సభ్యులు జితేశ్‌శర్మ, ప్రభ్‌సిమ్రాన్‌సింగ్‌లు కూడా ఎంపికయ్యారు. ఇక స్టాండ్‌బై ప్లేయర్లుగా యశ్‌ఠాకూర్, సాయికిశోర్, వెంకటేశ్





అయ్యర్, దీపక్ హుడా, సాయిసుదర్శన్‌లు ఉంటారని బిసిసిఐప్రకటించింది. సెప్టెంబరు 28నుంచి టి20 ఫార్మాట్‌లో ఆసియాక్రీడల్లో ఈ క్రికెట్‌పోటీలుంటాయి. ఇక మహిళలజట్టులో కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్; స్మృతి మంధాన,షెఫాలీవర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తిశర్మ, రిచా ఘోష్, అమన్‌జోత్‌కౌర్, దేవికా వైద్య, అంజలి శ్రావణి,టిటాస్ సంధు, రాజేశ్వరి గైక్వాడ్, మిన్నూ మణి,కనిక అహూజా ఉమాఛెత్రీ అనూష బారెడ్డిలు ఎంపికయ్యారు. ఇక స్టాండ్‌బై ప్లేయర్లుగా హర్లీన్ డియోల్, కశ్వీగైతమ్, స్నేహ్‌రాణా, సైకా ఇషాక్, పూజావస్త్రాకర్‌లు ఎంపకియ్యారు. ఆసియా క్రీడల్లో మహిళల క్రికెట్‌పోటీలు సెప్టెంబరు 19నుంచి ప్రారంభం అవుతాయి.



## ఆసియా క్రీడల జట్టులోకి రింకూసింగ్


**హ్యాంగ్జౌ:** చైనాలోని హాంగ్జౌవేదికగా జరిగే ఏసియన్‌గేమ్స్‌కోసం భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. టీమిండియా కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ ఎంపికకాగా ఐపిఎల్‌లో చెలరేగిన రింకూసింగ్‌కు జట్టులో చోటు దక్కింది. వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌కు రింకూను ఎంపికచేస్తారని భావించగా ఆతడికి నిరాశే ఎదురయింది. కాగా సెప్టెంబరు 23నుంచి అక్టోబరు 8వరకూ జరిగే ఏసియన్‌గ ఏమ్స్‌లో రింకూకు చోటు లభించింది. ఏసియన్‌గేమ్స్ ముగియకముందే వన్డే వరల్డ్ కప్ ప్రారంభం అవుతోంది. దీనితో బీటీమ్‌ను ఆసియా క్రీడలకోసం ఎంపికచేసారు. ఐపిఎల్‌లో సత్తాచూపించిన శివమ్‌దూబే, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, ప్రభుసిమ్రాన్‌సింగ్, జితేశ్‌శర్మలకు ఏసియన్‌గేమ్స్‌లో చోటు లభించింది. ఐపిఎల్ విజేతగా సిఎస్కె నిలిచింది. ఆ జట్టు విజయంలో దూబే కీలకంగా నిలిచాడు. టి20 సిరీస్‌కు ఎంపికయైన హైదరాబాదీ క్రికెటర్ తిలక్‌వర్మ ఏసియన్ గేమ్స్‌కు కూడా ఎంపికయ్యాడు. చైనాలోజరిగే ఏసియన్‌గేమ్స్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్న రుతురాజ్‌ప్రస్తుతం భారతటెస్టుజట్టులో సభ్యుడిగా వెస్టిండీస్‌పర్యటనలో ఉన్నాడు. అర్ష్‌దీప్‌సింగ్, వికెట్‌కీపర్ బ్యాటర్ జితేశ్‌శర్మను ఏసియన్‌గేమ్స్‌కు ఎంపికచేసారు. వీరితోపాటే వాషింగ్టన్‌సుందర్, షహబాజ్ అహ్మద్, రవిబిష్ణోయ్, ఆవేశ్‌ఖాన్, ముకేష్‌కుమార్, శివమ్‌మావి తదితరులు ఆసియా టీమ్‌కు ఎంపికయ్యారు.

## లక్నో జట్టు కోచ్‌గా జస్టిన్ లాంగర్



**లక్నో:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్‌లోఫ్రాంచైజీ లక్నో సూపర్‌జెయింట్స్ కొత్త హెడ్‌కోచ్‌ను నియమించు కుంది. ఈమ ఏరకు ఆస్ట్రేలియా మాజీ ప్లేయర్ మాజీ కోచ్ జస్టిన్ లాంగర్ తమ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తారని జట్టు మేనేజ్‌మెంట్‌ప్రకటించింది. మాజీ హెడ్‌కోచ్ ఆండీ ఫ్లవర్ రెండేళ్లకాంట్రాక్టు 2023సీజన్‌తోముగిసింద.ఇ ఆతడిని కొనసాగించేందుకు ఇష్టపడని లక్నో సూపర్‌జెయింట్స్ టీమ్ కొత్తకోచ్‌గా జస్టిన్ లాంగర్‌ను నియమించుకుంది. ఆండీఫ్లవర్ అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపింది. ఆసీస్ హెడ్‌కోచ్‌గా లాంగర్ అద్భుత ఫలితాలు రాబట్టాడని గుర్తుచేసింది. యాషెస్ సిరీస్‌లో విజయం సాధించడంతోపాటు ఆతని హయాంలోనే ఆసీస్ టి20 ప్రపంచకప్ 2021 టైటిల్ గెలిచింది. ఆసీస్‌లోజరిగే బిగ్‌బాష్ లీగ్‌లో జస్టిన్ లాంగర్ గైడెన్స్‌లోనే పెర్త్ స్కార్చర్స్ టీమ్ మూడుసార్లు విజేతగా నిలిచింది. ఎల్ఎస్జీ కోచ్‌గా బాధ్యతలుచేపట్టడంపై సంతోషం వ్యక్తంచేసాడు. ఐపిఎల్‌లో లక్నో జట్టుకు ప్రత్యేక గుర్తింపు ఉందని,దాన్ని మరింతమెరుగుపరిచేందుకు తనవంతు కృషిచేస్తానని వెల్లడించాడు.

## ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ రివార్డుపై సెటైర్లు




**రోసేరు:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ తర్వాత నెలరోజు విశ్రాంతి అనంతరం ఆడినమ్యాచ్‌లో టీమిండియా అదరగొట్టింది. తొలి టెస్టులో గెలిచి వెస్టిండీస్‌పర్యటనను విజయంతో బోణీచేసింది. భారత స్పిన్నర్లు చెలరేగడంతో మూడురోజుల్లోనేమ్యాచ్‌ముగించింది. అరంగేట్ర మ్యాచ్‌లోనే భారీ శతకంతో మెరిసిన యశస్విజైస్వాల్ 387 బంతుల్లో 171 పరుగులుచేసి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. అయితేఈ అవార్డుపై ఎప్పుడూ లేనివిధంగా సోషల్‌మీడియాలో చర్చమొదలయింది యశస్విజైస్వాల్‌కు కేవలం 500 అమెరికా డాలర్ల రివార్డుఇచ్చారు. అంటేభారతకరెన్సీలో సుమారు 41వేలుమాత్రమే. బిసిసిఐ చరిత్రలో ఇంత తక్కువమొత్తం ప్లేయర్ ఆఫ్‌ది అవార్డుప్రైజ్ మనీగా లేదు. దీనికంటే దేశవాళీ క్రికెట్‌లో మెరుగ్గా ఉందని సెటైర్లు పెరిగాయి. సాధారణంగా అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఈ రివార్డు లక్షకుపైగానే ఉంటుంది కానీ ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న విండీస్ బోర్డు 500 అమెరికా డాలర్లకే పరిమితంచేసింది. వెస్టిండీస్‌కు ఆర్థికంగా లబ్దిచేకూర్చేందుకే భారత్ అక్కడమ్యాచ్‌లు ఆడేందుకు అంగీకరించింది.

## 10% పెరిగిన పప్పుదినుసుల ధరలు

**న్యూఢిల్లీ, జూలై 15:** దేశంలో కూరగాయల ధరలు ఇప్పటికే మండిపోతుంటే, పప్పు ధాన్యాల ధరలు కూడా అమాంతం ఆకాశాన్ని తాకేపనిలో కొనసాగుతున్నాయి. ఈ యేడాది పప్పుల ధరలు దాదాపు 10 శాతానికిపైగా పెరిగాయి. వీటి ధరలు రానున్న కాలంలో మరింతగా పెరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. అయితే వీటి ధరలను అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా స్వల్పకాలంలో పెంపుదల ఆగడం ఆందోళన కలిగిస్తోంది. రాయితీలను కొనసాగించాలని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం ఇతర దినుసుల ధరలు కూడా పరుగు పందెంలోకి వస్తున్నాయి. వర్షాకాలంలో కూరగాయల ధరలు పెరగడం ఆనవాయితీగా మారిపోయింది. కానీ ఈ యేడాది వాటితో పాటు అనేక ఇతర ఆహారాల ధరలు పెరగడం విశేషం. గడచిన ఐదు నెలల్లో పప్పు ధాన్యాల ద్రవ్యోల్బణం రెండింతలు పెరిగిందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ వెల్లడించింది. మే నెలలో టోకు ధరల సూచి పప్పుల ద్రవ్యోల్బణం 5.8శాతం, సిపిఐ 6.6శాతంగా నమోదైంది. అయితే జూన్‌లో సిపిఐ పప్పుల ద్రవ్యోల్బణం 10.58 శాతానికి చేరుకుంది. ఇదే సమయంలో బియ్యం ధరలు 10 శాతం, గోధుమల ధరలు 12శాతం



పెరగడంతో సగటు భారతీయుడు మూడుపూటలా తినలేని పరిస్థితి నెలకొంది. ఆహార ద్రవ్యోల్బణం బుట్టలో పప్పుధాన్యాలకు ఆరు శాతం వెయిటేజీ ఉంటుంది. ఇక్కడ ఏవైనా ధరలు పెరిగితే అది గృహబడ్జెట్‌లను ప్రభావితం చేస్తుంది. అయితే ప్రస్తుతం పప్పుల ధరలను నియంత్రించడంలో చురుకుగా ఉన్నట్లు క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ అభిప్రాయపడ్డారు. పప్పు ధాన్యాల కొనుగోలు, దిగుమతులపై కేంద్రం దృష్టిసారించింది. దేశంలోని పప్పుల విషయానికి వస్తే, పంజాబ్, హర్యానా, పశ్చిమ యూపి, కోస్టల్ అండ్ తూర్పు కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో పప్పు ధాన్యాలను పండిస్తారు. ఇదే సమయంలో మయ న్మార్, కెనడా వంటి దేశాల నుంచి ఇండియా భారీ మొత్తంలో దిగుమతులను కూడా చేసుకుంటుంది. ఇలాంటి తరుణంలో జాతీయఆహారభద్రతా మిషన్ పప్పు ధాన్యాల ఉత్పత్తిపై అధికంగా దృష్టి సారించింది.

## మెటాపై అమెరికాలో దావా!

**వాషింగ్టన్, జూలై 15:** యుఎస్ టెక్ దిగ్గజం మెటా జాతి వివక్షకు పాల్పడుతోందని, ఆసియన్లను చిన్న చూపు చూస్తోందని ఆరోపిస్తూ వైష్ణవి జయకుమార్ అనే సింగపూర్‌కు చెందిన భారతీయ సంతతి ఉద్యోగిని కాలిఫోర్నియా పౌర హక్కుల విభాగంలో దావా వేశారు. 2020 జనవరిలో మెటా కంపెనీలో చేరిన ఆమె అంతకుముందు డిస్నీ, గూగుల్, ట్విట్టర్ సంస్థల్లో పనిచేశారు. ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించినందుకు తనను తక్కువ అనుభవం ఉన్న ఉద్యోగుల కింద చేర్చి అవకాశాలు లేకుండా చేశారని వైష్ణవి వాపోయారు. ఆసియన్ మహిళ అయిన తనపై ఎలా జాతి వివక్ష చూపాలో వైష్ణవీ జయ కుమార్ ఇటీవలి లింక్డ్‌ఇన్ పోస్ట్‌లో రాశారు. గత నెలలో మాస్ లేఆఫ్‌ల రూపంలో తనను ఉద్యోగం నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. మెటా కంపెనీలో యూత్ పాలసీ హెడ్‌గా ఉన్న వైష్ణవీ జయకుమార్ మెటా యాప్‌లన్నింటిలో వయసు ఆధారిత పాలసీలు, ఉత్పత్తి లక్షణాలపై పనిచేసే బృందానికి నాయకత్వం వహించేవారు. మొదటి రెండేళ్లు అంతా దబాగానే జరిగిందని, ఆ తర్వాత ప్రమోషన్ గురించి అడిగినప్పుడు జాతి వివక్షను ఎదుర్కొన్నట్లు వైష్ణవి పేర్కొన్నారు. తన




మేనేజర్ ఉన్నట్టుండి జాతి వివక్ష చూపడం ప్రారంభించారని చెప్పుకొచ్చారు. తనకు ఇతర అభ్యర్థుల కంటే ఎక్కువ అనుభవం ఉన్నప్పటికీ, నాయకత్వ బాధ్యతలకు తాను సీనియర్‌ని కానంటూ యాజమాన్యానికి తప్పుడు నివేదిక ఇచ్చారని వాపోయారు. ఈ యేడాది మార్చిలో మరో రౌండ్ మాస్ లేఆఫ్‌లలో మరో 10 మందికి ఉద్వాసన పలికింది. సిలికాన్ వ్యాలీలో దీర్ఘకాలంగా ఉన్న జాతి వివక్షకు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని కోరుతూ టెక్ పరిశ్రమలో ఆసియా అమెరికన్లుదాఖలు చేసినఅనేక వ్యాజ్యాలలో వైష్ణవీ జయకుమార్ వేసిన దావా కూడా ఒకటి. అయితే ఈ ఆరోపణలపై మెటా కంపెనీ వర్గాల నుంచి ఇంతవరకు ఎటు వంటి వివరణ రాలేదు.

## ఫండ్స్‌లోకి పెట్టుబడుల వెల్లువ..

**న్యూఢిల్లీ, జూలై 15:** ఓపెన్-ఎండ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి వచ్చే ఇన్‌ఫ్లోలు జూన్‌లో 167శాతం పెరిగి రూ.,637 కోట్లకు చేరాయని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) డేటా వెల్లడించింది. స్మాల్‌క్యాప్ సగటు ఆస్తులలో (ఎఎయుఎం) 25శాతం ఆకట్టుకునే పెరుగుదల నికర రిటైల్ ఇన్‌ఫ్లోల సానుకూలధోరణిని సూచిస్తుంది. ఇది ప్రత్యేకంగా ప్రోత్సాహకరంగా ఉంది. స్మాల్-క్యాప్ ఇన్‌ఫ్లోలు ఆల్ టైమ్ గరిష్ఠం వద్ద ఈక్విటీ స్కీమ్‌లలోకి డబ్బు ప్రవహించడాన్ని చూడండి అని ఎఎంఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అన్నారు. జూన్‌లో ఓపెన్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్ రూ.1,295.83 కోట్ల నికర ఇన్‌ఫ్లోలను చూసింది.




ఫండ్స్‌లో రికార్డుస్థాయిలో నికర పెట్టుబడులు నమోదయ్యాయని పేర్కొంది. సెన్సెక్స్ దాదాపు 7శాతం లాభపడడంతో, మార్చి నుంచి భారతీయ మార్కెట్ మంచి రికవరీని సాధించిన నేపథ్యంలో ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు వచ్చాయి. జూన్‌లో ఇండెక్స్ 0.7శాతం పెరిగింది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల (సిప్) ద్వారా పెట్టుబడులు జూన్‌లో రూ.14,734 కోట్లకు తగ్గాయి. మే నెల్లో సిప్‌ల ద్వారా ఇన్‌ఫ్లోలు సరికొత్త రికార్డు గరిష్టస్థాయి రూ.14,749 కోట్లకు చేరాయి. వార్షిక ప్రాతిపదికన రిటైల్ ఎయుఎంలో 29శాతం, నిర్వహణలో ఉన్న అదనంగా జూన్ ఓపెన్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు మేలో రూ.42.90 లక్షల కోట్ల నుంచి రూ.44.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈక్విటీ విభాగంలో, జూన్‌లో నికర ఇన్‌ఫ్లోలు నెలవారీగా 66శాతం పెరిగి రూ.5,471.75 కోట్లకు చేరుకోవడంతో స్మాల్‌క్యాప్ ఫండ్‌లకు డిమాండ్ కొనసాగింది.

## వాణిజ్యం

## భారత్‌లో చైనా కంపెనీ 'బైడ్' భారీ పెట్టుబడి!

**చైనా, జూలై 15:** చైనాకు చెందిన కార్ల తయారీ సంస్థ బైడ్ భారత్‌లో భారీ పెట్టుబడికి సిద్ధమవుతోంది.అమెరికా కార్ల తయారీ కంపెనీ టెస్లాకు పోటీగా ఇప్పటికే వివిధ దేశాల్లో విస్తరిస్తున్న ఆ సంస్థ, భారత్‌లో ఈవీ, బ్యాటరీల తయారీ కోసం ఏకంగా ఒక బిలియన్‌డాలర్లు పెట్టుబడి పెట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఇందు కోసం హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాతో కలిసి భారత ప్రభుత్వానికి దరఖాస్తు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బివైడి మేఘాసంస్థలు ఈవీ జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వం నియంత్రణ సంస్థల అనుమతి కోరినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు పేర్కొన్నట్లు ఆయా కథనాలు తెలిపాయి. దేశీయంగా హ్యాచ్ బ్యాక్‌ల మొదలు లగ్జరీ కార్ల వరకు వివిధ సెగ్మెంట్లలో విద్యుత్తు కార్లను తీసుకు రావాలన్నది కంపెనీ వ్యూహమని సంబం ధిత వ్యక్తులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై అటు బివైడి గానీ, ఇటు వాణిజ్య మంత్రిత్వ శాఖ గానీ స్పందించలేదు. బివైడి ప్రస్తుతం అతిపెద్ద ఈవీ. హైబ్రిడ్ వాహన ఉత్పత్తిదారుగా ఉంది. ఒకవేళ భారత ప్రభుత్వంనుంచి పెట్టుబడికి ఆమోదంలభిస్తే, అమెరికా మినహా మిగిలిన అన్ని ప్రధాన మార్కెట్లలో బివైడి అడుగు పెట్టినట్లు అవుతుంది.


## పేమెంట్ వ్యవస్థల్లో కొత్త టెక్నాలజీ

**న్యూఢిల్లీ, జులై 15:** ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల్లో భారత్ తెచ్చిన యుపిఐ వ్యవస్థ అత్యంత ప్రభావవంతమైనది, సులభమైనదిగా గుర్తింపు పొందింది. ప్రజలు కూడా వేగంగా డిజిటల్ చెల్లింపెల వైపు మళ్లేందుకు ఇది దోహదపడింది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులను అనేక సంస్థలు అందిస్తున్నాయి. అయితే రద్దీ వల్ల కొన్నిసార్లు ట్రాన్సాక్షన్స్ నెమ్మదిగా ప్రాసెస్ అవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు గూగుల్ పే మరో కొత్త యాప్‌ను లాంచ్ చేసింది. దీనికి యుపిఐ లైట్ అని పేరు పెట్టారు. ఇది గూగుల్ పే వంటి అన్ని లక్షణాలను కలిగి ఉంది. అయితే కొన్ని పరిమితులను కలిగి ఉంది. కానీ చాలా అధునాతన సాంకేతికతలు ఉన్న దీని ద్వారా కేవలం ఒక క్లిక్‌లో చెల్లింపు చేయవచ్చు. యుపిఐ పిన్ లేకుండానే లావాదేవీలను పూర్తి చేయవచ్చని కంపెనీ తెలిపింది. ఈ యుపిఐ లైట్ వినియోగదారు బ్యాంకు ఖాతాకు లింక్ అవుతుంది. కానీ కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌కు లింక్ చేయబడదు. ఈ సాకేతికత వల్ల సైబర్ మోసాలకు దూరంగా ఉండవచ్చని కంపెనీ వెల్లడించింది. సురక్షితమైన చెల్లింపులవ్యవస్థను సిద్ధం చేయడంలోభాగంగా గూగుల్ కొత్త సాంకేతికతను డిజిటల్ చెల్లింపుల్లోకి తీసుకొచ్చిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇతర చెల్లింపు సంస్థలు కూడా ఇదే తరహా చెల్లింపు వ్యవస్థలను అభివృద్ధిచేసే పనిలో ఉన్నాయని తెలుస్తోంది. వినియోగదారులు యుపిఐలైట్ ఖాతాలో రోజుకు రెండుసార్లు రూ.2 వేల వరకులోడ్ చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. మీరు ఒకేసారి రూ.2వేలవరకు చెల్లించవచ్చు. తద్వారా మీబ్యాంకుఖాతా నుంచి పొరపాటున ఎక్కువడబ్బు తగ్గే ప్రమాదంనుంచి రక్షించబడతారు.




## పసిడి ఉత్పత్తుల దిగుమతులపై యుఎఇ ఆంక్షలు తొలగింపు

**న్యూఢిల్లీ, జూలై 15:** అత్యవసరం కాని వస్తువులదిగుమతిని కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన విధానం తీసుకువచ్చింది. ఇందులో భాగంగా కొన్ని రకాల బంగారం ఆభరణాలు, వస్తువుల దిగుమతిపై ఆంక్షలు విధించింది. ఇకపై బంగారు ఆభరణాలు, అత్యవసర వస్తువులు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలంటే కేంద్రం అనుమతి తప్పనిసరి. అందుకోసం కేంద్రం జారీచేసే దిగుమతి లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే యుఎఇ నుంచి దిగుమతులపై ఈ ఆంక్షలు వర్తించవని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) వెల్లడించింది. భారత్, యుఎఇ మధ్య వాణిజ్య ఒప్పందం ఉన్నందున ఇరు దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులపై ఎలాంటి ఆంక్షలు ఉండవని పేర్కొంది. తాజా దిగుమతుల విధానం తక్షణమే అమల్లోకి వస్తుందని డిజిఎఫ్‌టి స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ఇండోనేషియా నుంచి భారత్‌కు భారీగా బంగారం దిగుమతులు పెరిగినట్లు కేంద్రం గుర్తించింది. వాస్తవానికి భారత్‌కు బంగారం ఎగుమతి చేసే దేశాల్లో ఇండోనేషియా లేదు. అయితే గత కొన్ని నెలల వ్యవధిలోనే నగల వ్యాపారులు ఇండోనేషియా నుంచి ఎలాంటి పన్నులు చెల్లించకుండా 3-4 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకున్నారు. విధానపరమైన ఓ లొసుగు వల్ల ఈ దిగుమతులపై పన్నులేవీ వసూలు చేయలేని పరిస్థితి నెలకొంది. సవరించిన దిగుమతుల విధానంలో ఇకపై పన్నుల రూపేణా కేంద్రానికి భారీ ఆదాయం లభించే అవకాశాలున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.